

అందమైన మీ చిన్న స్వంత యింట్లో నివసించాలనే మీ కలలు తప్పక ఫలిస్తాయనే... మేము మీకు హామీ యిస్తాం.

"పెళ్ళి చేసిచూడు, ఇల్లు కట్టిచూడు–అప్పుడే మీకు ముఖ్యంగా యేంకావాలో తెలియ వస్తుంది" అనే యీ సామెత అనాదిగా మనం వింటూన్నాం. ఇట్లాంటి పెద్ద ఖర్చుల అవసరం యేనాడో ఒకనాడు త్వరలోనైనా లేదా ఆలస్యంగానైనా మీరు భరించాల్సి వుంటుంది. ఈ విషయం మీకు స్పష్టపరిచి, అందుకై మీరు తయారుగా వుండాల్సి వుంటుందని హెచ్చరిస్తుంది యీ సామెత.

ఈ పెద్ద ఖర్చులు మీకు యేమాత్రం కష్టంకాకుండా అతి తేలికైనవిగా, సులభమైన పద్ధతిలో, శ్రమ కలిగించకుండా వుండేట్లు చేస్తుంది సిండికేట్ బ్యాంక్. ఇందుకై మీరు చేయవలసిందంతా, నిలకడైన నిర్ణయంతు కొన్ని కాలానికి కట్టుబడిన పొదుపు పథకం సిండికేట్ బ్యాంక్‌నందు యేర్పాటు చేసి కొనడమే. మీ అవసరాలను మీరు యెదుర్కొన సహాయపడేందుకు మావద్ద అనేక పథకాలు వున్నాయి. రేపటి సుఖానికి, నేడే తగిన చర్య తీసుకోండి. ఇందుకై మీ సమీపంలోగల సిండికేట్ బ్యాంక్ బ్రాంచి యందు స్వయంగా వెళ్ళి తెల్సుకోండి. మేము మీ కోసమే కాచుకొని యున్నాం. డబ్బుకు సంబంధించిన మీ సమస్యల విషయమై యిప్పుడైనా, లేక సమీపకాలమందైనా లేక రాబోవు కాలమందైనా మేము తగిన జాగ్రత్త తీసికొంటామనే ధైర్యంతో వుండండి

maa SB 102 TEL

మా ప్రత్యేక పథకాలు

స్వగృహ యోజన

ప్రతినెల రు. 100 వంతున 63 నెలలు డిపాజిట్ వేయండి. మీరు 16.000 ఋణాన్ని పొందవచ్చు ఇంకా హెచ్చుగా డబ్బు కావాలంటే, యెక్కువగా డిపాజిట్ వేయండి.

ఆరోగ్య క్యుములేటివ్ డిపాజిట్


ఇది చక్కని క్యుములేటివ్ డిపాజిట్ పథకం. జబ్బు పడ్డప్పుడు మందుల ఖర్చులు భరించుటకై మీ ఖాతాన వున్న మొత్తానికి రెండింతలకు సరియైన మొత్తాన్ని మీరు ఋణంగా పొందవచ్చు. హెచ్చు ఋణం–రు. 5000. ఈ సొమ్ము మీకు చాలా తక్కువరేటు వడ్డీకి లభిస్తుంది.

సురక్ష డిపాజిట్

రు. 500 మాత్రమే మీరు 61 నెలల కాలం డిపాజిట్ వేసివుంచారంటే, మీకు వడ్డీగాక స్వల్పమైన బీమా పథకంకూడా వర్తింప చేయబడును.

సిండికేట్ బ్యాంక్

ఇప్పటి మీ క్షేమ సుఖ సంతోషమ్ములే [illegible]



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు :

[1938–1972]

శుక్రవారం : 5-10-'79

సిద్ధార్థినామ సం. ఆశ్వయుజ శు, పౌర్ణమి

సంపుటము 73 : సంచిక 6

సంపాదకుడు :

శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60

ఆరు మాసాల చందా రు. 20-80

విడి ప్రతి వెల 75 పైసలు

ఆంధ్రపత్రిక కార్యాలయము

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



ఉపయోగించుటకు ముందు ★ ఉపయోగించిన తర్వాత ★ ఉపయోగించుటకు ముందు

అనారోగ్యులు అభాగ్యులు

మీకు విశాలమైన ఛాతీ, దృఢమైన శరీరం, మంచి తూనిక గలదా? లేకుంటే వెంటనే **'జీవన్‌టోన్'** ఉపయోగించుట మంచిది. మీరు ఒక పౌండు జీవన్‌టోన్ కొన్నారంటే మీ శరీరం దృఢమై, తూనిక అధిక మగుటకు మేము గ్యారంటీ ఇవ్వగలము.

ఆరోగ్యమే భాగ్యము

నిజమే ఆరోగ్యమే భాగ్యము. ఆరోగ్యం బాగా వున్నట్లయితే డబ్బును సంపాదించడం అసాధ్యమేమీ కాదు ! లేకుంటే. . . . జీవన్‌టోన్ సాధారణమైన వ్యక్తులకు వచ్చే వ్యాధులను ఇట్టే బాగుచేయగలదు. మీరు మీ వయసుకన్న అధిక వయసుగలవారిలా గోచరిస్తున్నారా? అలాగైతే వెంటనే ఉపయోగించడం ప్రారంభించండి **'జీవన్‌టోన్'**. మీకు తగినంత ఆరోగ్యం, దృఢకాయం, తూనిక సమకూరిన వెంటనే జీవన్‌టోన్ ఉపయోగించుట ఆపుచేయాలి.

కాగా దేహానికి బలం సమకూర్చడానికి, తూనిక అధికరించడానికి జీవన్‌టోన్‌లో కొన్ని విశేషమైన మూలికలను చేర్చబడి యున్నవి. కాని ఇందులో జంతువుల క్రొవ్వు చేర్చబడి యుండలేదు.

స్పెషల్ జీవన్‌టోన్ పెద్ద శీసాలు అన్నిచోట్ల సులభంగా లభించగలవు. (వ్యాయామం అవసరంలేదు.) ఒకవేళ ఇంతకుముందు అలవాటు వున్నట్లయితే కొనసాగించవచ్చు.

వెల : **454** గ్రాములు (1 పౌండు రు. **18/-**)

సెల్‌బాయిల్ మరియు స్ప్రే పౌడర్ : వయసుకు వచ్చినవారికి మాత్రమే వెల : రు. **24-00** (ఉభయులకు)

స్కిన్ పీక్స్ : మొటిమలను తొలగించి మీ ముఖమును సుందరముగా తేజోవంతముగా నుంచును. వెల : రు. **20-00**

క్రింది చోట్లయందు లభించగలవు : వరంగల్ : ఆయుర్వేద రసాయనశాల, జె. పి. ఎన్. రోడ్డు ఆయుర్వేద మెడిసిన్ ఆయుర్వేద ఇన్‌గ్రెడియన్స్, ఎస్. వి. రోడ్డు. మచిలీపట్నం : ఉమామహేశ్వర ఆయుర్వేదిక్ ఏజన్సీస్, తెనాలి : గుడివాడ హనుమంతరావు & సన్స్. హైదరాబాద్ : ఆయుర్వేద్ మెడికల్‌హాల్, కోఠి, బస్‌స్టాండు ఎదుట, సంపత్ & కం., పంజగుట్ట, జైరాం మెడికల్స్, కోటి, బ్యాంక్ రోడ్డు, పంత్ మెడికల్‌స్టోర్స్, 4-4-293, బ్యాంక్‌రోడ్డు, మహేశ్ మెడికల్‌హాల్, క్లాక్ టవర్ ఎదుట, విష్ణు మెడికల్ హాల్, గుల్జార్‌హౌస్. ఇఛ్ఛాపురం : జనతా మెడికల్‌స్టోర్స్. పర్లాకిమిడి : పి. ధర్మనారాయణమూర్తి & సన్స్. కాశీబుగ్గ : తంగుడు నారాయణమూర్తి. టెక్కలి : టి. ఎస్. ఎస్. మూర్తి. పార్వతీపురం : పద్మిని మెడికల్ స్టోర్స్. పాలకొండ. సూర్య డ్రగ్ హౌస్. శ్రీకాకుళం : పట్నాల సత్యనారాయణ అండ్ సన్స్, పాలచెట్టు స్ట్రీట్. విజయనగరం : భట్నాల లింగప్రసాదరావ్ మైన్‌రోడ్డు. విశాఖపట్నం : నీలమ్ & కం., ఎ.వి. ఎన్. కాలేజి రోడ్డు, డా. జె.వి. శాస్త్రి, సూర్యాబాగ్ జంక్షన్. రాజమండ్రి : ఈశ్వరదాస్ & కం., జైహింద్ బిల్డింగ్. గుంటూరు : ఆంజనేయ మెడికల్స్, జిన్నా టవర్‌సమీపం. శ్రీ సత్యనారాయణ ఏజెన్సీస్. కాకినాడ : లక్ష్మీనారాయణ కంపెనీ. విజయవాడ : శ్రీ ధనలక్ష్మి మెడికల్‌స్టోర్స్, సూర్యా మెడికల్ స్టోర్స్, పార్కురోడ్డు. అనకాపల్లి : కానుమంచి అప్పలరాజు. నరసపల్లె : హయగ్రీవ షాప్, 10-75 నెహ్రూస్ట్రీట్. నెల్లూరు : కె. ఎస్. రావ్ & సన్స్, ట్రంక్‌రోడ్డు. సూర్యాపేట : కమర్షియల్‌సూర్య నివాస్—2 టవున్ పోలీస్‌స్టేషన్ ఎదుట. సికిందరాబాద్ : జ్యోతిమెడికల్‌హాల్ 28. ఎమ్. జి. రోడ్డు, డి. జె. ఏకట్ & కంపెనీ, సుభాష్‌రోడ్డు. జమ్మలమడుగు, శారదాస్టోర్స్, 3106 రాష్ట్రపతిరోడ్డు. కావలి : డా. వల్లేశ్వరరావ్, ఆర్.ఎమ్.పి. మెస్సర్స్ సుగుణ ఆయుర్వేద ఆలయం. రాపల్లె : రామకృష్ణ మెడికల్ అండ్ జనరల్ ఏజన్సీస్, రైల్‌పేట. తాడేపల్లిగూడెం : కల్యాణరాము ఆయుర్వేద వైద్యశాల, మామిడివారిస్ట్రీట్, పోవర్ బ్రిడ్జి సమీపం. కందుకూరు : ముంశెట్టి వెంకటేశ్వర్లు మెడికల్ స్టోర్స్. తిరుపతి : తారిగొండ మెడికల్స్, 247-బి, సరోజినిరోడ్డు. అనంతపురం : డి. సోమనాథశాస్త్రి, మునిసిపల్‌కులోని. రామచంద్రపురం : రూపా మెడికల్‌స్టోర్స్, మునిసిపల్ మార్కెట్టు, సుభాష్ రోడ్డు. అవంతపురం : కో-ఆపరేటివ్ సెంట్రల్ సొసైటీ లిమిటెడ్, రైల్వేస్టేషన్ సమీపం. పులివెందుల : శ్యామల మెడికల్ స్టోర్స్, మైన్‌బజార్. హిందూపురం : కె. ఆర్ భాస్కరయ్య & సన్స్, మైన్ బజార్. బాలాజీ మెడికల్ సెంటర్, మైన్‌బజార్. ఆదోని : కమలాపుర్ గోవిందశెట్టి, ఆర్. ఎమ్. సి. కమలాపుర్ నాగయ్యశెట్టి & సన్స్, కొత్తగూడెం : వరేంద్రుల శంకరయ్య & సన్స్. ధర్మవరం : శ్రీ పంజాండేశ్వర మెడికల్‌స్టోర్స్, మైన్‌బజార్. గుంతకల్లు : గోపాల్ మెడికల్‌స్టోర్స్. జంగారెడ్డిగూడెం - జేడి వెంకటరావ్. రాయదుర్గం : శ్రీ లక్ష్మీవెంకటేష్ మెడికల్‌స్టోర్స్. తాడిపత్రి : కృష్ణ మెడికల్స్, మైన్‌రోడ్డు. గోరంట్ల : వెంకటేశ్వర మెడికల్ స్టోర్స్, హిందూపురం పాస్. కర్నూలు : శ్రీ రామకృష్ణ మెడికల్‌హాల్, 52/19 బాస్టియన్‌రోడ్డు. గుత్తి : ఓ. ఆర్. రాజశెట్టి & సన్స్, మైన్ బజార్. పామిడి : ఎస్. సి. చిన్నప్పశెట్టి. కడప-1 : శ్రీ సాయిరామ్ ఆయుర్వేదిక్ మెడికల్స్, 13/348 మనిరావ్‌స్ట్రీట్. గిద్దలూరు : ఎమ్. సాంబయ్యశాస్త్రి అండ్ సన్స్. అన్ని మెడికల్‌స్టోర్స్ అండ్ బుక్ సెల్లర్స్.

అత్యధిక విక్రయందార్లు : మెసర్స్. బాలాజి కెమికల్ వర్క్స్, ఎ. పి. ఐ. ఇ. 5 వ రోడ్డు, బాలనగర్, హైదరాబాద్—37. ఫోన్ : 269490.

పై పేర్కొనబడిన తయారీలు మీ వూరియందు లభించనట్లయితే దయచేసి రు. 5—00 మాకు పంపిన మీకు వి. పి. పి. ద్వారా పంపగలము.

మెసర్స్ : జీవన్‌టోన్ ప్రొడక్ట్స్, 17/1, కేంబ్రిడ్జి రోడ్డు, అలసూరు, బెంగుళూరు 560 008.

ముఖచిత్రం

14.9.1979 తేదినాటి అందాలనటి జయచిత్ర ముఖచిత్రంతో వెలువడిన నా అభిమాన ఆంధ్రసచిత్రవారపత్రిక నాకు చాల నచ్చింది. ఇంతేకాకుండా అమె (జయచిత్ర) అందమైన ముఖం ఆ పత్రికకే హైలైట్‌గావుంది. జరుగుతున్న నళిని సీరియల్ బాగుంది. చైమెంతఅయింది కథ బాగుంది.

ఖలీల్ అహమ్మద్, (గుల్బర్గ).

* * *

వక్కలంక పద్మ ముఖచిత్రంతో వెలువడిన 7.9.79వ తేది ఆంధ్రసచిత్రవారపత్రిక ఫైన్‌గా వుంది. ఇంటిగెలుపు కథ చాలా బాగుంది. ప్రేమపాశం సీరియల్ పత్రికకే ఆణిముత్యం. ముఖ్యంగా ఈవారం కార్టూన్లు చాలా బాగున్నాయి!

బొబ్బూరి పున్నారావ్, కల్పన, కిరన్ [గుంటూరు]

కథలు

నటి రూప ముఖచిత్రంతో వెలువడిన — 21.9.79 నాటి మీ (మా) ఆంధ్ర సచిత్రవార పత్రిక బహురంజకంగా ఉంది.

కొకొవి కమల గారి గుడ్డిప్రేమ కథ ఈ పత్రికకే హైలైట్. శాంతి పాత్ర, స్త్రీలోకానికి

ఉత్తరాలు

సార్థ దర్శకంగానూ, పురుషుల అహంభావానికి కనువిప్పు కలిగించేవిధంగావుంది. అయితే రచయిత్రి గారు తాను చెప్పదలుచుకున్నది చక్కగా వివరించలేకపోయారు.

టేకి శ్రీరామమూర్తి (కోరాపుట్)

సీరియల్

కుసుమకోమలం కమల నయనకుమారి రూప ముఖచిత్రంతో 21.9.79వ తేదీ వెలువడిన పత్రికలో చిట్టారెడ్డి సూర్యకుమారి నళిని సీరియల్‌లో ఇండియా — పాకిస్తాన్‌ల మధ్య జరిగిన యుద్ధాన్ని కళ్లకు కట్టినట్లు వర్ణించారు. గుడ్డిప్రేమ కథ బాగుంది.

పురుషోత్తం, సత్యవతి (వేగాలమ్మ).


ఢిల్లీ డ్రామా

వక్కలంక పద్మ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ఇంటి గెలుపు చక్కని ఇతివృత్తం. శాస్త్రులుగారు చక్కని ప్లాను వేసి సమస్యను పరిష్కారం చేశారు.

సామాన్యుని సణుగుడు శీర్షికలో ఢిల్లీ డ్రామా చూడరబాబు! చాలా బాగుంది. పదవీ వ్యామోహ పీడితులైన రాజకీయ నాయకులు ఉన్నంత కాలం భరతమాత పరిస్థితి ఇంతే. మధ్యంతర ఎన్నికలలోనైన సరి అయిన ప్రభుత్వం వస్తాదని ఆశిద్దాం.

పిళ్లా మహాలక్ష్మినాయుడు, ఉమ, మధు, పద్మ, సతీష్, (ఏటికొప్పాక)

(58 వ పేజీ చూడండి)



సీరియల్

ప్రేమపాశం

శ్రీమతి ప్రమీలాజనార్దన్

(గత సంచిక తరువాయి)

మనోహర్ అదృష్టానికి అసూయపడ్డ శాంతి ఇప్పుడు అతడు తన కంటే చాలా దురదృష్టవంతు డనుకుంది.

గుండె నిండా దిగులు నిండినా, గంభీరంగా వుండే అతడి నిగ్రహాన్ని కన్నీరు పొందింది. కఠినంగా ప్రవర్తించి వైద్యం చేశాడనుకున్న ఆమె కిప్పుడు అతడి మనస్సు స్పష్టంగా అర్థమయింది.

"మంచి జరుగుతుందంటే కఠినంగా ప్రవర్తించేందుకు వెనుకాడను. జానకి విషయంలో నేను కటువుగా మాట్లాడాల్సింది నా తల్లి దండ్రులతో. కని, పెంచి, నా కోసం శ్రమపడ్డ వాళ్ళతో నే నలా ప్రవర్తించి వారిమనసులు కష్టపెట్టలేను. జానకి తన, పేదరాలినని, దిక్కులేని దాన్నని అనుకోకుండా వుండి వుంటే ఇంట్లో వారికంత చులకనగా మాట్లాడే అవకాశం వుండేది కాదు." అన్న అతడి మాటలు ఆమె కెంతగానో నచ్చాయి. "మంచి, న్యాయం, ధర్మానికి మిగిలే ప్రతిఫలాలు వేదన,కన్నీళ్ళేనేమో!" అనుకుంది.

"డాక్టర్, మిమ్మల్ని పొరపాటుగా అర్థం చేసుకొని యేదేదో వాగినందుకు..." ఆమె మాటలు పూర్తిగాక ముందే అతడు "వాగడం కాదు. వున్నమాటే అన్నారు. హృదయం యేం చేస్తుంది? దానివల్ల బాధ తప్ప సుఖం, సంతోషం వుండవు. ఒక్కొక్కసారి మనిషిని చావకున్నా మనసు చస్తే యెంత బాగుండు ననిపిస్తుంది శాంతీ" అన్నాడు.

"డాక్టర్..." అతడి మాటలు భరించలేని దానిలా చూసింది.

మబ్బు అలముకున్న ఆకసం, గాలికి మబ్బులు విడిపోయి నక్షత్రాలతో మెరుస్తున్నట్లుగా వుందామె మనస్సు ఆ మబ్బులు జానకి గురించిన తలపులైతే, అతడి మాటలు గాలై, తన మనస్సునే నింపిని ప్రశాంతం చేసి, అందులో అతడు రూపనింపాడు.

అతనితో తిరుగుతూ పని చెయ్యడం యెంతో వుత్సాహంగా వుంది.

"డాక్టర్, ఇక్కడ మనపని నిర్విఘ్నంగా సాగి మంచి ఫలితం రావాలంటే ఇలా ఇంటింటికి పోయి, కొన్నిచోట్ల మొండికెత్తడం కంటే, వినోదాత్మకంగా బోధపరచి, వారంతట వాళ్ళే వచ్చేట్లు చెయ్యాలి." అందొకసారి శాంతి.

"అదెలా ?"

"ఊరుమధ్య వున్న హైస్కూల్లో కొన్ని ప్రోగ్రామ్స్ యేర్పాటు చేద్దాం. అందులో మనం పాల్గొంటే ప్రజలకు దగ్గరౌతాము కూడా" అన్న ఆమె సలహా అందరికీ వచ్చి, యెంతో వుత్సాహంగా అమలు జరిపారా కార్యక్రమాన్ని. అందుకు ఆ వూళ్ళో ప్రభుత్వోద్యోగులు కొందరు సహాయపడ్డారు కూడా.

కాలేజిలో చదివే రోజులలో చెప్పిన చిన్న బుర్రకథలను, నాటకాలను ప్రదర్శించి జానపద గేయాలను, ఏకపాత్రాభినయాలను చేసి ఆరోగ్యవిషయం హెచ్చరించారు.

జరిగినకథ 5 తోటి డాక్టర్ల, కొడుకు విజయ్‌బలవంతముచేయగా భార్య జానకికి ఆపరేషన్ చేసి ఆమెను కాపాడిన డాక్టర్ మనోహర్‌కు డాక్టర్ శాంతి వల్ల నారిన తన వైవాహిక జీవితం గుర్తుకొస్తుంది. తన జీవితం తనవారి ఉన్నతికి పునాది కావాలని అనుకొన్న శాంతి, వాళ్ళ అవహేళనలకు గురౌతుంది. మనోహర్‌ను అపార్థం చేసుకొన్నానని బాధపడి, అతనికి క్షమాపణలు చెప్పకోటానికివాళ్ళ ఇంటికి వెళ్తుంది. అక్కడ మనోహర్ జానకిని హింసించటం చూచిన శాంతి అతనిని అసహ్యించుకుంటుంది. అపుడు అతడు జానకి వెనుకటి వృత్తాంతము ఆమెతో చెప్తుంటాడు. తన తల్లిదండ్రుల ను ఎదిరించి మేనమామ కూతురు జానకిని పెళ్ళిచేసుకొంటాడు మనోహర్. కట్నం రాలేదనీ, తన కొడుకుకి అత్తవారింట జరగవలసిన ముచ్చట్లు ఏవీ జరపలేదనీ మనోహర్ తల్లిదండ్రులు జానకిని హింసిస్తారు.

చివరిగా తామీ వూరికి వచ్చిన కారణం వివరించి, "మీకు కీడు జరిగే పనులు మేమెందుకు చేస్తాం ? అలాంటి మందులు తెచ్చి మీకిస్తే మా కొరిగేదేమిటి ?" అని అందరికీ ధైర్యం కలిగించారు.

శాంతి అన్నట్లుగానే మర్నాటి నుండి హాస్పిటల్ కొచ్చేవారి సంఖ్య పెరిగింది.

ఇప్పుడు ఆరుమంది డాక్టర్లూ హాస్పటల్లోనే వుండాల్సి వస్తున్నది. శాంతి జ్వరాలు, వ్యాధుల విషయమే గాకుండా పరిశుభ్రత గురించి కూడా వాళ్ళకు చెబుతుంటుంది.

ఇరవై రోజులు తెలియకుండానే గడిచిపోయాయి.

"శాంతీ, నామీద కోపంతో మీరు నాతో సహకరించరని భయపడ్డాను. నిజానికి మీ వల్లే ఇక్కడివారి కెంతో సేవ చెయ్యగలిగాము." కృతజ్ఞతగా అన్నాడు మనోహర్.

"సారీ డాక్టర్. నిజం తెలియని నేను మిమ్మల్ని నొప్పించాను." తలొంచుకొని మెల్లగా అంది.

"నొప్పించడం కాదు. మెప్పించారు."


"డాక్టర్." చటుక్కున అతడి ముఖంలోకి చూసింది.

"నాకు మీరు కావాలి నన్ను పెండ్లి చేసుకోండి డాక్టర్."

ఆ మాట అతడి తల తిరిగేట్టుచేసింది.

"ఈ ఇరవై రోజులు వృత్తి రీత్యా ఆమెతో సన్నిహితంగా వున్నాడు. కాని... కాని..." అతడి మనసు మరోవైపు నుండి ఆలోచిస్తోంది.

పని అయిపోగానే ఆమెతో మాట్లాడుతూ కూర్చోడం తన బాధను, అలసటను ఆమె ముందు మరిచిపోవడం అబద్ధమా ? ఆమె నవ్వుతూ మాట్లాడినప్పుడు తన కెందుకో హాయి గా వుంటుందని తనే ఎన్నో సార్లనుకున్నాడు. తను ఆమెను కోరుతున్నాడా !



ఛీ ఛీ, యేమిటి వూహ. తను వివాహితుడు. అనురాగమూర్తియైన భార్య,పిల్లలు వున్నారు. తనకు తనే ఆ మాట అనుకోకూడదని చెప్పుకున్నాడు.

"డాక్టర్, అనురాగా వ్నర్థిస్తున్న నాకు శూన్యతను మిగల్చకండి." ఆ వేదనగా అర్థించిన శాంతి రూపం కండ్ల ముందు కదులుతుంటే ఆమె నోదార్చాలని పిస్తుంది. ఆ రాత్రి అతడ్ని చుట్టుముట్టిన అలోచన్లు అతడ్ని నిద్ర పోనివ్వలేదు.

తెల్లవారిన తర్వాత నిదురపెక్కిన కండ్లతో కనిపించిన శాంతిని చూసి "ఏమిటలా వున్నారు?" అని అడిగాడు.

"మీ రెందుకున్నారో నే నందుకే వున్నాను" అని, "డాక్టర్, నేనడిగిన దానికి అభ్యంతరం చెప్పకండి. నేను మిమ్మల్ని యిప్పుడూ బాధ పెట్టను. మీరు నా భర్తగా విలిస్తేచాలు. అంతకన్నా మీ నుండి నేనేమీ కోరను..." అంది.

తను కాదంటే తనముందే తలబ్రద్దలు కొట్టుకొని చచ్చిపోయేదానిలా మాట్లాడిన ఆమెను చూస్తూ అలాగే నిలబడిపోయాడు.

"డాక్టర్, మీ ఈ మౌనమే మీగుండెలో నాకు చోటున్నదని చెప్తోంది."

"శాంతీ..."

"అలా కాకపోతే మీరు మొదట్లోనే ఆశ్చర్యాన్ని వ్యక్తం చెయ్యక తీవ్రంగా ఖండించేవారు."

ఆమె అనే ప్రతి మాటను అప్పుడే క్రొత్తగా మాటలు వింటున్న వాడిలా వింటున్నాడు.

"వివాహితులన్నపుడ్నేశంతో నాగురించిన వూహలను దూరంగా త్రోసివెయ్యాలనుకుంటున్నారు..."

ఆమె మాటలు అతడి హృదయాన్ని అతడికి తెలుపుతున్నట్లున్నాయి.

"జానకీదేవి మిమ్మల్ని ప్రేమించింది. మీరు కావాలనుకున్నది. ఆమె ప్రేమకు ముగ్ధులై, ఆమె జీవితంలోకి ప్రవేశించారు. ఈనాడు మీ మనసు తనంత తాను నన్ను కోరుతున్నదని, మీ వుదాసీనత తెలుపుతున్నది."

"శాంతీ" కలవరంగా చూశాడు. "ఇది సాధ్యంకాదు."

"మీరనేది నాకు తెలుసు. జానకిగారి పర్మిషన్ తీసుకుంటాను." అదిరిపడ్డాడు. "వొద్దొద్దు. నేనే చెప్తాను."

* * *

మనోహర్ ఇంటికి వచ్చేసరికి, రెండు రోజుల క్రిందటే అబార్షనై హాస్పిటల్లో వుంది జానకి. విజయ్ ఆమె దగ్గరున్నాడు. విషయంవిన్న అతను ఆతృతగా హాస్పిటల్‌కు వెళ్ళాడు. "జానకీ, ఇలా జరిగిన వెంటనే నాకెందుకు తెలపలేదు?" బాధగా అడిగాడు.

"తెలుసుకొని చేసేదేముంది? అక్కడ మీ పని సాగదంతే." అని "మీ కక్కడ యెలావుంది? తిండి కిబ్బంది కలగలేదు కదా? అంత అనారోగ్య ప్రదేశానికి వెళ్ళారుగదా! ఒక్క లెటరైనా వ్రాయక పోతే నాకెంత దిగులుగా వుంటుందో మీకేం తెలుసు?" అంది.

"వీలుగాక పోయింది జానకీ" అన్నాడు నిజానికి తనకు లెటర్ వ్రాసేందుకు సమయం లేదా? కాదు. అక్కడ పనులతో, ఆ తర్వాత శాంతితో కాలం గడుపుతున్న తనకు వ్రాయాలన్న ఆలోచనే రాలేదు. అప్పుడు మళ్ళీ రేపు వుంటుందన్న ఆలోచనే లేదు.

విజయ్ కాఫీ తెచ్చేందుకు ఫ్లాస్క్‌పట్టుకొని వెళ్ళాడు.

పరధ్యానంగా కూర్చున్న భర్తను చూసి "యేమిటి ఆలోచిస్తున్నారు?" అంది జానకి.

"యేంలేదు. టూర్‌లో విశేషాలు గుర్తొచ్చాయి."

"మరచిపోతేగదా. గుర్తు రావడం" నవ్వింది.

"నిజమే, జానకి, డాక్టర్ శాంతి నన్ను పెండ్లి చేసుకుంటుందట."

స్థాణువైపోయింది జానకి.

"నేను వివాహితుణ్ణని తెలిసీ ఆమె అలా కోరడం న్యాయమా? అదే ఆమెతో చెప్పాను. ఆమె నిన్ను అడుగుతానన్నది. అప్పుడామె బాధ చూడలేక నేనే చెప్తానని చెప్పాను. చిత్రంగా లేదీ సంఘటన!" భార్యతో చెప్తుంటే అతడికి వింతగానే తోస్తున్నదిప్పుడు. "ఈ మాటలకేం గాని జానకీ, డాక్టరేం చెప్పారు?" అన్నాడు.

భర్త ముఖంలోకి పరీక్షగా చూస్తూనే "ఇంకా ఇంటికి వెళ్ళకూడదు" అంది.

"మంచి పనయింది. కొన్నిరోజు లిక్కడే వుండేట్లు చేస్తాను. ఇంటికి వెళితే రెస్ట్ వుండదు" అని, వాడిన వదనంతో వున్న ఆమెను చూస్తూ "జానకీ, ఇలా అయిందని బాధపడుతున్నావా?" అన్నాడు ఓదార్పుగా.

అతడివైపు నుండి చూపులు మరల్చుకుంది. మాట్లాడేందుకు గొంతు పెగలడం లేదు.

"జానకి, జరిగిన దానికి విచారించి లాభమేముంది? చూశావా చిత్రం! విజయ్ పుట్టినప్పుడు పడుతున్నాడని బాధ. ఇప్పుడు పుట్టలేదని బాధ..." భార్య నోదార్చేందుకెన్నెన్నో మాటలు చెబుతున్నాడు కాని, తమ శాంతి గురించి చెప్పిన మాటలు ఆమె గుండెను కోశాయని అతను తెలుసుకోలేదు.

విజయ్ తెచ్చిన కాఫీ ముగ్గురూ త్రాగిన తర్వాత ఇంటికి బయలు దేరారు, విజయ్ మనోహర్.

* * *

మధ్యాహ్నం క్యారియర్ తీసుకుని వచ్చిన విజయ్, తల్లి ఒళ్ళు కాలిపోవడం చూసి భయపడ్డాడు.

"అమ్మా" ప్రక్కకుచేరి తట్టి లేపాడు.

"నాకేమీ కాదులేరా, భయపడకు." కొడుకు తల నిమిరింది. తల్లి వద్దన్నా వినకుండా డాక్టర్ను పిలుచుకొచ్చాడు. ఆమె ఏదో టాబ్లెట్ ఇచ్చి, ఇంజక్షన్ చేసి వెళ్ళింది.

మూడు రోజుల ఆమె తీవ్ర జ్వరం మనోహర్ను భయభ్రాంతుణ్ని చేసింది. నాలుగో నాటికి జ్వరం తగ్గింది. కాని జానకి కండ్లలో పూర్వం వున్న మెరుపు మాత్రం లేదిప్పుడు. తనను చూసేందుకు వచ్చిన బిడ్డల్ని ఇక ముందు చూడలేనేమోనన్నట్లు తాకి తాకి చూస్తుంది. ఈ మూడు రోజులు రాలేని అత్తగారు తప్ప అందరూ తనను చూసేందుకు వచ్చారని తెలిసి పేలవంగా నవ్వుకుంది. "మనిషి వున్నన్ని రోజులు తిట్టుకుంటూ, అతడు పోగానే కన్నీళ్ళు కార్చే చందంగా వుంది తన స్థితి. తను ప్రాణంగా ప్రేమించిన భర్త మొదలో మరో స్త్రీ చోటు చేసుకున్న దన్నప్పుడే తనకి ప్రపంచంలో, సర్వం పోయినట్లనిపించింది. ఇంకెవరి అభిమానం కావాలి? ఎవరి ఆదరం కావాలి? కాకపోతే కన్నందుకు బిడ్డలమీద మమతను చంపుకోలేక పోతున్నది." ఆ సాయంత్రం మనోహర్ వెంట శాంతి కూడా వచ్చింది.

"అమ్మా ఈ మూడు రోజులు అంటే రాత్రిళ్ళు ఇక్కడే వుంది." శాంతిని చూడగానే చెప్పాడు విజయ్.

"అందరికీ చాలా శ్రమ పెట్టానన్న మాట." అంది జానకి.

"మీ బాధ ముందు మా శ్రమ యెంత? కొన్నాళ్ళు బాగా రెస్ట్ తీసుకోండి." దగ్గరగా వచ్చి కూర్చుంది శాంతి.

మాటల సందర్భంలో జానకి వాళ్ళెక్కడని అడిగితే చెప్పి, "మీ ఆరోగ్యం బాగున్న తర్వాత మా ఇంటికోసారి రండి" అంది శాంతి.

ఆరుగంటలకు యెక్కడి వాళ్ళక్కడికి వెళ్ళి పోయారు.

చీకటి పడిన తర్వాత బ్రెడ్ స్లైసులు తీస్తున్న విజయ్ను పిలిచింది జానకి.

"విజయ్, మనం అలా బయటికి వెళ్దాం రా."

"యేంకావాలో చెప్పమ్మా. తెస్తాను."

"నువ్వు తెచ్చేది కాదు. వెళ్దాంపద" అంటూ మంచం మీద నుండి లేచింది.

"ఎక్కడికెళ్దామమ్మా?" దగ్గరగా వచ్చి చెయ్యిపట్టుకొని అడిగాడు.


"చెప్తానుపద" అంటూ దిండుక్రింద వున్న పర్సు తీసుకొని హాస్పిటల్ బయటికి వచ్చి ఆటోను పిలుస్తుంటే, 'యెప్పుడూ బయటికి వెళ్ళని అమ్మ ఇప్పుడెక్కడికి వెళుతుంది?' ఆశ్చర్యంగా చూస్తున్నాడు విజయ్.

"అబిడ్స్ వెళ్ళనివ్వు" అని నీరసంగా వెనక్కువాలి కూర్చుంది. పదినిమిషాలలో జానకి చెప్పినచోట ఆగింది ఆటో.

* * *

ఇంటో నే ముందున్న రెండు గదులను తన డిస్పెన్సరీగా వుపయోగించుకుంటుంది శాంతి. అప్పుడే పేషెంట్లు వెళ్ళిపోయారు. మిగిలిన ఒకర్ని పరీక్ష చేస్తున్న శాంతి, అడుగుల చప్పుడు విని తలత్రిప్పి చూసింది. "అరె, మీరా? యేమిటి, యెందుకిలా వచ్చారు?"

"యేం, రాకూడదా?" అంటూ



ప్రేమ పాశం

లోపలికివచ్చి అలసటగా బెంచీ మీద కూర్చుంది.

"అవసరమైతే నేనే వచ్చేదాన్నిగా. మీరెందుకింత శ్రమపడ్డారు?" ఆమె ప్రక్కన కూర్చుంటూ అంది శాంతి. విజయ్ తల్లికి మరోవైపు కూర్చున్నాడు.

"మీరా పేషెంట్‌ను పంపించి రండి" అంది జానకి.

శాంతి అలాగే రెండు నిమిషాలలో పంపించి వచ్చింది.

"విజయ్, ఆ టేబుల్ మీద కలం, కాగితం తెచ్చివ్వు" అంది జానకి.

విజయ్ తెచ్చిచ్చాడు.

జానకి గబగబ రెండు మూడు లైన్లేదో వ్రాసి, కాగితం మడిచి శాంతి చేతికిచ్చింది.

"ఏమిటిది?"

"మీరు కోరుకున్నది."

కాగితం తెరిచి చూసిన శాంతి నిర్ఘాంతపోయింది.

"మీకు... డాక్టర్... యెప్పుడు..."

"యెప్పుడు చెప్తేనేం? అతడి హృదయంలో మీరున్నారని తెలిసి, నేను చెయ్యవలసింది చేశాను."

"జానకీ, ఇప్పుడు తెలుస్తోంది నాకు, ఇవ్వడంలో వున్న హాయి తీసుకోడంలో లేదని. వద్దు. మీ త్యాగాన్ని భరించలేను. నా కోరిక నాలోనే నశించి పోవాలి."

"శాంతి, టూర్ నుండి వచ్చి, హాస్పిటల్‌లో వున్న నన్ను చూసేందుకు వచ్చినప్పుడు కూడా మీ స్మృతులు అతడ్ని విడలేకపోతే, మీరు కోరారని నాతో చెప్పారంటే, అతడి అంతరాంతరాలలో మీ గురించి వూహలు బలంగా వున్నాయన్న మాట. మీ గురించి చెప్తున్నప్పుడు అతడి వదనంలో విరిసిన కాంతిని మరవలేను. అతడు నాపై చూపించేది జాలి, కరుణ. మీపై..." కొద్ది క్షణాలు మాట్లాడలేకపోయింది. "అనురాగ జల్లు కురిపిస్తున్నారు. ఆ జల్లులో విమ్ము నీవు మరిచి అతడి కానందం పంచవమ్మా." అంటూ లేచింది.

"ఈ దిగులుతోనే మీకు జ్వరం వచ్చిందన్నమాట."

"దిగులా? నా కెందుకు? నా వారి


అమ్మా! నాబూటు ఎంత బాగా మెరుస్తుందో చూడు.
టింకూ లాంటి బాబు మీకూ వుంటే
రీగల్ కావలసిందేమరి! ఇండియాలో అత్యధిక
శక్తి గల డిటర్జెంట్ బట్టల సబ్బు.
టింకూ లాంటి పిల్లలు ఉంటే బట్టలు ఉతికే పని అధికం. అందుకు 'రీగల్' మాత్రమే సరయిన డిటర్జెంట్ సబ్బు. 'రీగల్'కుగల అధిక తెల్లదనాన్నిచ్చే శక్తి ఎంతటి మురికినైనా తొలగించి, మీ బట్టలను తళతళలాడే తెలుపుతోను, వెలుగుతోను మెరిసేలా చేస్తుంది. లోనికి చొచ్చుకొనిపోయి మురికిని తరిమివేయగల–శక్తివంతమైన–నురుగునిచ్చేది 'రీగల్.' ఇతర డిటర్జెంట్ సబ్బులన్నిటికన్న ఎక్కువ ఉతుకులు ఇచ్చే 'రీగల్,' మీకు ఎంతో పొదుపుచేస్తుంది.
'రీగల్'ను మీ కుటుంబపు డిటర్జెంట్ సబ్బుగా చేసుకోండి.
Regal
DETERGENT CAKE
Rediffusion D/7080 TL/R

ప్రేమతో భాగమిస్తానన్నానుగాని పూర్తిగా సమర్పిస్తానన లేదుగా. సమర్పించలేను కూడా''. ''శాంతీ, మీరు పది మందితో పెండ్లి చేసుకొనే అర్హత కొసమే నేనా లెటర్ వ్రాపిచ్చాను. నిర్భయంగా పెండ్లి చేసుకొని సుఖంగా మనుగడ సాగించండి. కాని ఆ ఇంటి కోడలుగా నువ్వా ఇంట అడుగు పెట్టవద్దు. ఆ స్థానం పూర్తిగా నాకే వుండనివ్వు.'' అని వెళ్ళబోతుంటే, ''ఈపూటకిక్కడే వుండండి. పొద్దునే హాస్పిటల్‌కు వెళ్దాం.'' అంది శాంతి.

''లేదు. నేను వెళ్ళాలి. వీలైనంత తొందరగా పెండ్లి యేర్పాట్లు చేసుకోండి'' అని శాంతి కాఫీ తాగి వెళ్ళమన్నా వినకుండా ''మళ్ళీ ఒకరోజు తిరిగి వస్తాను''అంటూ వెళ్ళిపోయింది.

''అమ్మా, యెవర్ని పెండ్లి చేసుకోమంటున్నావు ?'' విజయ్ అర్థమయినా, కాని దాన్ని తల్లి నడిగే తెలుసుకోవాలనుకున్నాడు.

''మీ నాన్నతో అంటిని.'' కొడుకుతో చెప్పిన సమాధానమే మర్నాడు భర్త కోపంగా అడిగినప్పుడూ చెప్పింది.

''అంతా నీ ఇష్టమేనా ?''

''నా ఇష్టం లేనిది జరగదుగా.''

''జానకి'' విరసంగా అన్నాడు.

''మీ మనసు తెలుసుకున్న నేను చెయ్య వలసింది చేశాను.

ఆమె గురించి అలాంటి ఆలోచనే లేకపోతే ఆ మాట నాకు చెప్పేవారు కాదు.

ప్రేమ పాశం

అలా చెప్తున్నప్పుడు మీలో కలిగిన వార్ని అనురాగానికి నిదర్శనం...'' ఆమె మాటలకేం జవాబు చెప్పలేకపోయాడు.

శాంతి ఇంటికి వచ్చిన నాలుగోరోజే రిజిస్ట్రాఫీసులో శాంతి మనోహర్‌ల పెండ్లి జరిగింది.

*　　*　　*

''బాగుంది పద్ధతి. రిజిస్ట్రాఫీసులో పెండ్లి చేసుకొని అతగాడతడి ఇంటికి వెళ్ళడం, నువ్వు నీ ఇంట్లో వుండడం'' అంది కమలమ్మ.

''యెక్కడున్నా, మా బ్రతుకులు ముడి పడలేదని యెవ్వరూ అనలేరుగా'' అంది శాంతి. అతడల్లా వెళ్ళడం తనకూ బాధగానే వుంది. వెళ్ళవద్దంటే జానకి బాధ పడుతుందని మిన్నకుండి పోయింది.

తను పెండ్లి చేసుకుంటావని చెప్పగానే ''పెండ్లా ? యెవర్ని ?'' అప్రసన్నంగా ముఖం పెట్టింది తల్లి కమలమ్మ

తను చెప్పగానే ''వాడు నీ సంపాదన కాశపడి చేసుకుంటున్నాడు'' అంది.

''నేనే అతడి కంకితమైనప్పుడు, నా సంపాదన కాదా ?''

''శాంతీ...'' కలవరంగా చూసింది.

''భార్యవున్న అతడ్ని...''

''ఆమె వున్నతోత్తమురాలమ్మా! అందుకే అతడి మనస్సెరిగి అతడి జీవితంలో నాకూ భాగమిచ్చింది. ఆ ఇల్లాలి కంట కన్నీరు కురవటంగాని, ఆమె హృదయం బాధ పడడం గాని ఇక మీదట జరగ కూడదు. జరగనివ్వను '' అంది ఆవేశంగా

''కిరణ్, మాధవి, రాధిక చదువుల్తైపోయి ఒక ద్రోవన పడే వరకు మీరందరెప్పటిలాగే నాతోనే వుంటారు'' అంది.

''ఆ రోజు చెప్తున్నా, ఆమె బాధ పడ కూడదని. ఎప్పుడు అతడి భార్య వను కుంటూ నిన్ను బాధపడు'' అంది కమలమ్మ. అంటుండగానే లోపలికి వస్తున్న బూట్ల శబ్దం వినిపించింది.

''మనోహర్!'' శాంతి కళ్ళు మిలమిల మెరిశాయి.

*　　*　　*


పిల్లల ప్రక్కన పడుకున్న జానకికి అర్థరాత్రయినా నిద్ర పట్టడం లేదు. తనలో శక్తంతా పోయి యెండుటాకులా మిగిలిపోయి నట్లున్నది. తనకు తెలియకుండానే కన్నీళ్ళు కారుతున్నాయి

రిజిస్ట్రాఫీసులో తన భర్త పెండ్లికి తనే సాక్షి సంతకం చేసి, శాంతి అరేంజ్ చేసిన డిన్నర్‌కు అందరితో పాటు వెళ్ళి, సాయంత్రం తనతో ఇంటికి వచ్చినభర్తతో ''ఈ రోజు మీకు పెండ్లయింది. శాంతి నూతన వధువని మరచిపోయారా?'' అంది.

''జానకి, నీకు బాధగా లేదూ?'' వాదగా చూశాడు.

''బాధా? యెందుకు? నేను మిమ్మల్ని పూర్తిగా త్యాగం చెయ్యలేదు. చెయ్యలేను కూడా.'' తనలో ప్రజ్వరిల్లుతున్న అగ్ని జ్వాలల నతడు గుర్తించకుండా వుండేందుకు విశ్వ ప్రయత్నం చేస్తూ అతడ్ని పంపించింది.

''తనిలా చెయ్యాల్సివస్తుందని, చేస్తుందని యెప్పుడైనా అనుకున్నదా? అతడి గుండెలో మరో రూపు నిలిచిందని తెలిసిన తర్వాత తానాతడి సన్నిధిన పరవశించలేదు. తనది స్త్రీ సుహృత స్వభావమేమో ! అయితే కావచ్చు. అతడి మనసు, తనువు తనవి కావాలి గాని యాంత్రికంగా జరిగే శారీరక సంబంధం ఒకటే తన కక్కర్లేదు. అతడు జాలితో తనకు చేరబోవడం సహించలేదు. తానాతడినుండి ఆశించింది అనురాగాన్నికాని జాలి, కరుణ కాదు. తన ప్రేమ నిజమైతే అతడి సుఖ సంతోషాలను కోరాలి''. సాగి



మనవి

మా కార్యాలయానికి వచ్చే కథలు, కార్టూన్లు యిచ్చేవారుకూడా వాటితో పాటు తగినన్ని తపాలాబిళ్ళలంటించిన స్వంత చిరునామాగల కవరు వుంచడం మంచిది. వాటిని తిరిగి చేతికి అందివ్వడం సాధారణంగా జరుగదని మనవి.

సం.

ప్రేమ పాశం

పోతున్న ఆలోచనను స్రవంతికి "జానకీ" అన్న మామగారి పిలుపు అడ్డుపడింది.

"మీరా ? యెందుకిలా వచ్చారు ?" భయంగా లేచి నిల్చుంది. అతడు చాలా సేపటి నుండి తనను గమనిస్తున్నాడని తెలుసుకోలేదు.

శివయ్య మూగవాడిలా చూశాడు కొద్ది క్షణాలు.

"జానకీ, మా స్వార్థ కుత్సితత్వాలకింత పెద్ద శిక్షవేసి, నిన్ను నీవు దహించుకుంటున్నావెందుకమ్మా ?" దాదాపు యేడుస్తున్న వాడిలాగే అన్నాడు.

"నీ కారణంగా పిల్లల పెండ్లిళ్ళు కాలేదన్నామని, అప్పులున్నాయని సంపాదించే ఆ పిల్లను..."

"లేదు మామయ్యా, లేదు. ఆ వుద్దేశ్యంతో కాదు."

"యేమైనా చాలా తొందరపడ్డావమ్మా. తెలిసీ నేనేమీ చెయ్యలేకపోయానంటే ... ఈ ఇంట్లోవారి స్వార్థం నా నోరు మూయించింది. నీ బాధ మాటలతో పోయేది కాదని తెలుసు తల్లీ. ఇప్పుడు విచారించి లాభం లేదు. పడకోమ్మా." ఓదార్పుగా అన్న అతడి మాటలు ఆమె హృదయ భారాన్నధికం చేశాయి.

అతడు వెళ్ళిపోగానే, తలుపులు మూసుకొని దిండులో తల దూర్చి తనివితీరా యేడ్చింది.


తను పొరబాటేమీ చెయ్యలేదు. కోరినవాళ్ళను చేరువ కమ్మన్నది. వాళ్ళిద్దరి పెండ్లి జరిపించినందుకు బాధ పడడం లేదు. అతడి గుండెలో మరొకరికి చోటు చేసుకున్నందుకు కారణం, తానాతడి గుండెలో పూర్తి స్థానం సంపాదించ లేకపోవడమేనని కుమిలిపోతున్నది.

(ఇంకా వుంది)


ఎమల్షన్ పెయింట్ వాడకంవల్ల
జేబు ఖాళీ అవుతుందా?
అబ్బే....సూపర్ డెకోప్లాస్ట్‌తో తక్కువ ఖర్చు
అవుతుందని తెలియదూ?
asian paints
SUPER
DECOPLAST
ఖర్చుకు ఖర్చు తక్కువ, అందానికి అందం ఎక్కువ
ఎమల్షన్ పెయింట్‌లో
సూపర్
డెకోప్లాస్ట్
ఏషియన్ పెయింట్స్
Adroit-1729 TEL

ది గేమ్

వేమకోటి సీతారామశాస్త్రి



ఆ సాయంకాలం పాత వెండి చెంబు వెలుగులా వుంది ఆ మేడలోని మందిరంలో వెలుగు పిలిపిసాలో నింపబడిన ఖరీదయిన సోల వుంది. ఆ మందిరంలోకి ముకుళిత హస్తాలతో అడుగిడుతున్న భక్తులు తళతళ మెరిసి పోతున్న తారల్లా వున్నారు. ఖరీదైన కార్లతోను, రిక్షాల తోనూ ఆ రాస్తా రద్దీగానే వుంది.

మందిరానికి యెదురుగా కోటిగాడు కూర్చున్నాడు తలకు చుట్టుకున్న గళ్ళగుడ్డ తీసాడు, నేలమీద పరిచాడు. మాసిన గళ్ళ చొక్కాలో నుండి మూడు ముక్కలు తీసాడు. వాటిని కళ్ళకద్దుకున్నాడు ఒకసారి పేకముక్కలు నేలమీద పరచిన తల గుడ్డ మీద వేసాడు. అటూ యిటూ మార్చాడు. తన హస్తలాఘవాన్ని పరిశీలించాడు. రెండుసార్లు చెయ్యి రూడించాడు. చేతివేళ్ళు మెటికలు విరుచుకున్నాడు చుట్టూ చూసాడు. యింకా యెవ్వరూ చేరలేదు ప్రక్క సందులో నుండి పెద్ద వత్తి కిరసనాయిలు దీపం తీసాడు. పేక ముక్కల్ని ముద్దు పెట్టుకున్నాడు.

దీపం వెలిగించాడు. ఆ దీపం గోరాయి దెయ్యంలా భగభగ వెలగటం ప్రారంభించింది. వాడి కడుపులో ఆకలి కూడా అలాగే మండుతోంది.

* * *

మందిరంలో పెద్ద ముద్ద కర్పూరం ముక్క దివ్యమైన సువాసనలు వెదజల్లుతూ వెలుగుతోంది, స్వామీజీ యెదుట. స్వామీజీ నిలువెత్తు చిత్రం అందమైన ఫ్రేములో బిగించబడి మేకులు మీద గోడకు అవించబడ్డాది—అభయ హస్తంతో అపర అవతార మూర్తి వేషంలా వుందా చిత్రం.

దానికి దగ్గరలోనే స్వామీజీ ముఖ్య భక్తులు, మేడ యజమాని ఆనందమూర్తి గారు కూర్చున్నారు. అర్ధ నిమీలిత నేత్రాలతో దగ్గరగా వెలుగుతున్న నేతి దీపాలు ఆయన కట్టుకున్న ఖరీదైన సిల్కు కాషాయ వస్త్రాల్ని మిలమిలా మెరిపిస్తున్నాయి.

వాటికి చుట్టూ ఎనిమిది గజాల దూరంలో పళ్ళెంలో పూలూ, పళ్ళూ, ప్రసాదాలూ, అన్నీ అమర్చబడి వున్నాయి. వాటికి రెండు గజాలు యెడంగా భక్తులందరూ ఆసీనులై వున్నారు. చిరునవ్వుల తోనూ, కనుబొమల యెగరేస్తూ పలకరిస్తూ ప్రవేశిస్తున్న భక్తులందర్నీ మందిరంలో నెమ్మదిగా సర్దుతున్నారు దయానందగారు. ఆయన ఆనందమూర్తి గారి స్నేహితులు, సన్నిహితులు. కొన్ని సంవత్సరాలు క్రితం వారెవరో, ఆ పట్టణంలో చిరకాలంగా కాపురం చేస్తున్న వారికి తెలియదు. స్వామీజీ గారి కరుణా కృపావిశేషాలు వల్లనే ఈనాడు వున్నత స్థితికి చేరుకున్నారు దయానందగారికి ఆ వూళ్ళో చాలా వ్యాపారాలున్నాయి అన్నింటిలోనూ ఆనందమూర్తి గారికి షేర్లు వున్నాయి. వాళ్ళిద్దరికీ మంచి పలుకుబడే కాకుండా ధర్మాత్ములనే పేరు కూడా వుంది. వెలుగుతున్న అగరొత్తుల పరిమళాలు, అక్కడ కూర్చున్న భక్తుల గుండెల్లో ప్రవేశిస్తున్న ఆనందమైన కోరికల్లా వ్యాపిస్తున్నాయి, ఆ మందిరంలో. అప్పుడా మందిరం కలర్ తెలుగు సినిమాలో స్వప్న దృశ్యం చిత్రీకరించడానికి స్టూడియోలో వేసిన సెట్టులా వుంది.

ఆనందమూర్తి గారు కళ్ళు తెరిచారు. చుట్టూ వున్న భక్త పరమాణువులను చూచి చిరునవ్వొకటి జల్లేసారు. అది నేరుగా వచ్చి దయానంద గారి హస్తకమలాల్లో ఇరుక్కుంది. దాన్ని కళ్ళ కద్దుకొని "స్వామీజీ గారికి జై" అన్నారు ఆవేశంగా.

వెంటనే ఆడా మగా భక్తులందరూ 'జై' అంటూ ముక్తకంఠంతో మందిరాన్ని మారుమ్రోగించారు. ఆనందమూర్తి గారు చేతులెత్తారు, ఆశీర్వదిస్తున్నట్లుగా. వెంటనే ప్రభూజీగారి మీద భజన ప్రారంభమయింది. భక్తులందర్నూ తన్మయత్వంతో లీనమైపోయారు.

* * *

భజన రోడ్డుమీదికి వినిపిస్తూ, కోటిగాడు చెవుల్లో గుసగుసలాడ్డం మొదలు పెట్టింది వాడు గూడా దండం పెట్టాడు. వాడి భక్తిని చూసి పేకముక్కలు నవ్వాలనుకున్నాయి. కాని ఆ వస్తువ్వు వాళ్ళని చూసి మానేశాయి.

"యేటి యింకా గిరాకీ తగల్లేదాగురూ"


అంతర్జాతీయ బాలల
సంవత్సరంలో పిల్లల కోసం
ప్రత్యేకంగా
బాలజ్యోతి ని
త్వరలో వెలువరించాలని
మా ఆంధ్రజ్యోతి
సంకల్పించింది.
కళ్ళు జిగేలుమనిపించే బొమ్మలు!
నోరూరించే బలే బలే కథలు! తమాషా తమాషా కబుర్లు!
హాయి హాయి పాటలు! వింత వింత విశేషాలు!
బాలానందం - బ్రహ్మానందం
ఆంధ్రజ్యోతి పంచిపెట్టే
పరమానందం
బాలజ్యోతి
మాసపత్రిక
FDS AJ 791

అన్నారు ముక్తకంఠంతో రామిగాడు, గోపీగాడు ముంగాళ్ళ మీద కూర్చుని పడం కాల్చేసిన బీడీ ముక్కల్ని తిరిగి దీపం వద్ద వెలిగించుకుంటూ.

"యెక్కడ సచ్చేవ్రా యింతసేపూ? యెదవల్లారా." మెల్లిగానే అడిగాడు — విసుగ్గా ముక్కలు మార్చుకుంటూ.

"లేదు గురూ. ఈరోజు కొత్త సినిమా కదా, అక్కడ వేట కెళ్ళాం. యేటి నాటం నెకపోయింది గురూ" అన్నాడు గోపి వివారంగా.

వాళ్ళిద్దరూ జేబుదొంగలే.

"సరే యేదో యెద్చారు." అన్నాడు విసుగ్గా జేబులో నాలుగు రూపాయల చిల్లర వాళ్ళకు యిచ్చి, మరోకసారి వేళ్ళు విరుచుకున్నాడు. మూడు ముక్కలాట ప్రారంభమయింది.

★ ★ ★

మందిరంలో భజన ఆగిపోయింది, అకస్మాత్తుగా.

"అదిగో కుంకుమ రాలుతోంది." అన్నారు భక్తులు, తన్మయత్వంలో.

"అదిగో పాలచుక్కలు అమృత బిందువుల్లా" అన్నారు మరికొందరు భక్తులు. ఆ బృందంలో కలకలం ప్రారంభమైంది. భక్తి పారవశ్యం ప్రవహించింది.

సంకేతాలు....!

ప్రబతుకులోని
అలతను
అశాంతిని
తెలుపుతున్నాయి—
విట్బార్చుల
పెనుగాడ్పులు!
అంతరంగంలోని
వ్యధనంతా
మోసుకుని
భారంగా
కదిలి వస్తున్నాయి!
కన్నీటి కెరటాలు!

— డి. సి. కేశవరావు.

ది గేమ్

పద్మాసనం వదిలి ఆనందమూర్తి గారు లేచారు. గొంతు సవరించుకున్నారు. "భక్తులారా!...చూశారు కదా!! కలియుగ ప్రత్యక్ష దైవం స్వామీజీ గారి దివ్య మహిమలు!!! ఆయన మహిమలు కీర్తించటానికి మనకీ జన్మ చాలదు. ఇహలోకంలో పుణ్యం సంపాదించుకోవాలి. మనం చేసినదే మనకు దక్కుతుంది. పరమాత్మ స్వరూపం ఆయనలో యిమిడి వుంది. భక్తులందరి కోరికలు ఆయన తీరుస్తాడు. మనం తలుచుకోవడంలోనే వుంది. మన పాలిట కల్ప వృక్షం. ఆ మహనీయ మూర్తిని మనం కీర్తిద్దాం" అంటూ కూర్చున్నాడు యధాస్థానంలో.

అప్పటికే భక్తులందరూ కోరికల వలయాల్లో చిక్కుకునే వచ్చారు. కళ్ళు మూసుకునే ఆ వలయాల నుండి బయటకు రాలేని చేపల్లా, వూపిరాడక గిలగిలా కొట్టుకుంటున్నారు. ఆనందమూర్తి గారు చిరునవ్వుతో దయానంద వేపు చూసారు. మళ్ళీ భజన ప్రారంభమయింది.

* * *


ఆట కొంచెం రక్తి కట్టడం ప్రారంభమయింది. 'కాయ్ రాజా కాయ్, రూపాయికి రూపాయి, రూపాయికి రాణి... అదృష్టం వీదే కాయ్! రాజా కాయ్!' కోటిగాడు గొంతు హుషారుగా పలుకుతోంది. అంత హుషారుగానూ, వాడి చేతుల్లో ముక్కలు మారుతున్నాయి. రామిగాడు, గోపీగాడు ముక్కల మీద ఆడుతున్నారు, గెలుస్తున్నారు. కోటిగాడు జేబులోంచి డబ్బులు తీసి పంచుతున్నాడు. బస్తర్లో మోసుకొచ్చిన రిక్షా వాళ్ళు, మరి కొద్ది మంది జనం మూగారు. గెలుస్తున్న వాళ్ళిద్దరి మీదా అసూయ లాంటిదేదో ప్రారంభమయింది. వాళ్ళందరికీ అప్రయత్నంగా వాళ్ళ చేతులు జేబుల్లో డబ్బులు మీదకు వెళ్ళాయి.

వాళ్ళ ఆశను గమనించిన కోటిగాడి చేతుల్లో మూడు ముక్కలు నవ్వుకున్నాయి. అందులో ఒకటి రాణి, రెండు పొల్లు ముక్కలు. రాణి ఒంటరిగా వుంటే దానికి విలువలేదు. అలాగే రెండు పొల్లు ముక్కలు వేరుగా వుంటే వాటికీ విలువలేదు. రాణి విలువ వాటివల్లే తెలిసేది.

అంత వరకూ డబ్బులు జేబులో నుండి తీస్తున్నకోటిగాడు డబ్బులు జేబులో పెట్టడం ప్రారంభించాడు. వాడి జేబు నిండిపోయింది.

ఓడిపోయిన వారు తిరిగి గెలుచుకోవాలని కసిగా తిరిగి ఆడటం ప్రారంభించారు. ఆట తారస్థాయికి చేరుకొంది. వాళ్ళలోని దురాశలా ఆ దీపం వెలుగు జిమ్ముతోంది.

(44 వ పేజీ చూడండి)




Nestlé
NESCAFÉ
instant coffee
నవరక్తిని, నవశక్తిని కలిగించే
నెస్‌కాఫే®
ప్రపంచంలోకల్లా
అత్యధికంగా
అమ్ముడుపోయే
ఇన్‌స్టెంట్ కాఫీ
నూటికి నూరుపాళ్లు స్వచ్ఛమైన కాఫీతో
తయారయ్యే ఒకే ఒక ఇన్‌స్టెంట్ కాఫీ
KS/CAS-2/78 TEL

సీరియల్

నళిని

చిట్టారెడ్డి సూర్యకుమారి

(గత సంచిక తరువాయి)

వాసవి తల్లి మనస్సు అర్థం చేసుకుంది. నళిని నిశ్చయానికి అభినందించింది మునుపటి నళినిని చూడాలంటే ఆమె గర్భం వుండనీయటమే శ్రేయస్కరం లోకం కోసం అబార్షన్ చేసుకున్నా, ఆమె బ్రతుకదు. మరో దారి కోసం వెతకసాగింది. నియమిత వేళల్లో సరిగ్గా పుష్టికరమైన ఆహారం తీసుకుంటున్న నళిని దగ్గరకు వెళ్లింది

"నళిని! మన బాబు అందరి పాపాయిల్లా పుట్టి పెరగాలంటే తండ్రిని వెతుక్కోవాలి. నీవు పెళ్లి చేసుకోవాలి" అని వాసవి స్పష్టంగా చెప్పింది

నళిని వులిక్కిపడింది. "పరిహాసానికైనా సమయం, సందర్భం వుండాలి"

"పరిహాసం కాదు. నీవు చేయవలసినది నేను బాగా ఆలోచించి చెప్పుతున్నాను"

వాసవి వైపు అతిప్రియంగా చూస్తూ లేచివెళ్లి రెండు చేతులతో మెడను కౌగలించుకొని, బుగ్గ ముద్దుపెట్టుకొని,

"నా వాసవీ! ప్రేమించటం వరకే నీకు తెలిసింది. నీకు తెలియనిది మరొకటి వుంది ... శరీరాత్మలు ఒకటైనప్పుడు ఆ భావన, ఆ బంధం మాటల్లో వ్యక్తంచేయలేనిది. పరిహాసానికైనా నేను మరొకరిని పెళ్లి చేసుకోలేను..."

"చేసుకోవటంలో తప్పులేదు. వార్ విడోస్ ఎంతమంది చేసుకోవటంలేదు. స్నేహితుల భార్యలను చేసుకుంటున్నారట. ఆవిధంగా ఆ తల్లి, పిల్లలను ఆదుకొంటున్నారు వారికి మళ్లీ జీవితం యిస్తున్నారు."

"వాసవీ! నన్ను నేను మోసపుచ్చుకోలేను నాకింకేమి కోరికలూ లేవు..."

"నీకోసం...నీవు బ్రతకటంలేదు నీ పాపాయి కోసం మళ్లీ మనం మొదటికి వచ్చాం మన సమస్య తీరనేలేదు మన ముందు నిల్చుంది అబార్షన్ చేసుకోనన్నావు బాగానేవుంది పెళ్లి చేసుకోక తప్పదు నీ బిడ్డకు ఓ తండ్రి, ఇంటి పేరు, నీడ వుండాలి. పెళ్లి కాకుండానే పిల్లల్ని కని పెంచే స్థితిలో లేము మనం మనం అంత ముందుకి పోలేదు. మనందరికి చివరికి ఆత్మహత్య శరణ్యం అవుతుంది మరోమారు చెప్పుతున్నాను. నీగురించి కాదు. నీకు పుట్టే బిడ్డ గురించి. భర్తకోసం కాకపోయినా, కన్నపిల్లల కోసం మాన ప్రాణాలు పెట్టిన తల్లుల గురించి విన్నా బాణాసురుని తల్లి ఏం చేసింది? కృష్ణుని చేతుల్లో చావనైవున్న కొడుకుని చూసింది. కృష్ణుని మనస్సును మళ్లించను వివస్త్రయై నగ్నంగా కృష్ణుని ముందుకు పరుగెత్తిపోయింది. కృష్ణుని ఏకాగ్రత తప్పింది బాణాసురుడు తప్పించుకొని పారిపోయాడు ఆ రాక్షస తల్లి కొడుకు ప్రాణం కాపాడింది. బిడ్డలకోసం ఎన్నో త్యాగాలు చేస్తారు

"వాసవీ! నీవు చెప్పావు. బాగానేవుంది ఇంత అర్జంటుగా మొగుడెవ్వరు దొరుకుతారు? అందునా గర్భంతో వున్న దానిని ఎవ్వరు చేసుకుంటారు?"

వాసవి నవ్వలేక నవ్వింది "నాకు గర్భం నన్ను పెళ్లి చేసుకోమని చెప్పుతారా ఎవరైనా? అది అంతా రహస్యంగా వుంచాలి."

"ఉంచామే అనుకో ఎవర్ని చేసుకోవాలి? ఎలా చేసుకోవాలి? ఎలా వెతుక్కోవాలి?"

నేరుగా నళిని కళ్ళల్లోకి చూస్తూ, "బావని చేసుకో!"

ఉరముకుండా ఉరుము పడ్డట్టు అదిరిపడింది నళిని పిచ్చిచూపు చూసింది పైకి లేచి వాసవి కాళ్ళమీద పడిపోయింది మెత్తని ఆ పాదాలను ముద్దుపెట్టుకొని,

"దేనికైనా ఓ హద్దు వుంటుంది వాసవీ! నీవు దేవతవు. ఇంత దయ, దాక్షిణ్యం, అనురాగాలు నీకున్నా, అవి తీసుకొనే ఓపిక నాకు లేదు. నీ భర్తను, నీ చిన్ననాటి స్నేహితుడ్ని నాకిస్తావా? వాసవీ! వద్దు! వద్దు ... నేను నా అజయ్‌ను మరొకరికి యివ్వను. ఇచ్చేదానినికాను.."

"మరొకరికి యివ్వకపోవచ్చు నాకు కావాలంటే ఇచ్చేదానివి..."

"ఏమో?!" సంశయంగా చూసింది నళిని.

"మనం హంసడింభకులం శరీరాలు వేరైనా మన ప్రాణాలు ఒకటే. నీ కడుపులో వుంది నీ పాపాయే కాదు. నా పాపాయి కూడ."

"బావ నన్ను చేసుకుంటాడా? నిన్ను కాదనగలడా? అవన్నీ జరిగేవి కాదు పైగా రహస్యం అంటున్నావు దేవుడిలాటి బావను, ప్రేమమూర్తిని, స్నేహితుణ్ణి మోసం చేద్దామంటావా? తెలిసినరోజు ఆడదానిమీదే నమ్మకం పోతుంది వద్దు వాసవీ! నేనేమైనా ఈ పని చేయలేను."

ఒకరిని పట్టుకొని మరొకరు ఏడ్చుకున్నారు ఓదార్చుకున్నారు.

"వాసవీ!" అంటూ పైకి లేచింది. చిమ్మచీకటిలో ఆశాకిరణం కనుపించినట్లు, మునిగిపోతున్నవాడికి పట్టు దొరికినట్లు చూస్తూ "వాసవీ! మనం మరచిపోయాం అజయ్ అమ్మ నాన్నలను, ఆ గౌరీశంకరులను, ఆ వృద్ధ దంపతులను, ఆ విశాలహృదయులను, మనల్ని కన్నబిడ్డల్లా ఆదరించి భోజనం పెట్టినవారిని మరచిపోయాము. వాసవీ, దేవుడున్నాడనేది ఎంత సత్యమో వారు నన్ను ఆదరించటం అంత సత్యం కోడలిగా స్వీకరిస్తారు. నా పాపాయికి ఇంటి పేరు యిస్తారు ఆ ... నాకు ఆశ్రయమిస్తారు. వారికి అంతకంటే కావలసింది ఏముంది? వారి వంశోద్ధారకుడు వున్నాడు కొడుకు ప్రతిరూపం వారికి శక్తిని, సంతోషాన్ని, బలాన్ని యిస్తాయి. వాసవీ! ... వాసవీ!" అంటూ చెప్పింది. వాసవి సంబరపడిపోయింది.

ఆరోజే హైదరాబాదుకి ప్రయాణం కట్టారు నేరుగా టాక్సీలో ఆ యింటి ముందు ఆగారు. ఎంతో ఆశగా వెళ్ళిన వారి ఆశ అడియాశ అయింది ఇంటికి తాళాలు బిగించి వున్నాయి. పాడుపడిన దేవాలయంలా వుంది ఆ గృహం వారెక్కడ వుంది, వారేం చేస్తున్నది యెవ్వరూ చెప్పలేకపోయారు. ఆరోజు ఢిల్లీకి వెళ్లిన వాళ్లు మరి తిరిగి రాలేదు కొడుకు పోయినట్లు తెలిసిన రోజున ఆ ఇంటి తలుపులు మూసుకున్నాయి. మరి తెరువబడలేదు అవి ఆ చుట్టుప్రక్కలవాళ్లు చెప్పగా శక్తి వుడిగిపోయినట్లు ఆ వరండాలో, ఆ మట్టికొట్టుకున్న నేలమీద కూర్చుండిపోయారు. నోరంతా విప్పి నిండు గొంతుకతో అజయ్ నవ్వు ఆ యింట్లో నుంచి వినిపిస్తున్నట్లు భ్రమ కలిగింది. ఆ మధురస్మృతులు వెంటాడగా తరుముకొస్తున్నట్లు, ఆ ఇంటి నుంచి బయట పడ్డారు.

అన్నయ్య ఇంటికి వెళ్లారు. ఆ యిల్లు నిశ్శబ్దంగా వుంది. పవిత్ర, పావనీలు స్కూలు యూనిఫారమ్‌లోనే వున్నారు పంచలో ఒక మూల వున్నారు వీరిని చూసి మొదట వారి కళ్ళు

జరిగిన కథ-11: తమ కాలేజీ చదువు ముగించుకొని బయటపడ్డారు వాసవి, నళినీలు. తరువాత వాసవితో కలిసి వాళ్లవూరు వెళ్తుంది నళిని అక్కడి ఆహ్లాదకరమైన గ్రామీణ వాతావరణానికి పరవశించిపోతుంది కొన్నాళ్ళకు ఆ వాతావరణం విసుగుపుట్టగా, బావ మోహన్‌తో కలిసి వాసవి, నళినీలు లేపాక్షి వెళ్లి అక్కడి సుందరమైన శిల్పములను, వాటి చరిత్రను తెలుసుకొంటారు అక్కడినుండి హైద్రాబాద్‌లోని తనవాళ్ళ దగ్గరకు వెళ్తుండగా, రైల్వేస్టేషన్‌లో పరిచయమైన కెప్టెన్ అజయ్, తనని ప్రేమిస్తున్నానని చెప్పగా ఆశ్చర్యపోతుంది నళిని. తన తండ్రి మరణించగా, నళిని యిచ్చిన టెలిగ్రామ్‌ను అందుకొని అక్కడకు చేరుతుంది వాసవి అజయ్ తన తల్లిదండ్రులకు వాసవి, నళినీలను పరిచయం చేస్తాడు వాళ్ళ దగ్గర శలవు తీసుకొని అక్కగారి పిల్లలతో కలసి హకీమ్‌పేట్ ఏర్‌ఫోర్స్ స్టేషన్‌కి వెళ్ళి, అక్కడివన్నీ చూసి, అక్క రాజకుమారి, బావ రావుగార్లతో మెస్‌లో పార్టీకి వెళ్తారు వాసవి, నళినీలు కొన్నాళ్లకు వాళ్ళు యూనివర్సిటీలో చేరగా, అజయ్ వచ్చి నళినీని తీసుకుపోతాడు అనుకోకుండా 'జూలాజికల్ రెస్ట్‌హౌస్'లో అజయ్, నళినీలు ఏకశరీరులైపోతారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య జరుగుతున్న యుద్ధంలో అజయ్, రావులు పాల్గొంటారు అజయ్ మరణించిన కొంత కాలానికి, నళిని గర్భవతి అవుతుంది మోహన్, నళినీని ప్రేమిస్తున్నాడని తెలిసి వాసవి బాధపడుతుంది.

భ్రమిస్తున్నాయేమోనని వున్నా, మరునిముషంలో మెత్తగా పిల్లల్లా వచ్చి కరుచుకున్నారు.

పార్వతమ్మ రాజకుమారిని తీసుకొని 'శాంతినిలయాని'కి వెళ్లిందని తెలుసుకున్నారు.

లోపల పడుకున్న వదిన బయటికి రానేలేదు.

"మురళి ఏడి? కనిపించడేం?" అని అడిగారు. పిల్లలు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు మురళికి, పవిత్రకి పడలేదు. దెబ్బలాటలు, కీచులాటలు ఎక్కువైపోయాయి. మురళి ప్రతిదానికి "ఇది మా యిల్లు ఇవి నావి" అంటాడు వారికి ప్రతిదానిలో భాగం పంచటం ఇష్టంలేకపోయింది. అంతవరకు ఒక్కడే ఆ ఇంటికి పిల్లాడు అతిగారాబంగా, భాగాలు పంచుకోవటం, మరొకరితో కలిసి వుండటం తెలియకపోవడం, నాన్నగారు ఆ పిల్లల్ని దగ్గరకు తీయటం, ఎద్దుచేయటం ఈర్ష్యను కలుగ చేసింది అందుకని మురళిని మేనమామ దగ్గరకు పంపించాడు

ప్రేమకు, మమతకు కరువుపట్టినట్లున్నారు పవిత్ర, పావనీలు. ఒక్కనిముషం వారిని వదిలి అటు, ఇటు పోలేదు ప్రొద్దున్నే ఆరుగంటలకల్లా లేచి ఆ చిన్నారి పిల్లలు వారి వారి పనులు నిశ్శబ్దంగా చేసుకొంటుంటే నళిని కడుపు తరుక్కుపోయింది 'తల్లి, తండ్రి లేని ఏ ఇల్లయినా పరాయిదే. పర యింట్లో నోరెత్తకుండా వున్న వారిని చూస్తే కన్నీరు ఆగలేదు. ఆ స్వీట్ హోమ్‌లో తల్లి ప్రేమ, తండ్రి గారాబం వారికి ఇప్పుడు ఏది? ఆరుగంటలవుతుండగా రాజకుమారి వారి మంచాల చుట్టూ తిరుగుతూ, తీయగా ముద్దుపేర్లతో వారిని నిద్రాభంగం చేయటానికి యిష్టంలేనట్లు మెల్లగా లేపేది. డాడీ వచ్చి పువ్వుమూటగా ఎత్తుకొనేదాక పావని లేచేదికాదు అలా వీపుమీద ఎక్కించుకొని బాత్‌రూములో వదిలేవారు రావుగారు పిల్లల చుట్టూ పరుగెత్తుతూ, స్కూలు బస్సు వస్తుందని గోరుముద్దలు తినిపించేది తన బూట్లతోపాటు పిల్లల బూట్లు పాలిష్‌చేసి, పిల్లలకి మేజోళ్ళు తొడిగేవారు. పిల్లల పనితో ఆఫీసుకు ఆలస్యమవుతుండేది. ఇక ఆ తండ్రి ప్రేమ వారికి తిరిగి వస్తుందా! తల్లి వున్నా లేనిదైంది వీరందరి కోసం తను బ్రతకాలి. తనకో సంసారం కావాలి. వీరిని తీసుకుపోతుంది తనతో. వారికి మమతానురాగాలకు కొదువ వుండదు వారితోటి తన పాపాయి పెరగాలి. తను పెళ్లి చేసుకోవాలి.'

"అవును నళిని వీరి కొరకైనా నీవు పెళ్లి చేసుకోవాలి" నళిని మనస్సు చదివినట్లుగా చెప్పింది వాసవి

"వాసవీ! నీ జీవితాన్ని నాకిస్తున్నావు. నీవు ఏమైపోతావు? బావ నిన్ను కాదని నన్ను చేసుకుంటాడా? ఏ ధైర్యంతో చెప్తున్నావు?"

"నళినీ నీవు యింకా గ్రహించలేదా? బావ నిన్ను ప్రేమిస్తున్నాడు. నన్ను కాదు. బావకి నేను అవసరంలేదు..."

"వాసవీ!"

"నళినీ నీవు కాని, నేను కాని బావని మోసం చేయటంలేదు. అప్పుడప్పుడు అలాంటి మగవారిని మోసంచేయటంలో పాపంలేదు. తప్పుకాదు. నేను అతనికి వాగ్దానం చేయబడినదానిని. మూడుముళ్ళు వేయకపోయినా అతనిదాననే అని అతనికి, మా వూర్లో, వారి వూర్లో అందరికి తెలుసు. నేనేమైపోతానో అని కూడా లేదు. నిన్ను ప్రేమించాడు. పెళ్లాడతాడుకూడా."

"వాసవీ! నీకు పగ తెలుసా?"

"నీవు ఎంతో, బావ అంతే నాకు. మన స్వార్థానికి వాడుకోవటంలో తప్పులేదను కుంటాను"

"బావని అలా శిక్షించుదామనుకొన్నావా వాసవీ? అది మగవారి బలహీనత. సైంధవుడు ఆ సింహబలుడు పాల్యకన్యను వివాహం చేసుకోటానికి పోతూ దారిలో తృణబిందు ఆశ్రమములో కనిపించిన ద్రౌపదిని చూసి మోహపరవశుడౌతాడు..."

"ఆ పరవశంలో వారేమి చేస్తున్నారో వారికి తెలియదు."

"తర్వాత తెలిస్తే."

"తెలియదు నీవు నటించవలసివస్తుంది."

"ఎంతగా సరిపెట్టుకున్నా, బావతోగాని, మరే మగవాడితోగాని సంసారం చేయలేను వాసవీ!"

"తప్పదు నళినీ.. స్త్రీకుండే కామాతురత నీ కుండకపోవచ్చుకాని ఆనాడు గోపికా స్త్రీలు కేవలం తన్మయులై కృష్ణునియందు పరమాత్మ భావం కలిగియున్నట్లు, బావతో నీవు కాపురం, నీవు కాదు నేనే అనుకుని చేయాలి"

"నేనేమి పుణ్యం చేసుకున్నాను నీలాటి ప్రాణసఖి నాకీ జన్మలో దొరికింది ఇంత అల్పురాలిపై భగవంతునికింత కృపయేల?"

"ధర్మవ్యాధుని ఆచరణమేమి?

ధ్రువునికి వయస్సు ఎంత?

గజేంద్రుని విద్య ఎంత?

కుబ్జకు కామ సౌందర్యమెంత?

కుచేలునకు ధనం ఎంత?

విదురుని వంశమేది?

యాదవ పతియైన ఉగ్రసేనునికి పౌరుషమెంత? వారిపై కృప చూపినవాడు మనమీద చూపడా" అని వాసవి అనగా,

"వారు భగవంతునిపై అపారమైన భక్తి చూపారు. మనకి నమ్మకంవున్నా భగవంతుణ్ణి ఎప్పుడు తీరికగా కూర్చుని పూజించాము? ప్రార్థించాము? అయినా మీ అందరిలో అడుగడుగునా కనిపిస్తున్నాడు ఆయన్ని పూజించాలి. మనసారా పూజించాలి. ఆ ధ్యానంలో ఆత్మానందాన్ని వెతుక్కోవాలి వాసవీ! అదే నాకు దారి చూపుతుంది."

* * *

మరునాడు ప్రయాణమవుతూ మగతనిద్రలో వున్న పావని ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకొని, ముద్దుపెట్టుకుంటూ "పాపా" అని ప్రీతిగా పిలిచింది నళిని. వెంటనే కళ్లు విప్పిన పావని అప్పుడే తెలతెలవారుతుండటం చూసి,

"ఆంటీ! నా ముఖం ఎలా వుంది? బాగాలేదా! లేస్తూనే నా ముఖం చూశావు ఫరవాలేదా?" అని ఇంగ్లీషులో అడిగింది.

పావని ముఖంలోకి తేరి చూస్తూ "పాపా" అంది ఆర్తిగా ఈ చిన్నారి పాపని వదిన ఏమందో? తండ్రిని పోగొట్టుకుని, తల్లికి దూరమైన అనాథలను, ఏమి తిట్టిందో – పాపిష్టి ముఖాలు, దరిద్రపు ముఖాలు ప్రొద్దున్నే చూడకూడదు అందా? అణువణువు ఆర్తనాదం చేసింది.

పదే పదే ముద్దుపెట్టుకుంటూ, "పాపా! నీది ఏంజల్ ఫేస్. అతిచక్కనిదానవు. నీ ముఖం చూసినవారికి ఆనందం కలుగుతుంది ఏ నోముల



ఫలితమో నీవు మాకు పుట్టావు తల్లీ!'' అలా ఎన్నో మాటలు అతిప్రియంగా చెప్పుతూనేవుంది నళిని. పవిత్ర వాండ్రని ఆనందంగా చూసి, తన చెల్లి ప్రేమించబడటం చూసి, పెద్ద మగవాడిలా సంతోషిస్తూ, వాసవి మెడచుట్టూ చెయ్యివేసి, ''ఆంటీ వాసవీ! నా ప్రామిస్ ఏంచేశావు?'' అని రహస్యంగా అడిగాడు.

తను పవిత్ర కిచ్చిన ప్రామిస్ ఏమిటో వెంటనే గుర్తురాలేదు గుర్తుకువచ్చి గుండె బరువెక్కింది. ఓ చక్కటి పాపను పవిత్రకి పెళ్లి చేసుకోటానికి ఇస్తానని ఒట్టు వేసింది ఆ రోజు తల్లి అయ్యే అదృష్టం ఈ జన్మకి లేదని ఎలా చెప్పుతుంది? పైకి నవ్వేస్తూ 'ఇస్తాగా... బాగా చదువు'' అని ముద్దు చేసింది

ప్రయాణమవుతూ, పవిత్ర చేతిలో డబ్బు వుంచి దాచుకొని, కావలసినవి కొనుక్కోమని చెప్పింది నళిని.

పవిత్ర ఆ నోట్లవంక అయిష్టంగా చూస్తూ, ''ఆంటీ! నాకు మనీ వద్దు, మీరు కావాలి'' అన్నాడు ''మీతో వస్తాం'' అన్నారు.

''అలాగే ఈసారి వచ్చినప్పుడు తీసుకొని వెళ్తాను'' అని వారికి తీయని మాటలు చెప్పి వస్తుంటే జంట కలువల్లా అన్నాచెల్లెలు దగ్గరగా నడుస్తూ కనపడేంతవరకు 'టాటా' చెప్పారు అంతవరకు బిగపెట్టుకున్న ఏడ్పు పైకి వచ్చింది ముఖాన్ని చేతుల్లో దాచుకుంది

* * *

దశరథ మహారాజును వృద్ధాప్యంలో రెండు విషయాలు అమితంగా బాధించాయి. ప్రియపుత్రుడు రాముడు అడవులకి వెళ్లాడు ఆ బాధ యవ్వనంలో మునికుమారుని చంపి, దానివలన కలిగిన శాపం చనిపోయేంతవరకు బాధించాయి. పాపఫలితమా, పుణ్యఫలితమా తన గర్వం? అనురాగానికి దూరమైన అక్కాపిల్లలు.

కాలేజీకి రాలేనన్నది వాసవి వెళ్లింది ఆ సమయంలో మోహన్ వచ్చాడు దుఃఖితురాలైన నళినిని చూశాడు

''నళినీ!'' అని పిలిచాడు.


బాధలో వున్నప్పుడు ఆప్తులను చూస్తే దుఃఖం అతిశయించి, పైకి వస్తుంది నళిని వెక్కి వెక్కి ఏడ్చింది. మెత్తగ పువ్వులా చిన్నగ వున్న నళిని హస్తాన్ని రెండు చేతుల్లో ఇముడ్చుకుని,

''నళినీ! నీ దుఃఖాన్ని నేను తీసివేయగలిగితే ఎంత బాగుండును. నన్ను ఏం చేయమంటావు? చెప్పు... నళినీ! నీవు ఏడుస్తుంటే నేను సహించలేకుండా వున్నాను నిన్ను సంతోష పెట్టాలంటే ఒకటే మార్గం నన్ను పెండ్లి చేసుకుంటావా?''

ఎంతో సహజంగా మామూలు విషయంలా అడిగాడు.

నళినికి ఆశ్చర్యం వేసింది. ''బావా!'' అంది. వాసవి అనుకొన్నది నిజమే.

''నళినీ! ఆశ్చర్యంగా వుందా? నీకు తెలియకుండానే నా హృదయంలో చోటుచేసుకున్నావు.



maa HDL 1b-79 Tel

ఇప్పుడు నేను ఏమి చెప్పినా హాస్యాస్పదమనిపించవచ్చు. వెయ్యేల? నిన్ను ప్రేమించాను." మెల్లగా నవ్వుతూ, "మన కందుబాటులోలేని దానిపై మక్కువకలిగి, ఆసక్తిని కలిగిస్తుంది అలాంటిదే ఇదికూడా..." నళిని చెయ్యి అందుకొని ఒక్కొక్క వ్రేలిని సుతారంగా ముద్దుపెట్టుకొంటుంటే నళిని లోలోన వణికిపోయింది.

"వాసవీ!" అని వాసవిని గుర్తుచేసింది. క్షణం మోహన్ ముఖం వివర్ణమైంది ఆ యశస్వినిని కాదనటానికి కారణమే లేదు ఇదంతా మనస్సు చేస్తున్న గారడీ.

"కాలమే అన్ని సమస్యలను తీర్చుతుంది." అంతా విధికే వదిలినట్లు నిట్టూర్చాడు.

నళిని మౌనాన్ని అంగీకారంగా తలచి, శివ ధనస్సు విరిచి, అందాల సీతను చేపట్టిన రాముని లా సంతోషించాడు కాని అతనికి తెలుసు తనకున్నంత ప్రేమాతిశయం నళినికి తన పట్ల లేదని. పరిస్థితులవలన గాలివాటుకు ఎచ్చి తన ఒడిలో పడిన పువ్వు వంటిది నళిని భర్తను ప్రేమించకుండా ఏ ఆడది వుంటుంది? అన్న ధీమాతో మోహన్ నళినిని ఇష్టంగా తనదానిగా చేసుకున్నాడు

* * *

'చదువు సాగిస్తాను" అంది నళిని వాసవితో

"ఎదుపులేదు, గిదుపులేదు వెంటనే నీ యింటికి వెళ్ళు" అని హితబోధ చేసింది వాసవి.

"వాసవీ! వెళ్తున్నది నీ యింటికి. అతిథురాలిని ఇప్పటికి, ఎప్పటికి అది నీ ఇల్లు" అంటూ వాసవిని కౌగలించుకుంది. పవిత్ర పావనీలను తనతో తీసుకెళ్ళానని చెప్పినట్లు వచ్చింది కాని అన్నయ్య పావనిని కాన్వెంటులోను, పవిత్రను పబ్లిక్ స్కూలు హాస్టల్లో చేర్పించాడు తను చేసింది మంచిపని అని చెప్పాడు "భగవంతుని దయవలన డబ్బుకు కొదువలేదు వారికి మీ వదిన పరాయిది అలాగే మోహన్‌కూడా ఎక్కడ వుండవలసినవారు అక్కడ వుండటమే శ్రేయస్కరం ప్రతి సెలవుల్లో నీ దగ్గరికి

నళిని

వస్తారు" అని వారిని ఒప్పించి, అన్నయ్యగా యివ్వవలసిన కానుకలు ఇచ్చి పంపాడు.

మోహన్‌తోటి సంసారం ప్రారంభమైంది.

* * *

దాశరథి సీతను పెళ్ళాడి తిరిగి బంధు మిత్ర సమేతంగ అయోధ్యకు వస్తుండగా దారిలో పరశురాముడు ఎదురై "శివధనస్సు విరిచావు అలాగే విష్ణుధనస్సు ఎక్కుపెట్టగలవా?" అని సవాలుచేస్తాడు దాశరథి విల్లు ఎక్కుపెట్టినప్పుడు దశరథరాజు సంబరపడినంతగా మోహన్‌తనకు నళిని కొడుకుని ప్రసవించినప్పుడు సంతోషించాడు

నళినిపై ప్రేమ కమ్మతెమ్మెరగా ఆవరించింది ఎలాటి అనుమానాలకి తావులేదు హావభావాలవలన మనస్సు బయటపడనీయలేదు నళిని. ఒకసారి పట్టుపడిపోయినంత పనైంది. భూమి బ్రద్దలై వారిని మింగేయాలని కోరుకున్నారు చావు తప్పదు అనుకున్నారు ఏ దేవతో నళినిని కాపాడింది.

ప్రతి వారం చివర్లో వాసవి, వారి దగ్గరికి వచ్చి గడిపేది లేదా నళిని మోహన్‌లే తిరుపతికి వెళ్ళేవారు. ఇప్పుడు మోహన్ వాసవి ఏమి చేయమన్నా చేసే స్థితిలో వున్నాడు.

'నళినిని పెళ్ళి చేసుకుంటాను' అని చెప్పినప్పుడు వాసవి ఎలాటి కోపతాపాలు ప్రదర్శించలేదు కళ్ళు మాత్రం ఆవేదనను దాచలేకపోయాయి కళ్ళు శ్రావణమేఘాలే అయినాయి అతడు సిగ్గుపడిపోయాడు కృతఘ్నుడని, మరింకేదైన ఘాటైన మాటలతో తనను తిట్టిపోస్తే బాగుండును మధురభాషిణి చూపులతోనైన దూషించకూడదా? అని తలచాడు ఏంచేస్తే వాసవి ఋణం తీర్చుకుంటాడు ప్రత్యేకమైన అభిమానంతో ముసుపటికంటే దగ్గరై, వాసవి మంచి చెడులు చూస్తున్నాడు.

ఆ రోజు వాసవితో మాట్లాడుతున్న నళినిని కాస్త దూరంనుంచి చూస్తున్న మోహన్ కళ్ళు వింతగా మెరిసాయి. వాసవి ముందుంటే నళినిలోని ప్రత్యేకతలు కనిపిస్తున్నాయి. వంపులు విందుగా, ఎత్తుపల్లాలు స్పష్టంగా, సుమమధ్యమ క్రింద పక్వాశయము ఎత్తుగా, నిండుతనం కంటికి కొట్టవచ్చినట్లు కనిపిస్తుంటే మరో నిముషం ఆలస్యం చేయలేకపోయాడు.

వారిద్దర్ని కారు ఎక్కమన్నాడు అవశ్యంగా. ఎక్కడికి వెళ్తున్నామో చెప్పలేదు. కారు పోతూంటే వారి మాటల్లో వారున్నారు. నేరుగా గైనకాలజిస్టు భవంతి ముందు ఆపాడు లోపలికి వెళ్తూకూడా వారు బయట నేమ్ బోర్డును చూడలేదు తీరా లోపలికి వెళ్ళాక అది డాక్టరిల్లు అని తెలుసుకున్నారు మోహన్ అతి చనువుగా, లోపల కన్సల్టింగ్ రూమ్‌లోకి వెళ్లాడు అర్థంకాక ఒకరి చేతులు ఒకరు పట్టుకొని బయటనే వుండిపోయారు.

లోపల మోహన్, లేడీ డాక్టరుకు నవ్వుతూ పలుకరించటం, అంత ఆప్యాయంగా ఆమె బదులు చెప్పటం, చెప్పకుండా పెళ్ళి చేసుకున్నందుకు నిష్ఠూరాలు ఆడటం, డిన్నర్ యివ్వక తప్పదనడం, దాని కనుకూలంగా మోహన్ జవాబులు చెప్తుతుండటం వింటూనేవున్నారు

"ఊరకరారు మహానుభావులు అందునా డాక్టరు దగ్గరికి." ఆమె నవ్వుతూ అంది.

"నా వైఫ్‌ని పరీక్షించాలి." మోహన్ గొంతులో కాస్త సిగ్గు, సంకోచం తొంగిచూశాయి

"ఏమిటి కంప్లైంట్?"

"కంప్లైంట్ చెప్తే బాగుండేది..." అంటున్నప్పుడు నళినిపై మమతతో గొంతు నిండుకుంది కోరగానే తన బాహువుల్లో యిమిడిపోయేది నళిని తనూ ఆనందిస్తుందా? తృప్తి చెందుతుందా? సిగ్గుతో ముడుచుకుపోయే నళినిని అడగలేకపోయాడు. ఫీల్డు వర్క్, ఆఫీసు వర్క్‌తో అలసిపోయి వచ్చిన అతనికి నళిని అన్ని సదుపాయాలు అమర్చేది మరింకే విషయాలు అతిగా ఆలోచించటానికి తీరిక వుండేదికాదు

"అవిడ్ని పిలుచుకురండి 8 గంటల వరకు వుంటాను" అంది మోహన్ నవ్వుతూ, "నళినీ" అన్నాడు.

వేచ్చాలుడిగి నిలుచున్నవారు ఎంతో ప్రయత్నపూర్వకంగా ఒకేసారి లోనికి వచ్చారు. చిరుచెమటలు వారి దేహాలపై చోటుచేసుకున్నాయి డాక్టరమ్మ పేడ్ మీద ఏదో వ్రాస్తూ తలెత్తింది

ఆ డాక్టర్ కళ్ళల్లో ఆశ్చర్యం, మరేదో భావం చూసిన మోహన్ "డాక్టర్" అన్నాడు. భృకుటి ప్రశ్నార్థకంగా ముడుచుకొంది

"మోహన్! అహ ... హ! యిద్దర్ని చేసుకున్నావా!" అంటూ తన ఆశ్చర్యాన్ని కప్పిపుచ్చుకొంది.

ఆ పరిహాసానికి మోహన్ తెల్లబోయాడు ఒకవిధంగా చూస్తే అంతే.

వారిద్దర్ని పరిచయం చేశాడు. డాక్టరమ్మకి ప్రతినమస్కారం చేయటం మరచిపోయారు. ఆస్పత్రిలో అబార్షన్ కొరకు వెళ్ళింది ఆమె దగ్గరికే గదా!! [ఇంకా వుంది]

గుంటూరులో వినాయక చవితినాడు ఆంధ్ర కార్టూనిస్టు అసోసియేషన్ (ఎ. సి. ఎ.) స్థాపించబడింది సంఘం ఆశయాలనుగూర్చి ముచ్చటిస్తున్న యువ కార్టూనిస్టులు (ఎడమ నుండి కుడికి) యిక్కలూరి, రాగిని, భావన్, మారుతి, సారా, విజయ్ నళిని



డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

కె. ఎస్. ఆర్. - తెనాలి

నా వయస్సు 20 సం లు. నా చేతులు రెండు వేరాలు నొప్పిగా వున్నట్లు వుంటుంది. పనిఎక్కువ చేసినపుడు చేతివేళ్లు కూడా వణుకుతాయి చేతి భుజం దగ్గర చాలా నొప్పిగా వుంటుంది. వ్రైపు వెప్పుడు వేళ్ళు వీ సముగా కదులుతున్నాయి. దీనికి నివారణ ఏమిటి?

యుక్త వయస్కులకు వేళ్లు వణకటం, వరలా లాగటం వుంటే ముందుగా థైరోటాక్సికోసిస్ అంటే థైరాయిడ్ గ్రంధి ఎక్కువగా పనిచేయటం వున్నదీ, లేనిదీ తీర్మానించటం చాలా అవసరం ఈ రోగం లేదని వైద్య పరీక్ష వల్ల తెలితే, మెడ భాగాన్ని ఎక్స్-రే తీసి చూసినపుడు అదనంగా ఏదైనా ఒక్క ఎముక [సెర్వైకల్ రిబ్] వున్నద లేదా అని తెలుస్తుంది

కొందరికి ఏ కారణం లేకుండానే ఇలా జరగటాన్ని యాన్క్సైటి న్యూరోసిస్ అంటారు. ఇది ఎక్కువగా ఆందోళన, ఖంగారు ప్రతివారిలో తరచూ కనపడె లక్షణం. రోగ నిర్ణయాన్ని అనుసరించి చికిత్స చెయవలసి వుంటుంది

కె జి -గ మద్రాస్

అర్టికేరియా అంటే ఏమిటి? దాని లక్షణాలు, నివారణోపాయము తెల్పండి

అర్టికెరియా అంటే చర్మం పైన పొక్కుల లాగా ఒక క్రమ పద్ధతిలో యేదో ఒక కారణం ద్వారా ఏర్పడె రోగ లక్షణం మాత్రమె. సాధారణంగా ఈ చర్మ లక్షణాలు శరీరంలోని ఇతర రోగాలను సూచిస్తాయి. శరీరానికి పడని పదార్థాల వల్ల ఏర్పడే అలర్జీ యొక్క బాహ్య స్వరూపమే ఈ అర్టికేరియా. కడుపులోని క్రిముల గుడ్లు రక్తంలో కలిసినపుడు లేక క్రిముల నుంచి వెలువడే హానికర పదార్థాల వల్ల కూడా అలర్జీ ఏర్పడ టాటంగా ఈ అర్టికేరియా కనబడ వచ్చును.

ు. ఎన్ గ. - కావలి

వేసవి కాలంలో సెగగడ్డలు తరచూ లేస్తాయి. పెన్సిలిన్ వాడినా పోవుట లేదు. ఏ మందులు వాడాలి?

వేసవి కాలంలో ఎక్కువగా సెగగడ్డలు లేవటం చర్మంలోని స్వేదనాళములు, చెమట ఎక్కువగా ఉత్పత్తి అవటం వల్ల మొదలయి ఆ నాళములకు అడ్డుపడి, రోగ కారక క్రిములు చేరి బాగా పెరిగే అవకాశము లేర్పడటం వలననే. మందులు వాడటం ఈ రోగమునకు కారణములైన క్రిములనుబట్టి నిర్ణయించాలి. అన్ని వేళలా పెన్సిలిన్ కే వయమయే క్రిములే కారణాలు అయి వుండవు

జె ఎస్ ఎగ చిరికూరపాడు

గుండె జబ్బు లక్షణాలు ఏమిటి? ఇ.సి.జి. పరీక్ష చేయుంచుకోకుండా గుండెజబ్బు నిర్ణయించవచ్చునా?

ఏమైనా మనస్సుకి అశాంతి కలిగించె విషయాలు మనిషిని పీడిస్తున్న సమయాలు గుండెల్లో కంటే నొప్పి, ఆయాసం, స్పృహ కోల్పోవటం, ఒళ్లంతా చెమటలు పోయటం, చేతులు పిక్కు పొడుస్తున్నట్లుండటం హార్ట్ ఎటాక్ అనే రోగం అంటే మీరు ఉదహరించిన గుండె జబ్బు లక్షణాలు.

అన్ని చోట్లా ఈ విలువైన ఇ. సి. జి. యంత్రం వుండటం ప్రస్తుతం జరగనిపని కాబట్టి వైద్యులు కేవలం రోగిని పరీక్షించి మాత్రమె దీని సహాయం లేకుండానే ఈ రోగాలని కనుగొనటం చికిత్స చేయుటం మన దేశంలో నాటికి 80 శాతం జరుగుతున్నదే.

ఎస్ కె - కర్నూలు


నా వయస్సు 19 సం. లు. నాకు 5 సంవత్సరములుగా గొంతు బొంగురు పోతున్నది. రాను, రాను మరీ ఎక్కువగుచున్నది. ఏదైనా ప్రయాణము చేసినప్పుడు గాని, బాగా అలసి పోయినపుడు గాని విపరీతముగా బొంగురు పోతున్నది. ఇలా అవటానికి కారణమేమిటి? దీనికి నివారణఏమిటి?

మనం మాట్లాడెటందుకు గొంతు అనబడే భాగంలో వొకల్ కార్డ్స్ అనేవి చాలా అవసరం. ఈ వొకల్ కార్డ్స్ వాచినప్పుడు లేక ఎక్కువగా రాపిడి చెంది, పుండు పడినప్పుడు గొంతు బొంగురు పోవటం జరుగుతుంది. నిరంతరంగా గొంతు బొంగు రు పోవటం ఈ వొకల్ కార్డ్స్ నిరంతరంగా దెబ్బ తిన్నాయనే విషయాన్ని తెలియచేస్తున్నది. ఇ. ఎన్ టి. వైద్యులు ప్రత్యేక సాధనాలతో వీటిని పరిశీలించి, వాటికి తగిన నివారణోపాయం చెప్పగలరు.

—డా॥ కె. వెంకటేశ్వరరావు

ఇంటింటి పుల్లకూర

యండమూరి వీరేంద్రనాథ్



బ్లాంకెట్ కొద్దిగా తొలిగించి, ఒక కన్ను తెరిచి చూసింది సుమిత్ర. రావ్ లేచి, మంచంమీద దుప్పటి సరిగ్గా సర్దటం బెడ్‌లైట్ కాంతిలో కనిపిస్తూంది.

అంటే నాలుగన్నరయిందన్నమాట

డిసెంబర్ వచ్చేకి బ్లాంకెట్‌లోంచి శరీరం వణుకుతూంది డిసెంబరయినా ఏప్రిలయినా రావు నాలుగున్నరకే లేస్తాడు.

సుమిత్ర మళ్ళీ బ్లాంకెట్ కప్పుకుంది.

ఆమె లేచేసరికి ఆరున్నర అవుతుంది.

అప్పటికి అతను మార్నింగ్ వాక్‌కి వెళ్ళి రావటం, షేవ్ చేసుకోవటం, స్నానం చెయ్యటం కూడా అయిపోతుంది ఆ తర్వాత అతడు టైప్ మిషన్ ముందు కూర్చొని ప్రైవేట్‌గా చేస్తున్న జాబ్ వర్క్ మొదలుపెడ్తాడు. లాయర్ల తాలూకు పేపర్లు టైప్ చేసినందుకు అతడికి నెలకో రెండొందలదాకా వస్తుంది.

తొమ్మిదింటికి అతడు సైకిల్ మీద పిల్లలిద్దర్నీ ముందూ వెనకా ఎక్కించుకొని స్కూల్లో దింపివస్తాడు.

ఎన్నో సంవత్సరాలనుంచీ జరుగుతున్న కార్యక్రమం ఇది

పెళ్ళయిన కొత్తలో భర్తమీద గౌరవంకొద్దీ తనూ లేవటానికి ప్రయత్నించింది. కుదర్లేదు. తరువాత ఆర్నెల్లకి భర్తమీద కమేండ్ వచ్చి తనతోపాటూ ఆరున్నరవరకూ 'ఉంచుకోవటానికి' ప్రయత్నించింది అదీ కుదరలేదు

అలాగే ఎనిమిదేళ్ళు గడిచిపోయినయ్.

రావ్‌దంతా టైమ్ ప్రకారం నడవటం. జీవితంపట్ల సిన్సియారిటీ స్ఫుటంగా కనిపిస్తూ వుంటుంది అతడి ప్రతి పనిలో.

అదే నచ్చదు సుమిత్రకి.

రావ్‌తో కాపురం ప్రారంభించి ఎనిమిదేళ్ళు కావొస్తున్నా పూర్తిగా ఎడ్జస్ట్ కాలేకపోయింది సుమిత్ర అయితే దానిక్కారణం అవతలివాళ్ళదే అని ఇద్దరి అభిప్రాయం

మంచి రొమాంటిక్ మూడ్‌లో లేచి మంచం దిగుతాడు.

"ఏమైంది" అడుగుతుంది

"ఆ మూల చూడు గోడకి బూజు" అంటాడు. లాగితందామన్నంత కోపం వస్తుంది దాన్ని అణిచిపెట్టుకొని "రేపొద్దున్న తీయొచ్చుగా" అంటుంది.

"అసలివ్వాళ మధ్యాహ్నమే దాన్ని గమనించి నువ్వు తీయాల్సింది. అవును సుమిత్రా – నువ్వు పగలంతా, నేను ఆఫీసు కెళ్ళిపోయిన తర్వాత ఏం చేస్తావు ?" స్టూలు మూలకి లాగుతూ, పాతచీపురు బూజు దులపటానికి పట్టుకొని అతడు అడిగేడు

"పక్కింటి రుక్మిణి దగ్గిర కూర్చుంటాను' అంది వళ్ళు మండి.

* * *

అదే టైమ్‌కి పక్కింట్లో "ఏమండీ – లేవండీ" అంది రుక్మిణి మొగుణ్ణి కుదుపుతూ. నారాయణ్ 'ఊ' అంటూ మూలిగి ఇట్నుంచి అటు తిరిగి పడుకొన్నాడు.

"హిందీలో వార్తలు కూడా అయిపోవస్తున్నాయి లేవండీ" దుప్పటి లాగుతూ అంది అతడు చప్పున ఆమెని లోపలికి లాక్కున్నాడు రెండు నిముషాల తర్వాత ఆమె అతికష్టంమీద బైటపడి "స్నానంచేసి ఏం లాభం – తలంతా మళ్ళీ దువ్వుకోవాలి ఖర్మ" అంటూ వంటింట్లోకి వెళ్ళింది.

తరువాత అరగంటకి నారాయణ్ లేచేడు "ఒరేయ్ లేవరా" అంటూ బాబిగాణ్ణి లేపేడు

తండ్రీకొడుకులిద్దరూ బ్రెష్‌లు నోట్లో పెట్టుకొని పెరట్లోకి వచ్చేరు

రుక్మిణి "వేణ్ణీళ్ళు పెట్టనా" అంది

నారాయణ్ భారంగా మూలిగి, "ఊ" అన్నాడు. ఆమె లోపలికి వెళ్ళింది అరగంటసేపు తోమీ తోమీ – కొడుకుతో తోమించి, లోపలికి వచ్చేడు. ఈలోగా రుక్మిణి వేణ్ణీళ్ళు పెట్టింది

"ఈరోజేం కూర డియర్" అంటూ వంటింట్లోకి ప్రవేశించి, మూకుడులోవున్న దొండకాయవేపుడు ముక్కలు ఒకొక్కటే తీసి నోట్లో వేసుకోసాగేడు రుక్మిణి తల కొట్టుకొని "అబ్బా – మళ్ళీ ఇక్కడ చేరేరూ – నీళ్ళు చల్లారిపోతున్నాయి అక్కడ. వెళ్ళండీ" అని బలవంతంగా బైటకి తోసింది

బాబిగాణ్ణి స్కూలుకి తీసుకెళ్ళటం నారాయణ్‌కి ప్రతి రోజూ ప్రాబ్లమే వాణ్ణి దించి

వచ్చేక వంటింట్లో చేరేడు మళ్ళీ "చార్లో తాలింపు పెట్టటం నీకు రాదోయ్" అంటూ.

"నాకొచ్చుగానీ, మీరు బైటకి వెళ్ళండి" అంది

దాన్ని వినిపించుకోకుండా పోపుల డబ్బా తీసుకొని ఎండుమిరపకాయలు గిల్లి ప్లేట్లో వేయసాగేడు. రుక్మిణి పొయ్యిమీద మూకుడు పెట్టి నూనె కాగిందా లేదా అని చూస్తూంది.

పెరట్లో కొచ్చిన సుమిత్ర కిటికీలోంచి వీళ్ళిద్దర్నీ చూస్తూంది.

* * *

'సుమీ' అంటూ లోపలికి వచ్చేడు రావు "చూడు నీకు ఏం ప్రజంటేషన్ తెచ్చానో."

"ఏమిటి" బైటకొచ్చి చూసింది. ఆమె కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవయ్యేయి రావు నవ్వుతూ చూస్తున్నాడు.

"స్కూటర్ ?" అంది

నవ్వుతూ తలూపేడు ఆమె కళ్ళని నమ్మలేక "కొన్నారా" అంది

"మరి ?"

"ఓ డియర్" అంటూ గాలిలా దగ్గరకి వెళ్ళి అతడి మెడచుట్టూ చేతులువేసి ముద్దు పెట్టుకొంది అతను కదలకుండా అలానే నిలబడి, "సుమిత్రా — ఒక్క మాట జవాబు చెప్పు ఇదంతా నామీద ప్రేమా — స్కూటర్‌మీదా ?" అని అడిగేడు

ఆమె చప్పున చేతులు తీసేసి కొరకొరా చూస్తూ "యూ ఆరెన్ ఇడియెట్" అంది కోపంగా

అయితే ఆ కోపం రాత్రి తొమ్మిదయ్యేసరికి తగ్గిపోయింది. నెమ్మదిగా అతడి దగ్గిర జేరి, 'సెకెండ్ షోకి వెళ్దామా' అంది లాలనగా.

ఆ రోజే కొత్తగా కొన్న స్కూటర్‌మీద ఎక్కాలని — భర్తతో కల్సి సినిమా చూడాలని ఆమె మనసునిండా కోర్కె నిండుకొంది. అయితే దాన్ని అతడు గుర్తించలేదు. టైప్‌మిషన్ ముందు కూర్చున్నవాడల్లా తలెత్తి నిదానంగా ఆమెవైపు చూసేడు

"ఈ పేపర్లు టైప్ చెయ్యటం రాత్రికి పూర్తవ్వాలి. లేకపోతే లాయరుగారు జాబ్‌వర్క్ తాలూకు డబ్బు ఇవ్వరు" అన్నాడు

"డబ్బు — డబ్బు — డబ్బు" అంది విసుగ్గా "ఎప్పుడూ డబ్బేనా —"

"మరి ఆ డబ్బే లేకపోతే ఈరోజు స్కూటర్ ఎలా వచ్చేది ?" అని లేచి, ఆమె దగ్గిరికి వచ్చి అన్నాడు, "చూడు సుమీ — కలల్లో బ్రతకటం వేరు కలల్ని నిజం చేసుకోవటానికి ప్రయత్నించటం వేరు మనం రెండోవర్గానికి చెందాలని నేను కోరుకొంటున్నాను"

"భార్యతో సినిమాకి వెళ్ళటంలో తప్పేం వుంది ?"

"ఈ అర్ధరాత్రిపూట నిద్ర మానుకొని సెకెండ్‌షోకి వెళ్ళకపోతేనేం ? దీనివల్ల ఈరోజు పని నష్టం రేపు ఆఫీసులో పని కష్టం"

ఆమె అతనివైపు ఉక్రోషంగా చూసి అన్నది, "నీ అంత క్యాలిక్యులేటెడ్‌గా బ్రతికేవాడితో ఏ ఆడదీ కాపురం చెయ్యలేదు రావ్ నిజం" అంతలో ఆమెకి రోడ్డుమీద నారాయణ్ దంపతులు కనపడ్డారు "అదిగో, ఆ రుక్మిణిని చూడు ఎంతదృష్టవంతురాలో మొగుడూ పెళ్ళాం అంటే అలావుండాలి ఆ నారాయణ్ వంటింట్లో భార్యకి సాయం చేస్తాడు. పిల్లలకి దగ్గిరుండి స్నానం చేయిస్తాడు అతణ్ణి చూసి బుద్ధి తెచ్చుకో దేనికైనా పెట్టిపుట్టాలి హూ—" అని విసవిసా లోపలికి వెళ్ళిపోయింది, "ఆ రుక్మిణి అదృష్టం ఎవరికీ రాదు" అనుకొంటూ.

* * *

ఆ మరుసటిరోజు రుక్మిణి సుమిత్ర దగ్గిరకి వచ్చింది ఓ గ్లాసుడు పంచదారుంటే ఇమ్మని

"ఎవరో వచ్చినట్టున్నారు" అడిగింది సుమిత్ర

"అవును వదినగారూ! మా క్లాస్‌మేట్సు ఇక్కడో స్నేహితురాలి పెళ్ళంటే వచ్చారు" అని తమింటివైపు చూసింది

ఆమె మొహం వాడిపోయింది కొద్దిగా వాళ్ళ మధ్య ఒక కుర్చీలో నారాయణ్ కూర్చొని కబుర్లు చెబుతున్నాడు వళ్ళో కొడుకు కూర్చొని వున్నాడు నారాయణ్ వంటిమీద చొక్కా, బనీనూ లేవు

"ఈయనకి బుద్ధిరాదు వదినగారూ! అన్నీ ఆడంగిచేష్టలే—" అని గ్లాసు తీసుకొంటూ అంది — "మీఆయన్ని చూస్తే ముచ్చటేస్తూంది అన్నీ టైమ్ ప్రకారం చేస్తారు స్కూటర్ కూడా కొన్నారుకదా మొగాడంటే అలావుండాలి వదినగారూ మా ఆయనా వున్నాడెందుకు - వంటింట్లో చేరి కబుర్లు చెప్పమంటే మాత్రం తయారు మహాబద్ధకస్తుడు. అర్ధరాత్రిపూట హఠాత్తుగా మూడ్ వస్తే సినిమా అంటారు ప్రొద్దున్న తొమ్మిదింటి వరకూ లేవరు ఈయన్తో వేగలేక ఛస్తున్నాను వదినగారూ! మీ అదృష్టం ఎవరికీ రాదనుకోండి—" ఆమె చెప్పుకుపోతూంది

సుమిత్ర తెల్లబోయి చూస్తూనేవుంది

సినిమా విశేషాలు -జి. వి. జి.

మండే గుండెల్లో వెచ్చని హృదయాలు

రాణి (మాధవి) వర్షంలో తడుస్తూ మెల్లగా వస్తోంది. ఒక చెట్టు కింద బాగా తడిసి ముద్దయిపోయి నిలుచొన్న మోహన్ (చంద్రమోహన్)ను చూడగానే ఆమె ముఖం విప్పారింది. పరుగున అతని దగ్గరికి వెళ్లింది.

"మొన్న నీకోసం మీ ఇంటికి ఫోన్ చేశాను."

"మొన్న నీకోసం ఇక్కడే ఎదురుచూశాను."

"నిన్నా ఫోన్ చేశాను."

"నిన్నా ఇక్కడే వున్నాను."

"ఇప్పుడూ ఫోన్ చేసే వస్తున్నాను."

"ఇప్పుడూ ఇక్కడే వున్నాను."

"ఇలా వర్షంలో తడుస్తూనా?" అంటూ రాణి తన పైటతో మోహన్ తల తుడుస్తూండగా అతను "నిన్ను చూడకుండా వుండలేకపోయాను, రాణీ! అందుకే రోజూ అయిదింటికొచ్చేసి, ఇక్కడే నీకోసం ఎదురుచూస్తూ నిలబడుతున్నాను. నువ్వొస్తావన్న ఆశ ... నిన్ను చూడాలన్న తపన," అన్నాడు.

"అయ్యో! నిన్ను కలవాలన్న ఆశతో, కళ్ళారా చూసుకోవాలన్న కోర్కతో రోజూ మీ ఇంటికి ఫోన్ చేస్తున్నాను, మోహన్ ... మీ అన్నయ్య నిన్ను రానివ్వడం లేదేమోనని భయపడ్డాను."

"మా అన్నయ్యే కాదు, రాణీ! ఆ దేవుడు కూడా మనల్ని దూరంచేసే ధైర్యం చెయ్యడు; చెయ్యలేడు," అంటూ మోహన్ చేతులు చాపగా- అతని చేతుల్లో గువ్వపిట్టలా ఒదిగిపోయింది రాణి.

కెమెరా వివాలున పక్కకు తిరిగేసరికి కొద్దిదూరంలో ఆగివున్న కార్లోంచి ఆ దృశ్యాన్ని చూసిన కల్యాణ్ (శోభన్‌బాబు) ఆగ్రహంతో ఆక్సిలేటర్‌ను కాలితో నొక్కాడు.

ఇంకా — కృష్ణ, జయప్రద, జయసుధ ప్రధాన భూమికలు నిర్వహించే సురేష్ మూవీస్ "మండే గుండెలు" వర్ణ చిత్రాన్ని కె. బాపయ్య దర్శకత్వంలో డి. రామానాయుడు నిర్మించారు.

శంఖుతీర్థం'లో వానకు [illegible]

వందన (జయప్రద)ను తానెప్పుడో తీసిన ఫోటోను తీసుకొచ్చాడు చక్రధరం (కృష్ణ).

"మీరా, బావా! కూర్చోండి. ఎంతసేపైంది వచ్చి?"

"ఇప్పుడేగాని, ఈ అమ్మాయెవరో చూడు!"

"ఎప్పుడు తీశారు?" అంది వందన సిగ్గుపడుతూ.

"ఆ రోజు ఏదో వెలుతురు పడిందన్నావు. గుర్తుందా?" అని చక్రధరం అంటూండగా రుక్మిణి (సూర్యకాంతం) గుండ్రాయిలా గున గున నడుచుకుంటూ వచ్చి కోపంతో "ఏమిటిది? ఇదా నువ్వు చేసే డాక్టరుద్యోగం? గాడిద్దులా అది కనిపిస్తుంటే, లేనిపోని నీర్సాలంటూ ఫోటోలు తీస్తూ కులుకుతూ కూర్చుంటావా? ఇదేనా రోగానికి మందు? ఇంకా మమ్మల్ని మసి పూసి మారేడుకాయ చేద్దామనుకుంటున్నావా? రంకు బొంకు ఎంత కాలం దాగుతాయ్?" అంటూ ఫోటో లాక్కొని, వందనతో "చేసిన నిర్వాకం చాలుగాని ఎక్కవే. బండెక్కు!" అంది.

చక్రధరానికి కోపం ఆగింది కాదు. "అత్తయ్యా!" అన్నాడు.

"చాల్లే ఊరుకో. అత్తయ్యట అత్తయ్య. ఇంకా ఏ ముఖం పెట్టుకొని అలా పిలుస్తావ్?... ఏమే! అలా గుడ్లు మిటకరించి చూస్తూ నిలబడతావేం? పద. ఏ పూట కా పూట నీకూ, నీ బాబుకూ పళ్ళూ పాలూ పంపటానికి మేమేం నౌకర్లమనుకున్నావా?" అంటూ జుట్టు పట్టుకుంది.

వందన విదిలించుకుంటూ తీక్షణంగా "పిన్నీ! ఇన్నాళ్ళూ నువ్వేమన్నా పడ్డాను. ఇక సహించలేను. నువ్వు నాన్నకి — నాకు పళ్ళు పంపిస్తున్నావా? ఎప్పుడో నాకు జ్వరమొచ్చినప్పుడు ఒక రోజు కాసిని పాలు పంపించావ్. ఆ తర్వాత మా అతీ గతీ అసలు పట్టించుకున్నావా? అసలిన్నాళ్ళూ ఏం తిని బ్రతుకుతున్నామో ఆలోచించావా? పిన్నీ! ఎందుకు ఊరికే బుకాయిస్తావ్? ఈ వారంనుంచి నాన్న, నేను ఈ ఆశ్రమంలో పళ్ళు తినే బ్రతికాం. ఎవరికున్నా లేకపోయినా — ఈ నోరు లేని చెట్లకు మామీద దయ ఉంది. అదే చాలు. నా ఆరోగ్యం సంగతి ఎలా ఉన్నా — ఇక మీ ఇంటికి రాను. రాలేను," అంటూ లోపలికెళ్లిపోయింది ఏడుస్తూ.

వందన ధోరణికి చక్రధరం విస్తుపోతూండగా రుక్మిణి "అమ్మో, అమ్మో! అంతకు తెగించావటే! ఇంతకు ఎంత అనుభవిస్తావో నేను చూస్తాను. నీ పొగరణచకపోతే నేను కేశవయ్యగారి కోడల్నే కాను," అంటూ వడివడిగా వెళ్లి బండెక్కింది.

అరికెపూడి కౌసల్యాదేవి కథ ఆధారంగా విజయనిర్మల స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో శ్రీమతి మిద్దె జగన్నాధరావు సమర్పించే ఎస్. వి. ఎస్. ఫిలిమ్స్ "శంఖుతీర్థం" వర్ణ చిత్రానికి ఎం. జీవన్‌కుమార్ నిర్మాత. అప్పలాచార్య రచనకర్త. చక్రవర్తి సంగీత దర్శకుడు. ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రాహకుడు. చంద్రకుమార్, విజయకుమార్, వెంకటరమణ కుమార్‌లు సహనిర్మాతలు.



'మండే గుండెలు'లో శోభన్, జయసుధ



'అమెరికా రాముడు'లో కె. ఆర్. విజయ

ముత్తయిదువ కథ - కమామిషు

"ఎలా సంపాదించాడోగాని ఆ ఊళ్ళో భూషణం పేరుపొందిన ఆస్తిపరుడు. పైకి మాత్రం చాలా పెద్దమనిషి. అతనికి యిద్దరు కూతుళ్ళు. సుధను మంచి చీర కట్టుకోనివ్వడు; పువ్వులు పెట్టుకోనివ్వడు. విజయను మాత్రం కాలేజీలో చదివిస్తూ, ఆమె ఆడిందే ఆటగా – పాడిందే పాటగా గారాబంగా చూసుకుంటూ వుంటాడు. ఎందుకీ పక్షపాతం? ఒకనాడు కూతుళ్ళిద్దరూ నిలదీసి అడిగితే – సుధ వితంతువనీ, చిన్ననాడే వివాహమై పసుపు కుంకుమలకు దూరమైందనీ తేలిపోయింది. ఆ విఘాతాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడిన సుధను రవి అనే యువకుడు కాపాడి, డాక్టర్ ఆనంద్ దగ్గరికి తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేయించాడు. రవి, సుధల హృదయాల్లో ప్రేమ అంకురించింది రవి అన్న సత్యంతో సుధ సోదరి విజయకు విచిత్ర పరిస్థితుల్లో వివాహం జరిగిపోయింది అంతకుముందు ఆమె డాక్టర్ ఆనంద్‌కు మనసిచ్చింది అంచేత, సత్యం విజయల దాంపత్యం భగ్నమైపోయింది లోకంకోసం భార్యాభర్తలుగా నటించడానికి విజయ అత్తవారింటికి వెళ్ళింది ఆక్కడ రవి తనకు సుధతో వివాహం జరగడానికి పరిస్థితులు అనుకూలించనందుకు విజయ ఎదుట బాధపడుతూండగా హఠాత్తుగా వచ్చిన సత్యం శంకించి, తన భార్యకూ–తమ్ముడికీ అక్రమసంబంధం అంటగట్టాడు విజయ అవమానంతో పుట్టింటికి వెళ్ళిపోయింది రవి ఎంత చెప్పినా వినిపించుకోకుండా అతన్ని ఇంట్లోంచి వెళ్ళగొట్టాడు సత్యం

విజయ ఇంటికొచ్చి, రవితో వెళ్ళిపోయి పెళ్ళాడి సుఖంగా వుండమని సుధకు చెప్తున్నప్పుడు వాళ్ళ తండ్రి భూషణం వచ్చి విజయను మందలించి, సుధను కొట్టబోతూండగా ఒక ఈల వినిపించింది! ఈ ఈల మొదట్నించీ సుధపై భూషణం చెయ్యెత్తబోయినప్పుడల్లా వినిపిస్తూంటుంది అది రౌడీ భద్రం ఈల అక్కడ్నించి కథ విచిత్రమైన మలుపులు తిరుగుతుంది," అని డైరెక్టర్ ఎ. సి త్రిలోక్ చందర్ వివరిస్తూ, "భద్రం ఎవరు? ఈ కథకూ అతనికీ ఏం సంబంధం? భూషణం గురించి అతనికి తెలిసిన పరమరహస్యం ఏమిటి? ఆయన



త్రిమూర్తి ప్రొడక్షన్స్ చిత్రంలో కృష్ణ, శ్రీదేవి

సుధను కొట్టబోయేటప్పుడే అతనెందుకు ఈలవేసి పిలుస్తున్నాడు? సత్యం కాపురం కుదుటపడుతుందా? అసలు సుధ వితంతువేనా? ఆమెకు రవితో వివాహం జరుగుతుందా? ఇలా అడుగడుగునా కుతూహలం కలిగించే ఎన్నో సన్నివేశాలున్నాయి ఈ చిత్రంలో," అన్నారు. ప్రసన్నలక్ష్మి వారి "ముత్తయిదువ" వర్ణ చిత్రాన్ని జి వెంకటరత్నం నిర్మించారు.

మహిళా గ్రూప్ నెం. 2

(స్త్రీలకు మాత్రమే)

పూర్తికావచ్చింది. మొదటి డ్రా: 8-10-79.

చేయవలసింది రూ.**150**/- మాత్రమే. అది **7** వాయిదాలలో కూడా
ప్పటికే **30,000** మంది మహిళలు ఈ మా ప్రత్యేక
థకాలలో చేరియున్నారు.

కువలసింది అతితక్కువ.
న మొత్తానికి బ్యాంకు
ు బ్యాంకురాఖపత్రాల ద్వారా)
ులయినా... పథకం అనంతరం

కొనే మొత్తంలో
ునహాయింపులు లేవు.

డల మీ పొదుపు సొమ్ముకు
రూ.**40**/- చేర్చి ఇవ్వబడుతుంది

కి, రాకపోయినా మీ పొదుపు
భద్రతతో మీరు తిరిగి పొందుతారు

పథకం అనంతరం వరకూ
లర్ డ్రాలే గాక మీ బహుమతులు
,000/25,000/ గాక
బహుమతులలో
ంు

ె తన సభ్యత్వాన్ని మధ్యలో
విధమైన నష్టము లేదు.
్ర చేసిన మొత్తం తిరిగి
ంది.

ఇంతకుముందు పూర్తయిన మా మొదటి
మహిళా గ్రూప్ పథకంలో సభ్యత్వము లభించక
వేలాది మంది నిరుత్సాహపడ్డారు. అందుకే
ఆలస్యం చేయవద్దు. ఈ క్రింద నివ్వబడిన
మా శాఖలలో మీరు సభ్యురాలిగా/మా ప్రతినిధిగా
చేరవచ్చు, లేదా మీ మొదటి నెల వాయిదా రూ **25**/-
లేక మొత్తం రూ.**150**/- యమ్.వో/బ్యాంక్ డ్రాఫ్ట్/
పి.వో ల ద్వారా పంపండి.

గోదావరి సేవింగ్ సిండికేట్

H O:
రాజమండ్రి-533101
PHONES
OFF 3383
RESI 5090

శాఖలు.- ● గాంధీనగర్, విజయవాడ-3 ఫోన్ 62248 ● పొదర్తి బిల్డింగ్స్, మెయిన్‌రోడ్, గుంటూరు ఫోన్ 24166 ● నీలకంఠం నరసింహులు క్లాత్ షాప్ ఎదురుగా, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ ఫోన్ 46172 ● నెహ్రూరోడ్, కర్నూలు ● ఎల్లమ్మగుట్ట, నిజామాబాద్. ఫోన్ 1526 ● కస్బాబజార్, ఖమ్మం ● స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ రోడ్, మహబూబ్ నగర్ ● శాస్త్రిరోడ్, కరీంనగర్ ● బస్ స్టాండ్ వద్ద, నిర్మల్ ● బోస్‌రోడ్, కామారెడ్డి ● మెయిన్ రోడ్, బాన్సువాడ ● 5/325, మునిరావు స్ట్రీట్, కడప ● 14/77/A-DCMS రోడ్, కమలానగర్, అనంతపూర్ ● 10/3/105C-శేషా ఫిరాన్ వీధి, చిత్తూరు ● మెయిన్ రోడ్, జంక్షన్, సూర్యాపేట (నల్గొండ జిల్లా) ● మునిసిపల్ ఆఫీసు రోడ్, రేపల్లె (గుంటూరు జిల్లా) ● వాసవీ టెంట్ హౌస్, కొత్తపట్నం రోడ్, ఒంగోలు. ● కె.వి. చలపతిరావు, మెయిన్‌రోడ్, కొత్తగూడెం ● రెడ్డి, మిట్టపాలెం వీధి, గూడూరు (నెల్లూరు జిల్లా) ● నుగ్గు నాగిశెట్టి, మార్కెట్ వీధి, టి.బి. రోడ్, ఆళ్ళగడ్డ (కర్నూలు జిల్లా) ● యాల్ శికో, పవర్‌పేట, ఏలూరు ● బ్రహ్మారావు బిల్డింగ్స్, మెయిన్ రోడ్, గుడివాడ ● దుర్గామహల్ ఎదుట, బైరుమల్ వీధి, నంద్యాల ● మిడుతూరు ● డా॥ ఆర్ కృష్ణయ్య, నాయుడుపేట ● శ్రీ శేషయ్య, ఆత్మకూరు

DESIGNERS

"ముద్దు-ముచ్చట"లో
మోతాదు మీరితే మొ:టికే మోసం

తన అల్లుడు రాజారావు (గిరిబాబు), ఒక బజారుదాన్ని ఇంటికి తీసుకొచ్చాడని తెలిసి శాంతమ్మ (నిర్మల) అగ్గి అయిపోయింది. "ఊరుకున్నకొద్దీ మితిమీరిపోతున్నాడు. ఇవ్వాళ అటో ఇటో తేల్చేస్తాను," అంటూ గదిలోకి వెళ్లింది శాంతమ్మ — తన కూతురు జానకి (కవిత) వద్దని చెప్పినా వినకుండా

"ఏం, బయటికొచ్చావ్? పన్లో ఉన్నాం. లోపలికెళ్లు," అన్నాడు రాజారావు తూలుతూ

"ఏమిటయ్యా ఆ పని? తాగి తందనాలాడి

సినిమా

ఇంటి గౌరవాన్ని బుగ్గిపాలు చేయడమా? ఓ బజారుదాన్ని ఇంటికి తీసుకొచ్చి, ఈ ఇంటి పరువుప్రతిష్ఠలు మంటగలపడమా? ఇవేనయ్యా రాచకార్యాలు?"

"ముందు లోపలికెడ్తావా — లేదా?"

"వెళ్లనయ్యా! ముందు దాన్ని బయటకు పంపు."

"దాన్ని పొమ్మనడానికి నువ్వెవరివి? ఇది నా ఇల్లు — నా ఇష్టం. ఉండలేకపోతే నువ్వే బయటకెళ్లు. నీ కొడుకులున్నంతకాలం నా సుఖానికి, సంతోషానికి అడ్డుపడ్డారు వాళ్ళ పీడ విరగడైందనుకుంటే, నువ్వు తయారయ్యావా? పో — బయటకు!"

"రాతి ముక్కవి — నిన్ను నమ్ముకుని జాతి రత్నాలలాంటి నా బిడ్డల్ని దూరం చేసుకున్నాను. అది నా ఖర్మ. నా దౌర్భాగ్యం. ఇప్పుడేమొహం పెట్టుకొని వాళ్ళ దగ్గరికెళ్లను?" అని ఏడుస్తూ పోబోతే, "అమ్మా!" అంటూ కూతురు జానకి గాభరాతో వచ్చింది

వెంటనే రాజారావు "జానకీ! గడపదాటితే మళ్ళీ ఈ గడప తొక్కలేవు. జాగ్రత్త! పోవాలనుకుంటే, ఆ తాళి తెంపి అక్కడ పడేసి మరీ వెళ్లు," అని అరిచాడు.

శాంతమ్మ డగ్గుత్తికతో "అమ్మా, జానకీ! వద్దమ్మా — నువ్వు నాతో రావద్దు, తల్లీ! నిన్ను అగ్నిగుండంలోకి తోసి మరీ వెళ్తున్నానమ్మా నా తప్పు క్షమించు, తల్లీ! అల్లుడెప్పటికైనా పరాయి బిడ్డని తెలుసుకోలేక — నా కొడుకుల కంటే ఎక్కువని భ్రమించాను. నా బిడ్డల్ని ఇంట్లోంచి గెంటేశాను ఆ పాపానికి నాకీ శిక్ష చాలదమ్మా నేను కుళ్ళి కుళ్ళి చావాలి. చావాలమ్మా!" అని విలపిస్తూ అక్కడ్నుంచి బయలుదేరింది.

కె వాసు దర్శకత్వంలో వై శ్రీదేవి నిర్మించిన మాధవీ చిత్రవారి "ముద్దు—ముచ్చట" చిత్రాన్ని సెప్టెంబర్ నెలాఖరుకు విడుదలచేయదల్చి నట్లు తెలియజేశారు ఈ చిత్ర కథకుడు గిరిబాబు.



'దేవుడు మామయ్య'లో వాణిశ్రీ, శ్రీధర్

సీత – రాము

దాసరి నారాయణరావు తొలి క్లాప్, నాగరత్నమ్మ కెమెరా స్విచ్ ఆన్‌తో బోయిన సుబ్బారావు దర్శకత్వంలో జి. డి ప్రసాదరావు, పి. శశిభూషణ్ నిర్మించే శ్రీ సారథి స్టూడియోస్ వారి 13 వ చిత్రం "సీత–రాము"కు ఆగస్టు 29 ఉదయం ప్రారంభోత్సవం జరిగింది. సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 25 వరకు జరిగే రెండవ షెడ్యూల్‌తో చిత్రీకరణ పూర్తవుతుంది. పరుచూరి వచనకర్త సత్యం స్వరకల్పనలో సి. నారాయణరెడ్డి, కొసరాజు, వేటూరి సుందర రామమూర్తి, దాసం గోపాలకృష్ణ గీతాలు రాశారు దేవరాజ్ ఛాయాగ్రాహకుడు తారాగణం: శంకర్‌నాగ్, శ్రీధర్, నూతన్‌ప్రసాద్, గిరిబాబు, ప్రభాకరరెడ్డి, రాజనాల, గోకిన రామారావు, జయసుధ, జయమాలిని



'రౌడీ రాజా''

కృష్ణ హీరోగా విజయనిర్మల దర్శకత్వంలో ప్రారంభించే రోహిణీ ఆర్ట్ పిక్చర్స్ చిత్రానికి పై పేరు పెట్టినట్లు రచయిత మహారథి పుత్రుడు నిర్మాత టి. ఎస్. కిశోర్ తెలియజేశారు.

విజయనిర్మల దర్శకత్వంలో మరో చిత్రం

కృష్ణ హీరోగా ఎం. ఎ. అజీజ్ సమర్పణలో నలుగురు డాక్టర్లు ఎ. వి. కె. రెడ్డి, టి. వి. ఎం. రెడ్డి, ఎస్. డి. అహ్మద్, సి. గణేశన్ నిర్మించే సరోజినీ ఆర్ట్స్ ''కిలాడి కృష్ణ'' వన్నెల చిత్రంలో చంద్రమోహన్, జగ్గయ్య, ప్రభాకరరెడ్డి ముఖ్య భూమికలు నిర్వహిస్తారు. ''అమ్మ. పోయిందని ఏడవకు చిన్నమ్మా'' అనే 'సాహితి' రచించిన గీతం ఆగస్టు 17న విజయోద్యానవనంలో ధ్వనిముద్రిక చేయబడింది. తెరవెనుక : మోదుకూరి జాన్సన్, రమేష్‌నాయుడు, ఎస్. ఎస్. లాల్, కొండపనేని రామలింగేశ్వరరావు, ఆదుర్తి హరినాథ్, పద్మనాభం, ఎస్. శేషు, ఎస్. రవికుమార్, ఎస్ రఘునాథ్.

భువనేశ్వరి గురించి తర్జనభర్జన

''ఏరా! ప్రశ్నార్థకంగా నిలచిన ఆడదాన్ని అక్కడొదిలి, నన్నిక్కడికి తీసుకొచ్చావెందుకు?'' అడిగాడు గోపీ.

''ఆ సమస్యకు పరిష్కారంకోసం,'' అన్నాడు నాగరాజా.

''ఈలోకపు న్యాయంగా చూసినా, దైవమిచ్చే తీర్పుగా చూసినా—నువ్వామెను పెళ్ళి చేసుకోవడమే పరిష్కారం.''

''లేదు; నేనామెను పెళ్ళి చేసుకోలేను. రాణినే పెళ్ళి చేసుకోవాలి.''

''అయితే, నన్నడగడమెందుకు? ఆ నిజం భువనకు చెప్పేసేయ్.''

''సరేలే. ఆమె తల్లి కావడానికి కారణం నేనేనని ఆమె నిరూపించగలదా?''

''అంతవరకూ వస్తే, రక్తపరీక్షలో అది కూడా నిరూపించగలదు.''

''వాళ్ళమ్మగారికి డబ్బిచ్చి, 'తల్లీ, నీ పిల్లని పట్టుకెటయినా పో' అని చేతులెత్తి దణ్ణం పెడితే...?''

''పాపంచేసి హుండీలో డబ్బేసి దణ్ణంపెడితే ఊరుకునేది భగవంతుడేగాని, కన్నతల్లి కాదురా! ఏ తల్లీ డబ్బుకోసం బిడ్డ జీవితాన్ని అన్యాయం చేయదురా!''

''ఇదేం గోల? ఇద్దరూ ఇష్టపడి కాసేపు ఆనందం పంచుకున్నంతమాత్రాన బతుకంతా దాని బరువును భుజానేసుకు తిరగాలా? చట్టానికీ, కోర్టుకీ అసలు మతిలేనట్లుంది. గోపీ! నా భవిష్యత్తుకు బంగారు తలుపులు తెరుచుకునే సమయంలో ఎవరడ్డు వచ్చినా నేను సహించను. అవసరమైతే వాళ్ళను నాశనంచేస్తాను కూడా.''

''అంత పని చేయకురా! నీ ఆశయం తీరేలాగా, ఆమె బ్రతుకు నిలిచేలాగా నేనొక దారి వెతుతాను.''

డైరెక్టర్ ఎం. మల్లికార్జునరావు ''గోపీ చెప్పిన దాంతో కథ విచిత్రమైన మలుపు తిరుగుతుంది,'' అని వివరించారు. కందిమళ్ళ నారాయణమూర్తి సమర్పించే జయా ఆర్ట్స్ ''భువనేశ్వరి'' చిత్రంలో చంద్రమోహన్, నరసింహరాజు, సుమిత్ర, మాధవి, అల్లు రామలింగయ్య ముఖ్య పాత్రధారులు.

నిండా నూరేళ్ళు

కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో మిద్దే రామారావు నిర్మించే శ్రీ రాజలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వన్నెల చిత్రం పేరు ''నిండా నూరేళ్ళు''. జయసుధ, సుభాషిణి, చంద్రమోహన్, మోహన్ బాబు, సత్యనారాయణ, కాంతారావు, అల్లు రామలింగయ్య ముఖ్య నటవర్గం. చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, మోహన, డి. వెంకటరత్నం, శేఖర్ వగైరా సాంకేతిక వర్గం.

'రంగూన్ రౌడీ'లో జయప్రద



సినిమా

"కాళరాత్రి" ప్రోగ్రెస్

"పతాక సన్నివేశాలు మినహా మిగతా అంతా పూర్తయినట్లే," అన్నారు డైరెక్టర్ పి. చంద్రశేఖరరెడ్డి. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. బలరామరెడ్డి, జి. రెడ్డి శేఖర్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించే ఈశ్వరీ చిత్రవారి "కాళరాత్రి" వన్నెల చిత్రంలో రంగనాథ్ – లత, శరత్‌బాబు – అంజలీనాయుడు, ఈశ్వరరావు – రమాప్రభ, నరసింహరాజు – కవిత, రాజన్‌బాబు – ప్రవీణ జంటలతోపాటు త్యాగరాజు; పండరీబాయి ముఖ్య భూమికలు పోషిస్తున్నారు. భీశెట్టి లక్ష్మణరావు సంభాషణలు, ఇళయరాజా సంగీతం, ఎం. సి. శేఖర్ ఛాయ ఇతర ఆకర్షణలు.



'అందగాడు'లో శ్రీదేవి, కమల్‌హాసన్

శ్రీ వెంకటేశ్వర మూవీ క్రియేషన్స్

"సెప్టెంబర్ 16 నుండి 20 వరకు వాహినీ స్టూడియోలో తొలి షెడ్యూల్ జరుగుతుంది," అన్నారు నిర్మాత జి. రాజేంద్రప్రసాద్. ఈయన తాతినేని రామారావు దర్శకత్వంలో నిర్మించే వన్నెల చిత్రానికి ఆగస్టు 30 ఉదయం జెమినీలో తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడింది. ఎన్. టి ఆర్., శ్రీదేవి, సత్యనారాయణ, జగ్గయ్య, నూతన్‌ప్రసాద్, రావుగోపాలరావు, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, త్యాగరాజు, మాడా, జయమాలిని, జ్యోతిలక్ష్మి, సావిత్రి, మంజుభార్గవి పాల్గొంటారు. ఎం. డి. సుందర్ కథకు సత్యానంద్ సంభాషణలు రాశారు. చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, కుదరవల్లి నాగేశ్వరరావు వగైరా సాంకేతికవర్గం. సమర్పణ · డి. నీలమోహన్.



'ముద్దు–ముచ్చట'లో గీత, యం. రంగారావ్

దేవుడు మావయ్యకు చిక్కు సమస్య

భుజాన వేలాడే బేగ్‌తో హుషారుగా లోపలి కొచ్చిన రాజా (శోభన్‌బాబు)ని చూసి, హాలులో ఆడుకుంటూన్న పిల్లలందరూ "మావయ్యా!" అంటూ చుట్టుముట్టారు.

"సైలెన్స్, సైలెన్స్! ఇదిగో, పిల్లలూ! ఈవేళ మనకి క్లబ్‌లో రావలసిన డబ్బు వచ్చిపడింది. ఈ శుభ సందర్భంగా అంతా కలిసి బీచ్‌కి షికారుకి వెళ్లబోతున్నాం. రెడీ అవండి!" అని రాజా అనేసరికి పిల్లలందరూ తలా ఒకవిధంగా అన్నారు :

"బీచికి వద్దు, మావయ్యా! సినిమాకి వెళదాం."

"కాదు; కాదు; సర్కస్‌కి వెళదాం."

"లేదు, మామయ్యా! జూకి వెళదాం – జంతువులని చూడొచ్చు."

"బజారుకెళ్లి ఏమైనా కొనుక్కుందాం, మావయ్యా!"

రాజా అయోమయంగా "స్టాప్! సైలెన్స్! ఇలా అంతా తలోచోటికీ అంటే ఎలా? అందరూ ఒకే మాట మీద వుండాలి," అనేసరికి కాఫీ కప్పు తెస్తూ, సాంబయ్య (పద్మనాభం) "దేశంలో అంతా బాగా చదువుకున్నోళ్ళు, ఓటేసే పెద్దోళ్ళే తలో పార్టీ అంటూంటే, చిన్నపిల్లలు – వీళ్ళ సంగతి వేరే చెప్పాలా?" అన్నాడు నవ్వుతూ.

"స్వలాభం చూసుకునే బుద్ధిలేని పెద్దల్లా ఈ పిల్లలు తయారుకాకూడదనే నా కోరిక. పిల్లలూ, పదండి. పార్లమెంటు మీటింగ్ పెట్టి, ఏం చేయాలో తేల్చుకుందాం. ఏమంటారు కోశాధికారిగారూ?" అని రాజా అడిగితే, రాము అనే కుర్రాడు ఉపన్యాస ధోరణిలో "నేను తెలియజేయునది ఏమనగా – కొంత డబ్బు తీసి, అంతా కలిసి ఖర్చుపెట్టవలెనని కోరుచున్నాను," అన్నాడు.

రాజా నవ్వుతూ, "నేను చెప్పింది చెప్పడానికే ఎంత హడావిడి చేస్తున్నావురా కోశాధికారీ! ఏదో కొత్త పాయింట్ చెబుతావనుకున్నాను," అన్నాడు.

"అసలు కరెక్ట్ మినిస్టర్ పద్ధతే అది," అని సమర్థించాడు సాంబయ్య.

పిల్లలందరూ గోలగోలగా కదలగా ఒక చిన్న పాప మాత్రం నిలబడిపోయింది. ఆ అమ్మాయిని చూసి, "ఏం, బుజ్జీ! నువ్వూ బయల్దేరమ్మా!" అన్నాడు రాజా.

"నేను – నేను వాళ్ళు చెప్పిన చోట్లకయితే రాను. అమ్మ దగ్గరికి తీసుకెళితే వస్తా. నాకు అమ్మ కావాలి," అంటూ బుంగమూతిపెట్టుకున్న బుజ్జిని హత్తుకుని రాజా, "చూడమ్మా! నేను చెప్పాకదమ్మా – అమ్మని కొన్నిరోజులలో తీసుకు వస్తానని ... మరి, ఇప్పుడు వాళ్ళందరితోపాటు నువ్వూ వస్తావుగా? వెళ్ళు. లీల అక్కని అడిగి మంచి గౌను వేసుకురా!" అన్నాడు.

బుజ్జి హుషారుగా లోపలికి వెళ్లేసరికి రాజా తన డొక్కు కారు దగ్గరికి వెళ్లాడు.

విజయలలిత సమర్పణలో కె. వాసు దర్శకత్వం నెలిపే రాజా ఆర్ట్ ఎంటర్‌ప్రైసెస్ "దేవుడు మామయ్య" వన్నెల చిత్రాన్ని జి. రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో దేవినేని వెంకట్రామయ్య, త్రినాథ్ నిర్మిస్తున్నారు. సాంకేతిక వర్గం: సత్యానంద్, చక్రవర్తి, కె. ఎస్. ప్రకాష్, కొండపనేని రామలింగేశ్వరరావు, రవి.

కల్యాణరాముడు

కమలహాసన్, శ్రీదేవి ప్రధాన జంటగా రంగరాజ దర్శకత్వంలో ఎం. కె. మావుళ్ళయ్య నిర్మించే "కల్యాణరాముడు" వన్నెల చిత్రానికి రాజశ్రీ మాటలు, పాటలు రాస్తున్నారు. ఇళయరాజా సంగీత దర్శకుడు. బాలు సంకలనకర్త. కె. రంగమ్మ సహనిర్మాత.

విజయనిర్మల దర్శకత్వంలో "అమర్ అక్బర్ ఆంథోని"


పై హిందీ చిత్రం ఆధారంగా కృష్ణ సమర్పించే వన్నెల చిత్రం షూటింగ్ అక్టోబర్ 1న విజయదశమినాడు ప్రారంభించబడనున్నట్లు చెప్పారు నిర్మాత యు. సూర్యనారాయణబాబు. కృష్ణతో పాటు రజనీకాంత్, చంద్రమోహన్, శ్రీదేవి, సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, అల్లురామలింగయ్య ప్రభృతులు వుంటారు. మహారథి, చక్రవర్తి, పుష్పాల గోపీకృష్ణ, కొండపనేని రామలింగేశ్వరరావు తెర వెనుక కృషిచేస్తారు.

బాలు, సుశీల విదేశ యాత్ర

విదేశీయులను తమ గాన మాధుర్యంతో రంజింపచేయడానికి ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, పి. సుశీల సెప్టెంబర్ 10న మద్రాసునుంచి బయలుదేరారు. వీరి సంగీత కచ్చేరీ కార్యక్రమాల గురించి బాలు ఇలా తెలియజేశారు: సెప్టెంబర్ 14, 15 – లండన్. 16న పారిస్. 22న బోస్టన్. 23న ఫిలడల్ఫియా. 26న పిట్స్‌బర్గ్. 29న హూస్టన్ (టెక్సాస్). 30న డెల్లాస్ (టెక్సాస్). అక్టోబర్ 6న శాన్‌ఫ్రాన్సిస్కో. 7న లాస్ ఏంజిల్స్, 13, 14న చికాగో. 19, 20న డెట్రాయిట్. 21న వాషింగ్టన్. 27, 28న న్యూయార్క్. ★



'మావూరి దేవత'లో రంగనాథ్, ప్రభ, కాంతారావు


"సాంప్రదాయ సిద్ధమయిన
భారతీయ ఔషధాలకి
ప్రత్యేకమయిన శక్తివుంది.
ఉదాహరణకి,
అమృతాంజన్."
AMRUTANJAN
Pain Balm
Amrutanjan Ltd.
ప్రకృతిలో లభించే అత్యంత
శక్తివంతమయిన పది మూల
ఔషధాలతో అమృతాంజన్ తయారు
చేయబడుతోంది. అంటే అమృతాంజన్
చాలా శక్తివంతమయినది.
అందుచేత అమృతాంజన్
తలనొప్పులకు, జలుబులకు,
వంటినొప్పులకు, బెణుకులకు
శీఘ్రంగానూ, నిశ్చయంగానూ
ఉపశమనం కలిగిస్తుంది.
అంతేకాదు అమృతాంజన్
సురక్షితమయిన బాధా నివారిణి.
అమృతాంజన్:
80 సంవత్సరాలకు పైబడిన
నమ్మకమైన దివ్య
ఔషధము
AM-2148
అమృతాంజన్
తలనొప్పులకు .జలుబులకు.
వంటినొప్పులకు.బెణుకులకు



గొప్ప జతగా
భారతదేశపు ఏకైక దుర్గంధనాశక
సబ్బు మరియు టాల్క్
దుర్గంధంనుండి రెండురకాలుగా రక్షణకు
సరైన జోడీ..సింథాల్ సబ్బుతో
స్నానం, ఆపైన సింథాల్
టాల్క్ చల్లుకోవడం ..మీరు ఎంతో,
మరెంతో తాజాదనంతో హాయిగా
మురిసిపోయేందుకు
గోద్రెజ్ వారి
సింథాల్
CINTHOL
DEODORANT
LUXURY
TOILET POWDER
BY
Godrej
CINTHOL
Godrej
CINTHOL
DEODORANT AND COMPLEXION SOAP
Interpub/CTS/1/79/TL

బొమ్మల మహాభారతం — కర్ణుని దాన గుణం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]


ఆ శుభ ఘడియల
కోసం...
శుభప్రదమైనది జెమినీ టీ
చిక్కటి రుచుల సిరులొలికే టీ
మీరెప్పుడు రుచిచూస్తే అప్పుడు శుభయోగం.
ఇదే జెమినీ జ్యోతిష్యం. రుచి, చిక్కదనం,
యీ రెండు లక్షణాలు గలది. ఆ టీయే జెమినీ టీ—
దీనిపై రెండేనుగుల చిహ్నం—శుభశకునం—
టీ తాగటం, ఫలితం పొందటం.
GEMINI
BEST CTC
DUST TEA
జెమినీ టీ
టాటా-ఫిన్లే ఉత్పత్తి
da Cunha/TFGT/4 TL

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎస్ డి గ — కలకత్తా

ఏ. ఆర్. గారూ పేదవాడు మంచిపేరు సంపాదించాలంటే ఏం చెయ్యాలి?

పేదరికాన్ని కేష్ చేసుకోకుండా వుండగల్గాలి. అది చాలా కష్టం. ఎక్కడో ఏ కక్కన్‌లాంటి నిరాడంబరులకో కాని సాధ్యంకాని పని.

ఐ జి ఎస్ — భీమ్లి

పత్రికలో పాఠకుల ప్రశ్నలకు ఏ కేటగిరీకి ఆ బాణీలో జవాబులిస్తున్నారు. సెన్సారు నిబంధనల విషయంలో మీ జవాబు కన్విన్సింగుగావుంది

అక్కడితో వూరుకోండి మీరేం చెస్తున్నారని అడక్కండి ఏ ఒక్కరూ విడిగా ఏం చెయ్యలేం. అంతా సమిష్టిగా కలిసిరాడం అన్నది జరిగేనా?

ఎస్ ఎస్ ఆర్ హైదరాబాదు

బెల్‌బాటమ్స్ సౌకర్యం అన్నారు. కాని అవి ఒక విధంగా అసౌకర్యం. అయినా తెలుగు గడ్డ మీద పుట్టి మీరు యిలా ప్రోత్సహించడం ఏమైనా సమంజసంగ వుందా?

అయితే తమ పేరు శోభారాణి ఏమిటి అధునికంగా లేదూ ఏ సావిదేవి, ఆండాళ్ళమ్మ, సూరమ్మ అని పెట్టుకుని వుండాలి. తెలుగు గడ్డ మీద సంప్రదాయం అంతా శాస్త్రోక్తంగాపాటిస్తే అమ్మాయిలూ పాటిస్తారు మీరు బస్సుల్లో ఎక్కి తిరగండి ఏ బాస్కెట్‌బాల్ టెన్నిస్ టీముల్లోనైనా అమ్మాయిల్ని ఆడి చూడండి. పుస్తకాల పురుగై పరీక్ష లేగమ్యం — డిగ్రీయే ధ్యేయంగా ముక్కు మూసుకుని కాలేజీకి వెళ్ళి ప్రయివేటుగా కట్టో డిగ్రీ తెచ్చుకోడం కాదు. కమ్యూనిటీ వర్క్‌లో పాలు పంచుకొని యీ కాలపు పిలాది కాలేజీ అమ్మాయిల్ని సేవా కార్యక్రమాల్లో, ఆటల పోటీలలో పాల్గొంటే అర్థం అవుతుంది! కొందరికి మాటవరుసండి ఒప్పుకుంటాను. అసమంజసం, అనుచితం అనకండి. అది అబద్ధం అంటాను చీర అందంగా వుంటుందనండి. ఒప్పుకుంటాను. ఇష్టమైనవాళ్ళు వెస్ట్ వాడుకుంటే మీ పొమ్మేం పోయింది

వి ఎస్ ఆర్ హైదరాబాదు

రచయితలకు బాధ్యతలు లేవా! బూతుల్లాంటి సీన్లు వర్ణించుకుంటూ అంతకంటే అసభ్యమైన బొమ్మలు వాటికి వేయించుకుంటూ పవిత్రమైన వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారే — శిక్షార్హులు కారా

ఎందుకంత కోపం రావుగారూ. అలాంటి రచయితలని యుగ కర్తలనీ, వైతాళికులనీ — అటువంటి రచన యీ శతాబ్దంలో అదే మొదటిదనీ, పొగిడేవిమర్శకులపై మీ కోపంగాదా ఆ లోపనలు ఆలోచింప చెయ్యడానికి చాలా అవసరం. ఎందుకంటారా అవి ఎదుటి వారేం ఆలోచిస్తున్నారన్నది తెలియ చెయ్యడానికి దారి. ఏ రచయితా ఒంటరి కాదు — ఆలోచనలో. ఒంటరి కాదు రచియించడంలో. నిజానికి ఆలోచనలు గాలిలాంటివి సర్వే సర్వత్రా వ్యాపించి వాతావరణాన్ని — నింపుతాయి. కాని వాటని మాటల్లో రాతల్లో పొదిగి కట్టి పడేయకపోతే లాభం లేదు. అలా కట్టిపడేసిన రచనలు — ఆ కాలపు వూహలకి అద్దం పడతాయి. వూహాలన్నీ ఒక్క లాగా వుండడం సాధ్యం కాదు కదా మరిలేదా — కటకటాల నుంచే చూసినా ఒక వ్యక్తి తారలని చూడవచ్చు ఇంకొకడు బురదనే చూడవచ్చు. ఏమంటారు

ఎస్ ఎస్ కర్నూలు

మంచి మనసుకల అబ్బాయికి డబ్బున్న అమ్మాయికి తేడా ఏమిటి?

డబ్బున్న అమ్మాయికి మంచిమనసు వుండదనా మీ ఉద్దేశ్యం ఉంటుంది కాని ఆమె కోరుకోగానే అబ్బాయి మంచి మనసు డబ్బుయికూర్చుంటుంది. అదే చిక్కు

ఎం. ఎల్. బి ఏల్లి


నేను నా స్నేహితుడు చాలా కాలంగా స్నేహంగా వుంటున్నాము ఎటువంటి అభిప్రాయ బేధం రాలేదు. కాని ఈ మధ్యనే చిన్న అభిప్రాయ బేధం వచ్చివిడి పోయాము. నేను నా స్నేహితుని మరిచి పోలేదు. మేము కలుసుకొనుట ఎలా


దూతని పంపండి! [ఇంకొస్త చిచ్చు పెడతాడు] లేకపోతే తుమ్మితే వూడి పోయే ముక్కులాగా ఇదీ నా స్నేహమేనా — అభిప్రాయబేధం భరించలేనిది స్నేహం కాదు — కార్బన్ కాపీ, ప్రతిధ్వనిలా స్నేహితులు వుండక్కర లేదు. చీల్చి చెండాడుకున్నా స్నేహితులుగా వుండ కల్గాలి. స్నేహానికీ స్వీయ అభిప్రాయాలకీ లింకేమిటి!

పి డి ఆర్ గుంటూరు


చిన్నప్పటనుంచి మా మేనమామ కుమార్తెని నా తమ్ముడి కిచ్చి చేయాలని అనుకునేవారు కాని నేను బాగా చదివానని, నాకు మంచి ఉద్యోగం వస్తుందని ఇప్పుడు నాకిస్తామంటున్నారు నేను వారి వద్దనుండి సహాయం పొందుతున్నాను ఈ పరిస్థితిలో ఏమి చేయాలి

పౌరుషం ఉంటే ఆ సహాయం వదులుకుని ఇంకో సహాయం చూసుకోవాలి లేకపోతే సినిమాలో లాగా తమ్ముడుగానన్ను క్షమించు నేనుపరాధీరుణ్ణి నీ ప్రేయసిని పెళ్లాడినా నా సోదరిలాగాచూసుకుంటాను అని ముక్కు లెగ పీల్చండి మొదటి రాత్రిపాటా పిక్చరైజేషన్ అద్భుతంగా చెస్తారు దర్శకులు!





వివిధరకాల మేకప్‌లు మిమ్మల్ని ఆకర్షణీయంగా చేస్తాయి. అవి చేసే మేలు అంతే మరి. కేవలం క్రూక్స్ వారి లాక్టో-కేలమైన్ మాత్రమే మీ చర్మానికి నిజంగా మేలు చేకూరుస్తుంది. అది మీ చర్మాన్ని మనోహరంగానూ, యవ్వనంతో ఉట్టిపడేట్లు చేస్తుంది. నిర్మలంగా తాజాగా అందంగా. ఇంత తక్కువ శ్రమతో మీ చర్మ సౌందర్యానికి మరేదీ-అంత మేలు చేయదు. అంచేతే అది పరిపూర్ణమైన మేకప్. వాడి చూడండి. మీ చర్మసౌందరం ఎంత మనోహరంగా వుంటుందో మీరే గమనించండి. అదో ఆకర్షణీయమైన అనుభూతి మరి!



3 వీలైన సైజుల్లో దొరుకుతుంది :
120 మిలీ, 60 మిలీ మరియు 30 మిలీ

క్రూక్స్ లాక్టో-కేలమైన్ ఒక రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్. ఈ మార్క్‌ను ఏ విధంగానైనా అతిక్రమించినవారు శిక్షింపబడతారు.

లాక్టో-కేలమైన్ కొనేముందు అసలైనదని రుజువు చేసుకునేందుకు క్రూక్స్ చిహ్నం కోసం, తీసి వేయబడని క్రూక్స్ సీల్ కోసం తప్పక చూడండి.

డూఫార్-ఇంటర్‌ఫ్రాన్ లి.
పోస్ట్ బాక్స్ నం. 6582, బొంబాయి 400 018

క్రూక్స్
లాక్టో-కేలమైన్ అందంగా ఉండటానికి సరిక్రొత్త రహస్యం

Sista's-DIL-680/Tel/79.

తాజా వార్తలకు, వ్యాఖ్యలకు, కొంగ్రొత్త ప్రత్యేక శీర్షికలకు ఆంధ్రపత్రిక దిన పత్రిక పెట్టింది పేరు...మీరు మీ కాపీ మీఊరి ఏజెంటుద్వారాగాని లేదా మానేజరు, గాంధీనగరం, విజయవాడ-3 లేదా మానేజరు, బషీర్‌బాగ్, హైద్రాబాద్-29 కి గాని వ్రాసి పోస్టులో తెప్పించుకొనండి.

విజ్ఞాన విశేషాలు

చెరకుతుక్కునుంచి విద్యుచ్ఛక్తి!

పేడ, చెత్త— ఈ రెండూ ఇండియాలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో గృహిణులు వంట చేసుకోవటానికి వినియోగిస్తుండే వంట చెరకు. దీన్నే శాస్త్రజ్ఞులు "బయోమాస్" ఇంధనం అంటారు.

పేడతో పిడకలు చేయటం కాకుండా వంట గ్యాస్ తయారు చేస్తున్నారు. దీన్ని గోబర్ గ్యాస్ అంటారు. ఈ గోబర్ గ్యాస్ ప్లాంటు నుంచి కరెంటు కూడా తయారు చేసి ఇండ్లలో దీపాలు వెలిగించుకొనే అవకాశాలున్నాయి.

ఇప్పుడీ బయోమాస్‌ని భారీ ప్రమాణంలో ఇంధనావసరాలకు వినియోగించుకొనే ప్రక్రియలు అమలులోకి వచ్చాయి.

హవాయి రాష్ట్రం (పసిఫిక్ మహాసముద్రంలోని అమెరికన్ ద్వీప సముదాయం) తన విద్యుచ్ఛక్తి అవసరాలలో 13 శాతం బయోమాస్ నుంచి తయారు చేసుకొంటున్నది. ఈ రాష్ట్రంలోని రెండు పెద్ద ద్వీపాలు— హవాయి, కవాయి— బయోమాస్‌తో 50 శాతం ఇంధన అవసరాలను తీర్చుకొంటున్నాయి.

బయోమాస్— మొక్కలు, జంతువుల నుంచి లభించే సహజ శక్తి. దీన్ని విద్యుచ్ఛక్తిగానూ, ఆవిరిగనూ, పెట్రో కెమికల్స్‌కి బదులుగా ద్రవ, వాయు ఇంధనాలుగనూ పరివర్తనం చేసుకొనవచ్చు.

హవాయిలోని ప్రైవేటు పంచదార ఫ్యాక్టరీలు బయోమాస్ ప్రక్రియ ద్వారా వాటికి కావలసిన విద్యుచ్ఛక్తిని ప్రజావసరాలకు కూడా కరెంటు ఉత్పత్తి చేస్తున్నాయి:

చెరకు పిప్పి నుంచి విద్యుచ్ఛక్తి

హవాయి చక్కెర ఫ్యాక్టరీలవారు చెరకు పిప్పి నుంచి విద్యుచ్ఛక్తి తయారు చేస్తున్నారు. చక్కెర తయారు చేయటానికి చెరకు గడలను శుభ్రం చేసి వాటిని పెద్ద పెద్ద రోలర్ల మధ్యకు పంపి రసం తీసే విషయం అందరికి తెలుసు. తరువాత, మిగిలిన చెరకు పిప్పిని, చెరకు గడల ఆకులు వగైరాలను పెద్ద పెద్ద బాయిలర్లలో వేసి కాలుస్తారు. ఈ మంటకు నీరు వేడెక్కుతుంది. ఈ వేడి నీరు ఆవిరిని ఉత్పత్తి చేస్తుంది. ఈ ఆవిరి ద్వారా "టర్బయిన్"ను త్రిప్పుతారు. దీనివల్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది. ఇదిచాలా సులువైన విధానం. ఒక పెద్ద టర్బయిన్ నుంచి వచ్చే ఆవిరి మూడు స్వల్ప- పీడన టర్బయిన్లలోకి పంపినప్పుడు చక్కెర మిల్లుకి కావలసిన విద్యుచ్ఛక్తి తయారౌతుంది. ఈ మూడు టర్బయిన నుంచి వచ్చే విగ్జాస్టు ఫలితంగా లభించే వేడిమి మిల్లులోని ఇవాపరేటర్లకు సరఫరా అవుతుంది. ఈ ప్రక్రియ ద్వారా చెరకురసం ముడి పంచదారగా పరివర్తనం చెందుతుంది. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేటప్పటికి ఆవిరి ఘనీభవించి, దానిలోని శక్తి అంతా విడుదలై నీరుగా మారి తిరిగి బాయిలర్‌లోకి వస్తుంది.

ప్రపంచంలో పంచదార మార్కెట్‌లో మాంద్యం ఏర్పడటం, పెట్రోలియం ధరలు విపరీతంగా పెరిగి పోవటం వంటి తీవ్ర పరిణామాలను హవాయి చక్కెర పరిశ్రమ తట్టుకోగలగటానికి ప్రధాన కారణం— ఇట్టి నూతన ప్రక్రియలను అవలంభించటమేనని భావిస్తున్నారు.

(అ స. వా. సం)



వంటలు

టొమాటో కీస్

కావలసిన వస్తువులు :— 1 కిలో టొమాటోలు, 5 ముక్కల లవంగపట్ట, 5 లవంగాలు, చిన్న అల్లంముక్క, తగినంత ఉప్పు, 1 టీస్పూన్ వినిగర్, 1 టీస్పూన్ మిరప్పొడి, కొద్దిగా బెల్లం, 4 వెల్లుల్లి రేకలు.

తయారుచేయుట:— కిలో టొమాటో పండ్లను శుభ్రంగా కడిగి తుడిచి వాటిని చిన్న ముక్కలుగా తరిగి అడుగు అంటకుండా ఉడికించి చల్లార్చి వాటినొక కవ్వముతో చిలికి రసమును పిండవలెను. వడగట్టిన రసములో ఉప్పు మిరప్పొడి, బెల్లము వేయాలి. అల్లము, వెల్లుల్లి రేకలు దంచి చిన్న పలుచటి గుడ్డలో లవంగంపట్ట, లవంగాలు, దంచిన వెల్లుల్లి, అల్లములను వేసి దానిని మూటగట్టి వడగట్టినరసములో వేలాడదీయాలి ఈరసమును స్టౌమీద చిక్కబడేటంత వరకూ ఉడకబెట్టవలెను. తర్వాత చల్లార్చి దీనికి ఒక టేబుల్ స్పూను వినిగర్ కలిపి మసాలా మూటను తీసివేయవలెను. ఈ రసమును 'కీస్' అంటారు. దీనిని ఒక శుభ్రమైన సీసాలో నిలవవుంచిన చాలా రోజులు చెడిపోకుండా వుండును. చిన్నపిల్లలకు ఇది చాలా మంచిది. తినుటకు చాలా రుచిగా వుండును.

— శ్రీమతి వేంకటసుబ్బమ్మ.

బత్తాయి హల్వా

కావలసినవి :— బత్తాయిలు - 6, పంచదార- అర కేజి, ఏలకపొడి-2స్పూన్లు, బియ్యం- అర కేజి, జీడిపప్పు- 150 గ్రా., నెయ్యి—పావు కేజి.

ముందుగా బియ్యాన్ని బాగా నానబెట్టి మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత బత్తాయి తొనలను తొక్కలు వలిచి, తగినంత నీటిలో వేసి (లోపలి గింజలు లేకుండా తీసివేసి) బాగా మరిగించాలి. అది చల్లబడినాక, ఉడికించిన బత్తాయి తొనలను గట్టిగా పిసికి, సన్నని గుడ్డలో ఒడకట్టి రసాన్ని తీసి, బియ్యం రుబ్బులో కలపాలి. పంచదార పాకంపట్టి పై మిశ్రమంతో కలిసి బాగా కలియబెడతూ నెయ్యిని పోయాలి. అడుగంటకుండా వుండాలి. వెడల్పాటి పళ్లెమునకు కొంచెం నెయ్యి రాసి అందులో హల్వాని బోర్లించి సమమట్టంగా సర్ది ఏలకులపొడిని, జీడిపప్పును పైన అద్దాలి. బాగా చల్లారేక కట్ చేసుకోవచ్చును.

- ప్రభామల్లిబాబు

ది గేమ్

(18వ పేజీ తరువాయి)

తారస్థాయి చేరుకున్న భజన ముగిసింది. యింకా ప్రసాదాలు పంచటమే తగ్గాయి కార్యక్రమం. దయానందగారు గొంతు సవరించుకున్నారు. నమస్కరించారు.

'భక్తులారా! ముఖ్య శిష్యులు శ్రీ ఆనంద మూర్తిగారు ఇందాకా సెలవిచ్చినదివిన్నారు. మన జీవితమంతా ఆ మూర్తి సేవకే అంకితమై పోవాలి ఆయన మనల్ని కన్నబిడ్డల్లా కాపాడి కోర్కెలు తీరుస్తారు. మనలో చాలా మంది ధనవంతులు, దిగువ, మధ్య తరగతి కుటుంబాల వారం వున్నాం.

మనం సంపాదించు కొన్న దాంట్లో కొంత ప్రభాజీ గారికి సమర్పిద్దాం ఆయన సేవలకు వినియోగిద్దాం. అది భక్తులుగా మనం చేయవలసిన కనీస కర్తవ్యం. నేను జీవితంలో యెప్పుడూ మరిచిపోను. నేనివాడు యిలా వున్నానంటే అంతా వారి కృపే. నా వంతుగా యేదో ఉడతా భక్తిగా ఈ ఐదువందలు సమర్పిస్తున్నాను, అంటూ కొంచెం దూరంలో సీలు వేయబడిన బ్రిటానియా బిస్కట్ల డబ్బా మూతకు గల అరంగుళాల కన్నంలో వేసారు. భక్తులందరూ ఆయన వెనకాలే క్యూలో నిలబడి వారి వారి తాహతుకు మించి వేసారు, కోటి కోర్కెల గుండెలతో. ఆ తరువాత ప్రసాదాలు పంచబడ్డాయి.

* * *

మూడు ముక్కలాట ఆగిపోయింది. చుట్టూ మూగిన జనం చెల్లా చెదరై పోయారు. ఆ వచ్చిన రెండు ఎర్ర టోపీలను చూసి రామిగాడు, గోపీగాడు చల్లగా జారుకున్నారు. గాభరాలో ఎవరు తన్నేశారో దీపం క్రిందపడి నేలమీద కిర్సనాయిలు ఒలికిపోయి భగభగ మండటం ప్రారంభించింది. వాటి నుండి కోటిగాడు తప్పించుకోలేకపోయాడు. నిండిపోయినవాడి జేబులోని నోట్లు, చిల్లరా ఖాళీ అయిపోయాయి.

వాడ్ని, తలగుడ్డని, మూడు ముక్కల్ని అంతటితో వదలక పోలీసు స్టేషనుకు తరలించాలనుకున్నాయి. ఆ టోపీలు వెడుతూ, వెడుతూ బయట నుండే ఆ మందిరానికొక దండం పెట్టి మరీకదిలాయి.


మిరమిట్లు గొల్పే తెలుపు
చూడగానే
అందరి నోట ఒకే మాట...
ఇది తప్పక
డెట్
డిటర్జెంట్
బిళ్ల వుతుకే
Supreme
det
detergent washing cake

ది గేమ్

ఆ నాలుగు కాళ్ళూ, నిరపించిన రెండు కాళ్ళతో.


* * *

అర్ధరాత్రయింది. మందిరం మేడమీద ఎయిర్ కండిషన్ గదిలో రెండు గ్లాసుల నిండా స్కాచ్ విస్కీ, దాంట్లో చల్లగా కరిగిపోతున్న ఐస్ ముక్కలూ, ఆనంద మూర్తినీ, దయానందనూ చూచి నవ్వుతున్నాయి.

అప్పుడు వాళ్ళేం చేస్తున్నారంటే ??

బ్రిటానియా బిస్కట్ల డబ్బాకు సీలు విప్పేశారు. మూత వూడదీసి డబ్బాను టేబిలు మీద వొంపేశారు. అందులో చిన్న చిన్న బంగారు వస్తువులు, వంద, యాభై, ఇరవై, పది, ఐదు రూపాయల నోట్లు యివన్నీ చిన్న గుట్టగా పోగుపడ్డాయి. ఇద్దరి కళ్ళూ ప్రతి సారి లాగానే మెరిశాయి. వాటిని చూసి, దయానందగారు ఐదువందల పెట్టుబడి, ఆనందమూర్తిగారి మందిరం ఖర్చు, కేజీ ముద్ద కర్పూరం ఖర్చు మొదలైన చిల్లర ఖర్చులు తీసి మిగిలిన డబ్బు ప్రతి వారంలా పంచుకున్నారు చేతులు కలిపి ఒకసారి నవ్వుకున్నారు. చుట్టూ చూసి అంతవరకూ మూగ సాక్షుల్లా మిగిలి పోయిన విస్కీ గ్లాసుల్ని తాకించి 'చీర్సు' చెప్పుకుని గటగటా తాగేశారు, వాళ్ళు ఆడుతున్న గేముకు అలసిపోయి.

అదే రాత్రి కొట్లో వున్న కోటిగాడికి నిద్ర పట్టలేదు. బగాట తనని పట్టుకొని కొట్లో పెట్టిన రెండు పిరటాపీలు, మూడు ముక్కలాట సరదాగా ప్రాక్టీసు చేస్తున్నాయి. ఎంత ప్రయాస పడినా వాళ్ళకి ఆ గేము రావడం లేదు. ఆ గేమును చూస్తూ అలసి పోయిన కోటిగాడు విషాదంగా నవ్వుకొని నిద్రలోకి జారుకోవటానికి ప్రయత్నించాడు, స్వామీజీ వారు జ్ఞాపకం రాగా.



అగ్ని పరీక్ష

సామెతలు కథలు

కష్టానికి తట్టుకోలేవు అని అనటానికి బదులుగా "నీవు యీ అగ్నిపరీక్షకు తట్టుకోలేవు" అంటూంటాం అతి కిష్టమైన, కష్టమైన, అవాంతరాల వచ్చినప్పుడు కూడ, యీ పలుకుబడిని ఉపయోగిస్తుంటాం.

రామరావణ యుద్ధం జరిగింది. రావణుడు చనిపోయాడు. హనుమంతునిద్వారా, సీతాదేవికి ఆ శుభవార్తను తెలిపారు. రామాజ్ఞననుసరించి, సీతాదేవిని, శ్రీరామచంద్రుని దగ్గరకు తీసుకురావటానికి విభీషణుడు, తన అంతఃపురానికెళ్ళి, తన స్త్రీల ద్వారా, శ్రీరామచంద్రుడు, సీతాదేవిని చూడాలనుకుంటున్నాడని, ఆమె అభ్యంగనస్నానం చేసి, దివ్యాభరణాలతో అలంకరించుకోవాలనీ, ఆమెను తీసుకొని పోవటానికి, వాహనం సిద్ధంగ ఉన్నదనీ, సీతాదేవికి కబురుచేసాడు! సీతాదేవి అలంకరించుకోటానికి వప్పుకో లేదు. అది రామాజ్ఞ అని, విభీషణుడు శ్రీరామచంద్రుని అనుమతితోనే చెప్పాడని తెల్పగా, సీతాదేవి అలంకరించుకోటానికి వప్పుకొన్నది. రాక్షస స్త్రీలు సర్వాభరణాలతో ఆమెను అలంకరించారు.

విభీషణుడొచ్చి, సీతాదేవి రాకను శ్రీరామచంద్రునికి చెప్పగానే, సంతోషానందంతో వికసించిన అతడి ముఖం, మరోక్షణంలోనే విషాదంతో కుంచించుకుపోయింది అక్కడ గుమిగూడిన ప్రజలను పొరదోలటానికి సాయుధభటులు సర్వ ప్రయత్నాలూ చేస్తున్నారు. అది తెల్సిన శ్రీరాముడు, దానిని వారించి, వారందరి సమక్షంలోనే తను సీతాదేవిని కల్సుకోదల్చుకున్నట్లు చెప్పాడు.

సీతాదేవి వచ్చింది సిగ్గుతో. కన్నీటితో భర్తకు నమస్కరించింది

"యుద్ధంలో శత్రువునుహతమార్చినిన్ను చెఱనుండి విడిపించాను. నా పౌరుషాన్నీ, పరాక్రమాన్నీ నిరూపించుకున్నాను నాకు జరిగిన అవమానాన్ని శత్రువునూ ఒకేసారి రూపుమాపాను ఇది అంతా నీకోసంగానీ, నీమీద ఆసక్తితోగానీ గాదు. సదాచారాన్నీ, నా వంశ గౌరవ మర్యాదనూ కాపాడటానికి మాత్రమే. ఇంతకాలం నీవు పరపురుషుని అధీనంలో ఉన్నావు. నీలాంటి సుందరి పరపురుషుని ఆధీనంలో అంతకాలమున్న తరువాత అతడి దుష్టచూపులు నీమీద పడ్డాయని తెల్సిన నేను నిన్ను చేపట్టి నా వంశానికి అపకీర్తి తేలేను. ఇప్పుడు నీవు స్వేచ్ఛాజీవివి. ఎక్కడికైనా వెళ్ళవచ్చు. లక్ష్మణుని దగ్గరగాని, భరతుని దగ్గరగాని నీకు ఎక్కడ సుఖంగా ఉంటుందనుకుంటావో అక్కడికే వెళ్ళి ఉండు..." అని శ్రీరామచంద్రుడు చాలా కటువుగా అందరి ముందూ చెప్పాడు.

ప్రియముగా, ప్రియవచనాలు పలుకవల్సిన తన దైవంలాంటిభర్త, శూలాల్లాంటి మాటలతో ఆమె హృదయాన్ని గాయపర్చాడు. సీతాదేవి కోపావేశంతో వణికిపోతోంది. సిగ్గుతో తలవంచుకుని, కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ "స్వామీ.. నేనే పాపమూ ఎరుగను... మిమ్మెతప్ప పరపురుషుని కన్నెత్తైనా చూచి ఎరుగను అస్వతంత్రురాలుగా ఉన్నప్పుడు నాకు జరిగిన అన్యాయం, అపరాధం నాది గాదు, దైవానిది అనీ తెల్సిన మీరే యిప్పుడు నా భక్తినీ, శీలాన్నీ శంకిస్తున్నారు" అంటూ విలపిస్తూ ఉన్న లక్ష్మణుని చూచి "సౌమిత్రి.యిప్పుడు నాకు ఒకే ఒక మార్గం ఉంది అది అగ్నిప్రవేశం నీవు నామాట కాదనక, చితినిపేర్చు. ఇంత మందిముందు భర్త కాదన్న భార్యకు ఇదే మార్గం .." అన్నది

లక్ష్మణుడు పట్టరాని దుఃఖంతో కుమిలిపోతూ, అన్నవంక చూసాడు. శ్రీరామచంద్రుడు సీతాదేవి కోరినట్లు చితిని పేర్చటానికి లక్ష్మణునికి అనుమతిచ్చాడు లక్ష్మణుడు చితిని పేర్చాడు.

సీతాదేవి శ్రీరామచంద్రుడికి నమస్కరించి "నేనే పతివ్రతనైతే నన్ను రక్షించు" అని అగ్నిదేవుని ప్రార్థించి అగ్నిప్రవేశం చేసింది. అక్కడ గుమిగూడి ఉన్న ప్రజలు విస్తుపోయారు. దేవతలు ఆశ్చర్య చకితులయ్యారు.

అగ్నిప్రవేశానికి ముందు, ఏ రూపంలో ఉందో, ఆ రూపంలోనే జానకిని తీసుకొచ్చి అగ్నిదేవుడు, సీతాదేవి మహా పతివ్రత అని చెప్పి, శ్రీరామచంద్రునికి అప్పచెప్పాడు. ముల్లోకాలకూ,సీతాదేవి పాతివ్రత్యం గురించి తెల్పటానికే, సీతాదేవిని పరీక్షించానని ఆమెను పరిగ్రహించాడు శ్రీరాముడు. అలా సీతాదేవి "అగ్నిపరీక్ష" ద్వారా, తన పవిత్రతను చాటి, ఆనాటినుండి, యీనాటి వరకూ, మహా పతివ్రతగా ఆదర్శంగా నిల్చిపోయింది. ఈమె మాయ సీత అని అంటారు కూడాను.

అదీ ఈ పలుకుబడి వెనుకనున్న కథ.

- పద్మావతి గంగాధర్



మంచుపూలు



ప్రతాప రవిశంకర్

సిగరెట్టు ముట్టించుకొని పొగవదులుతూ ముందుకు కదిలాడు చలపతి. అతను ఐదునిమిషాల క్రితమే ప్లాట్‌ఫాం మీదకు వచ్చాడు. గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఇరవై నిమిషాలు ఆలస్యంగా నడుస్తోందని తెలిసింది. అందులో గుంటూరు నించి చలపతి స్నేహితుడు గురుమూర్తి వస్తున్నాడు. అతన్ని రిసీవ్ చేసుకోవడానికి వచ్చాడు చలపతి సరిగ్గా రైలు టైముకు.

ప్లాట్‌ఫారం మీద నడుస్తున్నాడు ఎవరయినా తెలిసినవాళ్ళు కనిపిస్తారేమో హస్కు వెయ్యొచ్చునని. ఎవరూ కనిపించ లేదు. వెనక్కు మళ్ళుదామనుకుంటూ వుండగా అతనికి బుక్‌స్టాల్ దగ్గిర నిలబడి వున్న ఓ యువతి కనిపించింది.

చలపతి ఆగిపోయేడు. అతనికళ్ళు సంతోషంగా మెరిశాయి. ఆమెను సులభంగానే గుర్తించాడతను ఆమె ఎవరో కాదు అతన్ని ఎంతగానో ప్రేమించిన కామేశ్వరి. ఆమె చేతుల్లో ఓ పసిపిల వాడు వున్నాడు. ఆమె పక్కనె సూట్కేసు వుంది.

గబగబా కామేశ్వరి దగ్గిరకు నడిచాడతను. అతను దగ్గిరకు వస్తూండగానే చూసి నవ్వింది ఆమె.

వెంటనే ఏమీ మాట్లాడలేకపోయాడు చలపతి తర్వాత "ఎలా వున్నావేం?" అని అడిగాడతను.

తల వూపింది కామేశ్వరి.

"ఇప్పుడు ఎక్కడా వుండటం ?"

"వరంగల్ లో"

కామేశ్వరిని పరీక్షగా చూస్తున్నాడతను. ఆమె చాలా మారిపోయినట్లుగా అనిపించిం దతనికి. కొంచెం పొడుగయినట్లు, లావు కూడా అయినట్లు, ఏదో పెద్దరికం హటాత్తుగా వచ్చి ఆమెలో చోటు చేసుకున్నట్లు అనిపించింది.

దాదాపు ఏడాదిన్నర క్రితం వరకు తనతో సినిమాలకు, షికారుకు తిరిగిన పిల్ల ఈ రోజు ఓ పసిబాలుని ఎత్తుకుని తన ఎదురుగా నిలుచునేసరికి చలపతికి ఎంతో బాధ కలిగింది.

"నువ్వెక్కడా వుండటం ?" అడిగింది కామేశ్వరి

"ఈ వూళ్ళోనే" అన్నాడతను ఆలోచనలనించి తాత్కాలికంగా బయటపడి.

"నువ్వు బాగా లావెక్కావు" నవ్వుతూ అన్నది కామేశ్వరి

"నువ్వు మాత్రం తక్కువా ?" అన్నాడతను

"నీ కోరిక తీరిందిగా ?"

"ఏమిటి ?"

"అదే.. ఎప్పుడూ అనేవాడివి కదూ... నువ్వు ఇంకొంచెం లావయితే బావుంటావు కామేశ్వరీ అని" నవ్వింది

నిజమే అప్పట్లో తను కామేశ్వరిని కలుసుకున్న ప్రతిసారీ అలాగే అనేవాడు... ఆ రోజుల్లో కామేశ్వరి తన సొంతమేననే భావం తనలో వుండేది కాని తీరా తను విషయం వాళ్ళింటో తెలియగానే తను పెళ్ళికి వాళ్ళు అంగీకరించలేదు మరో కులం వాడిని చేసుకోవటానికి వీల్లేదన్నారు. తనతో వచ్చే ధైర్యం కామేశ్వరి చెయ్యలేకపోయింది. ఫలితం ఇప్పుడు పరాయి మనిషిగా తనతో మాటాడుతోంది

ఆలోచిస్తున్నాడు చలపతి

మనిషి మరొకరి స్వంతం అయి వుండవచ్చు కాని కామేశ్వరి మనసులో తన ఒక్కడికి మాత్రమే చోటు వుంది అంత గాఢంగా తనని ప్రేమించింది కామేశ్వరి. ఇందుకు నిదర్శనం తన పెళ్ళిరోజు కామేశ్వరి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించటమే అలాంటి కామేశ్వరి యాంత్రికంగా జీవితాన్ని గడుపుతూ ఓ పిల్లాడ్ని కూడా కన్నది.

"ఏమిటి మాట్లాడవ్ ? మూగవాడి వయిపోయావా ఈ మధ్య?"

ఉలిక్కిపడ్డాడు చలపతి.

"ఇంతకీ పాపా? బాబా?" అడిగాడు.

"బాబే" వాడి ముఖాన్ని చలపతికి చూపుతూ అన్నది కామేశ్వరి.

"అమ్మ నీ పోలికే" అన్నాడు చలపతి.

"అదృష్టవంతుడు" అన్నది నవ్వుతూ.

"ఏం పేరు పెట్టావ్?" తన పేరు పెట్టి వుంటుందేమో అనుకున్నాడుచలపతి.

"అరుణ్ కుమార్" అన్నది.

"అరుణ కుమారా!" ఆశ్చర్యంగా అడిగాడతను.

"అవును... ఎందుకలా అడిగావ్ ? లేకపోతే నీపేరు పెడతాననుకున్నావా?" నవ్వు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక పరిశీలనార్థం పంపే బొమ్మలు, ముఖచిత్ర రచనలు పంపేవారు కూడా వాటితోపాటు తగినన్ని తపాలా బిళ్లలు అంటించిన కవరును జతపరచకపోతే అవి త్రిప్పి పంపబడవు. -సం.

తూనే అడిగినా పరిస్థితికి మొహంమీద బాది పట్టునిపించింది.

“కాదు... ఊరికే అలా అడిగాను” అన్నాడతను.

మంచుపూలు

“పెళ్ళి చేసుకున్నావా ?”

“లేదు.”

“ఏం... ఇంకా నన్ను మరచిపోలేదా?” వెంటనే అడిగింది.

ఆశ్చర్యంగా కామేశ్వరి ముఖంలోకి చూశాడు చలపతి.



పర ప్రశంస

తనయందు ఎన్ని మంచి గుణాలున్నా వాటిని చెప్పుకోకుండా ఉండుట, ఇతరుల యందు గుణలేశమున్నా దానిని గొప్పగా ప్రశంసించుట ఉత్తముల లక్షణమని భర్తృహరి చెప్పిన సుభాషితాలలో ఉన్నది. ఇతరులను ప్రశంసించడం ఉత్తములకే కాకుండా సామాన్యులకు కూడా ఎంతో అవసరం. అయితే లేని గుణాలను ఆరోపించి, స్వార్థం కోసం ఇతరులను ఆకాశానికి ఎక్కించడం ముఖస్తుతి అవుతుంది కాని ప్రశంస కాదు.

పరులను ప్రశంసించడంవల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది. యజమాని తన సేవకునికి ఏదైనా ఒక పనిని అప్పగిస్తే — వాడు ఆ పనిని నెరవేర్చిన పిదప "బాగా చేశావు" అని భుజంతట్టి మెచ్చుకుంటే ఆ సేవకుడు తరూనంద భరితుడవుడు. ఇంక ఏ పని చెప్పినా, వెంటనే చెయ్యడానికి ఉత్సాహం కలుగుతుంది. అలా చెయ్యకుండా, తాను యజమానుడననీ, ఆ సేవకుడు తన డబ్బు తింటున్నందున చెప్పిన పని చెయ్యవలసినదే అనే అహంకారంతో "ఏదో చేశావులే" అని అంటే సేవకుని ఉత్సాహమంతా నీరు కారి పోతుంది. ధైర్యం నశిస్తుంది. ఒక విధమైన బలహీనత, నిరుత్సాహం ఏర్పడుతాయి. తర్వాత — యజమాని చెప్పినపనిని వాడు సరిగా చెయ్యలేక పోవచ్చు.

ప్రశంసా వాక్యాలు — పనిని నెరవేర్చే వారికే కాకుండా వినేవారికి కూడా చాలా మధురంగా ఉంటాయి అవి ఇతరులకు ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

మానవునిలో ఉండే దౌర్బల్యాలలో ప్రశంసాభిలాష ఒకటి. ఇతరులు తమ్ము ప్రశంసించడం తమ కిష్టంలేదని కొందరు బయటికి అంటున్నా, మనస్సులో మాత్రం ప్రశంసలు పొందాలనే కోరిక ఉంటుంది. ఇది అందరికీ తెలిసినదే! ఒకర్ని తిడితే నిష్కారణంగా విరోధం కలుగుతుంది. ఒకర్ని ప్రశంసిస్తే అయాచితంగా మైత్రి లభిస్తుంది.

మనతో కలిసి మెలిసి పని చేసేవారిని ప్రశంసిస్తే, వారివల్ల మనకు ఎలాటి ఉపద్రవమూ కలగదు. ముఖ్యంగా గమనించవలసినదేమిటంటే —గృహస్థ జీవనం సాఫీగా కొనసాగాలంటే — భర్త భార్యను ఆయా పనులలో మెచ్చుకోవడం, భార్య భర్తవల్ల తన పనులు నెరవేర్చుకోడానికి అయినను ప్రశంసించడం అవసరం. ఇది పాశ్చాత్యులలో సామాన్యంగా కానవస్తుంది.

అయితే ఒకటి గమనించాలి.

ఉన్న గుణాలను చెప్పి, అభినందిస్తే — ఆ అభినందన సబబుగా తోస్తుంది. లేని గుణాలను ఆరోపించి ప్రశంసిస్తే అది ముఖస్తుతి అవుతుంది.

ముఖస్తుతి ధూర్తుల లక్షణం అని అంటారు. దానికి దూరంగా ఉండాలి ★

"నువ్వు అన్నీ మరచిపోయినట్టున్నావు" అన్నాడతను బాధగా.

"మరచిపోలేదు. అన్నీ గుర్తున్నాయి."

"నీకు బాధగా అనిపించడంలేదూ ?"

"ఎందుకు ?"

"మనిద్దరం విడిపోయినందుకు."

నవ్వింది కామేశ్వరి.

అతనికేమీ అర్థంకాలేదు. ఎందుకు ఇలా నవ్వుతుంది...

"ఎందుకు నవ్వుతున్నావ్ ?" చిన్నగా అడిగాడు.

"నీ ప్రశ్నకు నీలో కొంచెం కూడా మార్పు రాలేదు చలపతీ. నీ ప్రశ్ననుబట్టి నువ్వు ఇంకా నా స్మరణే చేస్తూ కూర్చున్నావనిపిస్తోంది. ఆ వయసు వేరు. ఆ వాతావరణంవేరు. అప్పటి ప్రేమలో కేవలం ఆవేశం తప్పించి మరేమీ వుండదు. ఆకర్షణకు మరోపేరు ప్రేమ. ఓ వ్యక్తిని ప్రేమించటానికి కావలసిన అర్హతలకీ, పెళ్ళి చేసుకోవటానికి కావలసిన అర్హతలకీ, ఎంతో భేదంవుంది. ఆ ఆవేశంనించీ, ఆకర్షణనించీ కొంచెం దూరంవెళ్ళి ఆలోచిస్తే నిజం తెలుస్తుంది. పువ్వులమీద పడిన మంచు ఎంతవరకు నిలుస్తుందంటావ్ ? సూర్యుడి వేడి తగలగానే కనిపించకుండా పోతుంది. ఆరోజు నీకోసం ఆత్మహత్యకు ప్రయత్నించిన విషయం తల్చుకుంటే నాకు ఇప్పటికీ సిగ్గుగా అనిపిస్తుంది."

శిలా ప్రతిమలా ఐపోయేడు చలపతి. అతనికి మాట రాలేదు. 'ఈ జీవితం నీకే అంకితం చలపతీ. నా హృదయంలో ఉండేది నువ్వే.. నేను నీ దాన్ని...' అని ఏన్నో సార్లు తనతో అన్న కామేశ్వరేనా ఇప్పుడు ఈ మాటలు మాట్లాడింది

అతని ఎదురుగా నిలుచున్న కామేశ్వరి ఎంతో ఎత్తుగా ఎదిగిపోయినట్టనిపించింది చలపతికి ఇక అక్కడ నిమిషం కూడా నిలువలేక పోయేడు. అంతలోనే ప్లాట్ఫారం మీదికి వచ్చింది గోల్కొండ ఎక్స్ప్రెస్. "వెళ్ళొస్తాను కామేశ్వరీ" అని గబగబా జనంలో కలిసిపోయాడు చలపతి.

నవ్వుకుంది కామేశ్వరి. అతను తనమీది ప్రేమకొద్దీ మరో మనిషిని పెళ్ళి చేసుకోలేక పోతున్నాడని గ్రహించిన కామేశ్వరి తన మీద అతనికి వున్న అభిప్రాయాన్ని పోగొట్టటానికే అలా మాట్లాడిందనీ, కామేశ్వరి కొడుకు పేరు చలపతేననీ— చలపతికి ఎలా తెలుస్తుంది? ?

డైరీ

లారీ ప్రమాదం!

కొచ్చిన్‌నుంచి మద్రాసుకు సరకు తీసుకు వెళ్తున్న ఓ లారీ ఆత్తూరు అనే వూరిలో కొంత మంది ప్రయాణికులను ఎక్కించుకుని మళ్ళీ బయలుదేరిందట. మధ్య మార్గంలో ఆ లారీకి బ్రేకు పడయి పోయిందట. దంతో ఆ డ్రయివరు నేరుగా రైల్వే గేటుకు గుద్ది, ఆ గేటును విరుచుకుని లోపల వెళ్ళి సరైన తిరగబెట్టేశాడట లారీని. తత్ఫలితంగా ఆ లారీలో ఎక్కిన ప్రయాణికులలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారట. మిగతా వారు బలంగా గాయపడ్డారట.

లెక్కల్లోకి రానివారు?

మద్యనిషేధం అమలు పరిచాక, మన రాష్ట్రంలో మద్యం ఇంకా ఎంతమంది సేవిస్తూ వున్నారు - ఎంతమందికి ఇంకా అలవాటున్నది' అని తొలినాడు లెక్కలు తీస్తే ఆ రాష్ట్రంలో అరవై లక్షల మంది వున్నారట. అనధికారంగా, లెక్కల్లోకి రాకుండా తాగే వారెంతకు ఎవరి లెక్కుంటుంది.

గొంగళిపురుగు బెడద!

తమిళనాడులో గొంగళిపురుగుల గోల వ్యవసాయదారులు భరించలేనంతగా తయారయ్యిందట. ఒక్క గొంగళిపురుగు విజృంభించి ఎనిమిదివందల మొక్కల ఆకులు పాడుచేయగలదట. ఈ గొంగళి పురుగుల వల్ల సుమారు అరవై లక్షల రూపాయల ఖరీదు చేసే శనగపైరు నాశనమయ్యిందట. దానితో కాంచీపురం వ్యవసాయ అధికారి ఒకాయన రెండు వందల గొంగళి పురుగులు తెచ్చిచ్చిన వారికి ఒక కిలో బియ్యం బహూకరిస్తానని ప్రకటించేసరికి ఆ వూరిలో, పొరుగూరులోనూ వున్న లక్షలకొద్దీ గొంగళి పురుగులను జనప్రవాహం తెచ్చి, ఆ అధికారి దగ్గరనుంచి బియ్యం పట్టుకుపోతున్నారట. ఈ ఎత్తు బాగా పని చేసినందుకు, గొంగళిపురుగుల రోగం వదిలినందుకు ఆ వ్యవసాయ అధికారి మహదానంద పడ్డాడట. కొంతమంది పొరుగు రెండె సొందల పురుగుల నొక్కొక్కటి మాలగా గుచ్చి మాలల లెక్కన ఇస్తు చెప్తున్నారట.

ఆలుమగల ఆత్మహత్య!

సేలం జిల్లాకు చెందిన తిరుచెంగోడు గ్రామం లోని కొండమీద పవిత్ర ప్రసిద్ధి చెందిన అర్ధనారీశ్వరుని కోయిలకు పోయే దారిలో అరవై అడుగుల ఎత్తు వద్ద కల సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం వెనుక నున్న మండపంలో 40 ఏళ్ల మగవాని శవం, 30 ఏళ్ల స్త్రీ శవం దొరికాయట. శవాల నోట్లోంచి నురగలు వచ్చి వున్నాయట. రెండు

శవాలూ ఒకదానిపక్కన ఒకటేవున్నందువల్ల ఇద్దరూ కలసి ఆత్మహత్య చేసుకుని వుండచ్చనీ, బహుశా భార్యాభర్తలయివుండచ్చుననీ పోలీసు లనుమానిస్తున్నారట.

అనుమానం - ఆగ్రహం - హత్య !


ధర్మపురి జిల్లాకు చెందిన ఈయుడియంపట్టి గ్రామంలో 23 ఏళ్ల ధనపాల్ అనే కుర్రాడికి 18 ఏళ్ల పద్మ అనే చక్కని చుక్కతో పెళ్లయ్యిందట. అంత అందమైన భార్య తనకు దొరికినందుకతడు తెగ మురిసి పోయాడట. శోభనం నాటి రాత్రి ఆమె అతన్ని తన వద్దకే రానివ్వలేదట. సిగ్గేమో అనుకుని ఊరుకున్నాడట. అనకాపరావికి వచ్చాక కూడా అతన్ని తన చెంతకు రానిచ్చేదికాదట. అతనితో విసవిసలాడటం ప్రారంభించిందట. దాంతో ధనపాల్ కు తన భార్య వేరెవరి నైనా ప్రేమించి తనను తప్పనిసరైన పరిస్థితిలో పెళ్ళి చేసుకుందేమోనని అనుమానం వచ్చి ఒక నాడుపొలంలో గడ్డిమెట్టుమీద వంటరిగా వున్న ఆమెను నిలదీశాడట. దానికామె మాటా మంతీ లేకుండా గుడ్లు మిటకరించేసరికి ఆతనికి కోపం వచ్చి ఆమె పీక శక్తి కొద్దీ నులిపేశాడట. పద్మ అతని చేతిలో విలవిల్లాడి చనిపోయిందట.

అసభ్యతకి నిరసనగా ఆడవాళ్ళ సభ!

స్త్రీ సౌందర్యాన్ని అసభ్యంగా చిత్రిస్తూ తయారు చేస్తున్న సినిమాలను గర్హిస్తూ నగ్నంగా అర్ధ నగ్నంగా, అసభ్యంగా చిత్రిస్తున్న పోస్టర్లను విమర్శిస్తూ, అసభ్యాతి అసభ్యంగా కథలు రాస్తున్న రచయితలను, రచయిత్రులను కూడా విమర్శిస్తూ మద్రాసులో ఆడవారు ఓ మహాసభ ఏర్పాటుచేశారట. స్త్రీలంతా నగర వీధులలో వూరేగింపుగా వెళుతూ స్త్రీ ఆట బొమ్మ కాదు, స్త్రీ సొగసు అసభ్యంగా చిత్రించి స్త్రీని అవమాన పరచటం నాగరికం కాదు, అని అరిచారట. కొన్ని వాళయూళ సినిమా పోస్టర్ల మీద తారు బూశారట. టి. వి. ఎస్. వద్ద పెట్టబడ వున్న ఓ పెద్ద బ్యానరు ను చింపేసరికల్లా పోలీసులు అడ్డు వచ్చి మీరు మీటింగుకు, వూరేగింపుకు, వూరేగింపులో అరవడానికే పర్మిషను తీసుకున్నారు. ఈ రకంగా పబ్లికు ఆస్తులకు కీడు చేస్తే మిమ్మల్ని అరెస్టు చేయాల్సి వుంటుందని, విన్నవించారట. మవుంటు రోడ్డులో గంధర్వ కన్య సినిమా బ్యానరులోని జయమాలిని డ్రస్సు అసభ్యంగా వుందని దాని మీద తారు బూసి, వారి కొన్నిటి మీద కోడిగుడ్లు విసిరారట మహిళలు. అవును గానీ మహిళలు ఆ రకంగా నటించరాదు అని తీర్మానం చేసి, అదుపాలు పరచరాదా! మహిళలలో మహిళలకు కుమ్ములాటు, అది వినాలనేరూలు వుందా? ఎవరిష్టం వారిది కదా యీ స్వతంత్ర భారత దేశంలో!

ప్రేమికుల ఆత్మహత్య !

ఢిల్లీకి చెందిన 24 ఏళ్ళ నరేందరుకుమారు అనే ఓ కుర్రాడు 20 ఏళ్ళ కాంచన్ గుహ అనేఅమ్మాయిని ప్రేమించి, ప్రేమింపచేసుకున్నాడట. వారిద్దరి పెళ్ళికీ యిద్దరి తలిదండ్రులే గాక, యిటు పక్క వారూ, అటుపక్క వారూ కూడా సమ్మతించలేదట. దాంతో వాసన్ను విరిగిపోయి ఆజాదీ పూరు సబ్జిమండి రైలుపట్టాల మీద తలలు పెట్టు కుని ఆత్మత్యాగానికి నిర్ణయించుకున్నారట. రైలుచక్రాల కింద నలిగి, శరీరము, తలలూ వేర్పైపోయాయట. రైలుపట్టాల కొంచెం దూరంలో వున్న ఓ చిన్న పెట్టెలో దొరికిన రెండు వుత్తరాలలో వారిద్దరూ యీ వృత్తాంతమూ, తమ నిర్ణయమూ రాశారట. ●



వారఫలం

5-10-1979 శుక్రవారం మొదలు 11-10-1979 గురువారం వరకు

మేషం :- మీ రాశికి అనుకూలమైన గ్రహ బలమున్నది. వ్యవహార, వ్యాపార రంగంలో అధిక లాభాలు ఆశించవచ్చు. అన్నివిధాల అనుకూలంగా, ఆదాయాభివృద్ధికి, దోహదం చేసే గ్రహానుకూలత గలదు. ఉద్యోగాభివృద్ధి నాశించవచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. స్త్రీలకు :- గృహానందం, శుభ కార్యానుకూలత, ఆనందదాయకంగా గడుస్తుంది వారం.

వృషభం :- కళారంగంలో, పత్రికా ప్రకటన విధానంలో, గ్రంథ రచనా విధానంలో, సాహిత్య రంగంలో అలవాటు కలవారికనుకూల వారం. రాశి వారికి చాలామందికి బంధువర్గీయులతో సంభాషణ, ఆనందంగా కాలంగడపటం సంభవం. స్త్రీలకు :- అన్ని రంగాలలో, తీర్థయాత్రా అనుకూలం కలిసి వస్తుంది.

మిథునం:- క్రమక్రమంగా మబ్బు విడిచిన ఎండవలె, సర్వరంగాల్లో, ఈరాశివారికి అనుకూలత కలుగుతుంది. ఎవరు మీవారో, ఎవరుపరులో తెలిసి కొని మెలగుట న్యాయంగదా! సహాసం చేసే వారు కొందరు దగ్గర చేరుట అనుకూలమైన గ్రహస్థితి కలదు. ఆదాయానికి లోపంలేదు. వ్యయం కూడ సంభవం. స్త్రీలకు :- ఇరుగుపొరుగు వారితో మాటపట్టింపులుండవచ్చు.

కర్కాటకం:- శనిగ్రహబాధ యింకా తప్పలేదనీ, ఆరోగ్యలోపం కనిపించుచున్నదనీ, చాలమంది గ్రహిస్తారు. వారాంతంలో స్వల్ప ఆదాయముంటుంది. సహజంగా కళారంగానుభవం గల వారికి, రాణింపుగల వారం. ముఖ్యస్నేహితులని కలిసికోటం సంభవం. స్త్రీలకు :- ఉద్యోగంలో అభివృద్ధి సూచక వారం.

సింహం:- ఆరోగ్యాన్ని గూర్చి యింకా హెచ్చరిక కలదు. విశ్రాంతిగా కాలం గడపటం మంచిది. కృషి చేసి, వ్యవహారంలో అభివృద్ధి, జయం పొందండి. భూసంబంధవ్యవహారాలలో అలస్యంతప్పదు. స్త్రీలకు: ఆరోగ్యలోపం, స్వల్పాదాయం సంభవించే గ్రహానుకూలత గలదు.

కన్య:- రాశిలో జన్మించిన వారికి, ఈవారం రాబడిని మించిన వ్యయం సంభవం. ఏమైనా, గత వారానికన్నా, చాల విధాల మేలుగా ఉండేవారమే. విశ్రాంతిలేని పనుల తొందరతో సతమతమవుతారు. స్త్రీలకు :- అమితంగా వ్యయం సంభవించే కాలం. శుక్రవారం లాభదాయకం.

తుల:- లగ్నానికి లాభస్థానంలో గల గ్రహానుకూలత అన్నివిధాలా మీకు ఆదాయం, అభివృద్ధి, వ్యాపారానుకూలత, కార్యవిస్తరణ సంభవం. చాల వరకు, ఋణంతీర్చే అవకాశం, అనుకూలత సంభవం. పెద్దల ఆదరణ, ఆప్యాయత మీకు సంభవిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. స్త్రీలకు:- సర్వరంగాలలో విజయం సంభవం.

వృశ్చికం: మీకు గల అవకాశాలను, సద్వినియోగం చేసికోండి. కృషి చేయాలి గని, లాభదాయకం గాని వ్యవహారాలుండవు. చాలాకాలంగా, మీకు మంచి లేని ఒకానొకబంధువు హటాత్తుగామింటికి రావటం, ముఖ్యవిషయాన్ని గూర్చి చర్చించటం జరుగుతుంది. స్త్రీలకు - అభివృద్ధి, ఆదయం గలవారం.

ధనుస్సు: ఆరోగ్యం బాగుంటుంది. శ్రమించి, బాగృహ సంబంధమైన వ్యవహారాలలో అనుకూలత సాధించుకొనండి. గౌరవానికి లోపంలేదు. హోదా, చెలామణి అయ్యేఅవకాశమున్నది. విలువగల వస్తు, వస్త్రసేకరణ గలదు. స్త్రీలకు :- బంధువర్గీయులందరూ గాలాస ఆదరాభిమానాలుంటాయి. ఆరోగ్యం బాగుంటుంది.

మకరం:- ఎంత బాగున్నా, ఏ ప్రస్తావనకుపోక పోయినా, ఎదుటివారి మాటకు పోకపోయినా, ఏదో విధంగా, మనస్తాపం తప్పదు. ప్రయాణం చేయ వలసివస్తుందిగాని, వాయిదా వేయుటం మేలు. ఆదాయం స్వల్పం, అధికవ్యయం. స్త్రీలకు :- ముఖ్య కార్యానుకూలత, తలంచినపనులలో విజయం సంభవం.

కుంభం:- ఒక విధంగా లాభదాయకమైన వారమే. అయినా లాభం? అనుకోకుండా వ్యయం కూడసంభవమే. కొన్ని ముఖ్యసంఘటనలలో ఆలస్యం జరుగుట కూడా సంభవమే. మీ తెలివితేటలు, రానున్న కాలంలో గాని రాణింపవు. స్త్రీలకు :- కార్యానుకూలత, ఆదాయం ఆరోగ్యం సంభవం.

మీనం:- మీ మాట సంఘంలో చెలామణి అవుతుంది. చాలామందికి వ్యాపారంలో లాభం వస్తు కాదుతుంది. రచనా వ్యాసంగంలో చాలామందికి రాణింపుగలవారం. వారఫలం అనుకూలమని గ్రహించే సంఘటనలుంటాయి. స్త్రీలకు :- విద్యాభివృద్ధి, ఆదాయం, సుఖశాంతులకు ఏలాటి లోపం లేదు.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి ●

హైదరాబాద్ నోట్‌బుక్

"పదవీ వ్యామోహం లేని" ప్రధాని :

భారత ప్రధాని చౌధరీ చరణ్‌సింగ్ ఆగస్టు 30 వ తేదీ మైదాన్ ఇండోరు స్టేడియంలో జరిగిన దక్షిణ మండల రైతు సమ్మేళనంలో ప్రసంగిస్తూ తనకు అధికార వ్యామోహం లేదని, వచ్చే ఎన్నికలలో గెలిచిన తర్వాత స్వచ్ఛందంగా పదవినుంచి వైదొలగి మరొకరికి అవకాశమిస్తానని అన్నారు. ప్రధాని పదవి నుంచి ఎప్పుడు బయటపడుదామా అని తను ఉవ్విళ్ళూరుతున్నానని, తన మిత్రులు తను రాజీనామా చేయడానికి అనుమతిస్తే చాల సంతోషిస్తానని అన్నారు. తను రైతుబిడ్డ అయినందువలనే గుత్త వ్యాపారస్థుల చేతులలో వున్న పత్రికలు తనను అంతగా సమర్థించడం లేదని, తను త్వరలో రైతు సమస్యలకు ప్రాధాన్యమిచ్చే ఆంగ్ల హిందీ పత్రికల ప్రచురణకు పూనుకొంటానని ప్రధాని అన్నారు. దక్షిణ మండల కిసాన్ సమ్మేళనం కన్వీనర్ రాష్ట్ర విధాన సభ డిప్యూటీ స్పీకరు శ్రీ కె. ప్రభాకరరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. కేంద్ర మంత్రులు శ్రీయుతులు బ్రహ్మానందరెడ్డి, బ్రహ్మప్రకాశ్ అఖిలభారత కిసాన్ సమ్మేళనం ఉపాధ్యక్షురాలు శ్రీమతి చంద్రావతి, ప్రధాన కార్యదర్శి శ్రీ నరేంద్రసింగ్, శ్రీ గౌతులచ్చన్న ప్రసంగించారు. కిసాన్ సమ్మేళనంలో శ్రీ చరణ్‌సింగ్ వ్యతిరేక నినాదాలు చెలరేగాయి. చాలమంది కుర్చీలు విరుగగొట్టారు. వేదిక మీదికి విసిరారు. పోలీసులు లాఠీ ప్రయోగించి ప్రదర్శకులను బయటికి వెళ్ళగొట్టారు. ప్రధాని పటన్‌చెరువు వద్ద ఇక్రిసాట్ కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. శాస్త్రజ్ఞులు దేశ ఆర్థిక ప్రగతికి ప్రాంతీయ అసమానతల నివారణకు, వర్షాధారం వల్ల సేద్యం అయ్యే మెట్ట భూముల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని సూచించారు.

చిత్రనళీయం నాటకం :

నాటకంలో పద్యాలకు రాగాలు వుండడం ఉచితమా? కాదా? అనే విషయమై అర్ధశతాబ్ది క్రితం వాద ప్రతివాదాలు చెలరేగి, వచన నాటకాలకు ప్రాధాన్యం హెచ్చడానికి దోహదం చేశాయి. కాని ఇటీవల జంటనగరాలలో ప్రదర్శితమవుతున్న పౌరాణిక నాటకాలను చూస్తున్నప్పుడు నాటకాలలో పద్యాలకు రాగాలు వుండడం తప్పు కాదనే భావం కలిగింది. నటుల ప్రావీణ్యం బట్టి ఆగస్టు చివరి వారంలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రాంగణంలో నెల్లూరు శ్రీ రామకృష్ణ నాట్య మండలి వారు శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యుల చిత్రనళీయం నాటకం ప్రదర్శించినప్పుడు శ్రీ పొన్నాల రామసుబ్బారెడ్డి పద్యాలు అపూర్వ రాగాలతో మనోహరంగా, అవసరమైనంత సంగీతంతో పఠించి పద్యాలకు రాగాలుంటేనే మంచిది అని నిరూపించారు. దమయంతి పాత్రధారిణి అయిన శ్రీమతి కోటీశ్వరీదేవి భావయుక్తంగాను, మధురంగాను పాట అభినయించి, పాత నాటకరంగ నటీమణులను స్మరణకు తెచ్చారు. తక్కిన నటీనటులంతా తమ తమ పాత్రలను చక్కగా పోషించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ ఎస్. శ్రీరామమూర్తి, ముఖ్య అతిథిగా వచ్చిన మాజీ ప్రభుత్వ కార్యదర్శి శ్రీ బి. జి. నాయుడు, ప్రత్యేకసంచికను ఆవిష్కరించిన శ్రీ నార్ల తాతారావు శ్రీ రామకృష్ణ నాట్య మండలిని, త్యాగరాజ గానసభలను ప్రశంసించారు.

కట్నాలపై శ్రీకామకోటి స్వామి విమర్శ :

శ్రీ కంచి కామకోటిపీఠం శంకరాచార్యులు శ్రీ జయేంద్రసరస్వతి సెప్టెంబర్ 2 వ తేదీ రామనగర్‌లోని స్వధర్మ స్వరాజ్య సంఘంలో ప్రసంగిస్తూ వరకట్నాన్ని తీవ్రంగా విమర్శించారు. యువకులు వరకట్నం విషయంలో తల్లిదండ్రుల సలహాలు పాటించనక్కరలేదని వ్యతిరేకించి, సమాజానికి మార్గదర్శకులు కావాలని ఆయన ఉద్బోధించారు. మతరహిత సమాజంలో వ్యక్తిగతంగా ఎలా వున్నా, సంప్రదాయాన్ని పాటించాలని వారానికొక మారయినా సామూహిక ప్రార్థనలు జరపాలని ఆయన అన్నారు. జాతీయ జంతువుగా పరిగణిస్తున్న పెద్ద పులితో సమానమయిన గౌరవాన్నయినా గోవులకు చూపాలని శ్రీ స్వామి కోరారు. సంస్కృతాభ్యాసం కోసం తాను మఠం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు.

శ్రీ వాసుదేవ ద్వివేది :

కాశీ సార్వభౌమ సంస్కృత ప్రచార కార్యాలయం సంచాలకులు దేశంలో సంస్కృత భాషా ప్రచారానికి జీవితం వినియోగిస్తున్న మహా విద్వాంసుడు ఆచార్య వాసుదేవద్వివేదీ శాస్త్రి సెప్టెంబర్ 1 వ తేదీన సురభారతి సమితిలో ప్రసంగిస్తూ సంస్కృత ప్రచారం అవసరమని దానికి నెక్కు పద్ధతులను సూచించారు. ఏ భాషయినా వ్యవహారంలో లేనిదే ప్రచారం కాజాలదని పాండిచ్చేరిలోని అరవిందాశ్రమ విద్యాలయంలో పిల్లలకు మొదటి రెండేళ్ళు సంస్కృతం, ఇంగ్లీషు, ఫ్రెంచి, హిందీ వ్యవహారం నేర్పి, తర్వాత అక్షరాభ్యాసం చేస్తారని, పల్లెపాటల ద్వారా, కథల ద్వారా, నాటకాల ద్వారా సంస్కృత ప్రచారం చేయాలని ఆయన అన్నారు. నాగాలాండులో తన సంస్కృత ప్రచారానుభవాలను ఆయన తెలియజేస్తూ క్రైస్తవ మత ప్రచారకులు వారి మధ్యన వుండి ప్రచారం చేసినట్లు సంస్కృత ప్రచారకులుగాని ధర్మ ప్రచారకులు గాని ఆయా ప్రాంతాల వారితో కలసిమెలసి వున్నప్పుడే ప్రచారం సవ్యంగా సాగుతుందని ఆయన అన్నారు. ఇండియా డివైడెడ్ ఇంగ్లీష్ అనే పుస్తకాన్ని ఇటీవల చదివానని, అలాగే ఇండియా డివైడెడ్ సంస్కృతం అనే గ్రంథాన్ని సురభారతి సమితి ప్రచురించాలని ఆయన కోరారు. సమావేశానికి శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి అధ్యక్షత వహించారు. సురభారతి సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుల్లెల రామచంద్రుడు ప్రారంభంలో శ్రీ వాసుదేవ ద్వివేదిని సభకు పరిచయం చేశారు.

ఉ ప శ్రు తి :

నాకు జ్ఞానపీఠ అవార్డు వంటి లక్షరూపాయల బహుమతి వస్తే బాగుండును - అన్నాడొక రచయిత. మీరు అంతటి పని ఏం చేశారు?— అనడిగాను. చేసిన వారందరికీ వస్తున్నాయా— అని అడిగారు మరొకరు.

వాడమొందుకు మధ్యేమార్గం సూచిస్తున్నాను. మీరు నాకు లక్ష పదివేల రూపాయలివ్వండి. మీకు లక్షరూపాయల బహుమతి ఏర్పాటు చేస్తాను. మీకు ఎప్పుడూ వుండదు, కీర్తి వస్తుంది— అన్నారు మిత్రులు డాక్టర్ బాదరాజు రాధాకృష్ణ చలోక్తిగా.

— తిరుమల రామచంద్ర





నెఫ్జా బహుమతి ప్రధానోత్సవ సభలో బహుమతి నందిస్తున్న సినీనటి కుమారి గీత — బహుమతి నందుకున్న ఉత్తమ దర్శకుడు హరిరాం (హైదరాబాద్) ప్రక్కనున్నవారు నెఫ్జా సుందరరామిరెడ్డి, సినీనటుడు చిరంజీవి.

షేక్స్పియర్ జీవిత కథ

రచన : శ్రీ పాలంకి శ్యామలరావు, 30 పేజీలు వెల : రూపాయిన్నర. ప్రతులకు : తెలుగువెలుగు ప్రచురణలు, అమలాపురం.

తే నె టీ గ

బాలల శతకం. రచన : శ్రీ దుర్గానంద్. 48 పేజీలు. వెల : రూపాయి. ప్రతులకు : డిప్యూటీకాలనీ ప్రచురణ, నరసింహారావుపేట, ఏలూరు.

అప్ ఇప్ అన్న

అనంత సత్యాలు

డెట్రాయిట్‌లో జరిగిన రెండవ ఉత్తరఅమెరికా తెలుగుమహాసభలలో ఆవిష్కరింపబడిన కావ్యం. రచన : శ్రీ బి. బాపురెడ్డి. 126 పేజీలు, వెల : రు. 15 లు. ప్రతులకు : సుకేలా నికేతన్, 1585 ఇంద్రమంజిల్ కాలనీ, హైదరాబాదు—500004.

శ్రీ దేవీస్తుతి మంజరి

శ్రీ దేవీస్తుతిమంజరి అను శ్రీ బాలాత్రిపుర సుందరి శ్రీసూక్తపూజావిధానం మా కార్యాలయం చేరింది. రచయిత రామడుగుల వేంకటసుబ్రహ్మణ్య సోమయాజులు. ప్రకాశకులు శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, వెల : రు. 1.25.

జైమినీ హృదయం

జైమినీ హృదయం అను జ్యోతిషఫల గ్రంథం. రచయిత : ఏలూరి సీతారామ్, 103 పుటలు. వెల : 5 రూ.లు.

శ్రీ శనిగ్రహ విజ్ఞానమ్

ఏలూరి సీతారామ్ వ్రాసిన శ్రీ శనిగ్రహవిజ్ఞానం అనే గ్రంథం మా కార్యాలయం చేరింది. వెల: 3రూ. ఈ మూడు గ్రంధాలను శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, దేవాలయం వీధి, కాకినాడ—1 అన్న చిరునామాకి వ్రాయవచ్చును.

ఉ త్త రా లు

(6 వ పేజీ తరువాయి)

సీ రి య ల్

14.9.79 ఆంధ్ర సచిత్ర వారపత్రిక జయచిత్ర ముఖచిత్రంతో ఎంతో నిండుగా వుంది. వలచి సీరియల్ కొత్తమలుపు తిరుగుతూ ముందు ముందు ఏం జరుగబోతోందో అనే ఉత్కంఠ కలిగిస్తూంది. పై పెంచెంత అయింది, తప్పెవరిది కథలు చాలాచాలా బాగున్నాయి. రంగురంగుల బొమ్మలతో అల్లావుద్దీన్ అద్భుతదీపం కథ బాలల మనసుకు ఆనందాన్ని కలిగించే విధంగా చక్కగా ఉంది.

— పి. వి. ఆర్. మూర్తి (బొబ్బిలి).

క థ లు

14.9.79 తేది జయచిత్ర ముఖచిత్రముతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రికలో తప్పెవరిది, ఎర్రమరక, పైసెంత అయింది కథలు మాకెంతో నచ్చాయి.

అలమూరు ధనుసు డేనియల్, సుధాకరు శామ్యూల్ (విశాఖపట్నం).

* * *

జయచిత్ర ముఖచిత్రంతో వెలువడిన 14.9.79 ఆంధ్ర సచిత్ర వారపత్రిక చాలా ఆకర్షణీయంగా ఉంది. కథలన్నింటిలో తప్పెవరిది కథ మాకు చాలా నచ్చింది. ఇంద్రి పాత్ర మా హృదయాల్ని కరిగించి వేసింది.

పోతే పైసెంతయింది ఎర్రమరక, రెండు కథలందలి పాత్రలు చిక్కలి సహజంగా, పాత్రోచితంగా ఉన్నాయి.

అంతర్జాతీయ బాలల సంవత్సర సందర్భంగా పిల్లలకు ప్రత్యేకమైన కథలు ప్రచురిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉన్నది.

టేకి శ్రీరామమూర్తి, పుష్పలత, (కోరాపుట్.)

* * *

మీ 7.9.79 వారపత్రికలో ప్రచురించిన ఇంట గెలువు కథ చక్కటి సామాజిక ప్రయోజనంగల కథ. పత్రికలో అసభ్యతగా వుండే సినిమా చిత్రాలు ప్రచురించవద్దని మనవి.


వాడపల్లి దండాయుధపాణి, (విజయవాడ)

* * *

14.9.79 నటి జయచిత్ర ముఖచిత్రంతో వెలువడిన పత్రిక అత్యంత ఆకర్షణీయంగా ఉంది. ఈ సంచికలో ప్రచురించిన నాలుగు కథలూ మధ్య తరగతి కుటుంబానికి చెందినవే.

ముఖ్యంగా పేద బీద, ధనికులకు గల వ్యత్యాసం రచయిత శాలిమోహనరావుగారు తమ వ్యత్యాసం కథ ద్వారా చాలా చక్కగా నిరూపించారు.

నిర్మలా మోహన్, (ఖర్గపూర్)



Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

విపుల విశ్వకథా మకరందం

పూవు పూవునా వాలి మకరందం పోగుచేసే తుమ్మెద వంటిదే 'విపుల' కూడా. ఈ విశాల విశ్వసాహితిలోని విభిన్న భాషా సాహితీ పుష్పాలనుండి మేలైన కథా మకరందాన్ని సేకరించి తెలుగు పాఠకులకు అందించే ఏకైక మాస పత్రిక 'విపుల'. మీరు కాలు కదప నవసరం లేకుండానే మీ చేత అనేక ప్రాంతాలను దర్శింపచేసి అక్కడి ప్రజలను, వారి జీవితాల్ని మీకు సన్నిహితం చేస్తుంది 'విపుల'.

'విపుల'లో ప్రచురింపబడే కథలలోని వైవిధ్యం అనంతం. అవి మీలో రేకెత్తించే అనుభూతి అనన్యం. మీరెన్నడూ విని ఉండని ప్రాంతాల, భాషల, జాతుల కథలు 'విపుల'లో మీకు దర్శనమిస్తాయి. అవి మీ పరిధిని పెంచుతాయి. వసుధైక కుటుంబంలో మిమ్మల్ని నిజమైన సభ్యునిగా రూపొందిస్తాయి

కథలు గాక అదనంగా కార్టూన్లు, జోకులు, విచిత్ర విశ్వవిజ్ఞానం కూడా సమర్పిస్తోంది విపుల. రంగుల ఆఫ్ సెట్ ముద్రణలో ప్రతి కథకూ కనువిందైన చిత్రాలు, ఆకర్షణీయమైన గెటప్ 'విపుల' ప్రత్యేకతలు.



132 పేజీలు
125 పైసలే

ప్రతినెలా
1వ తేదీకి
వెలువడే
విశ్వకథా విపంచి

విపుల

Marketed By
Margadarsi Marketing
PRIVATE LIMITED
Eenadu Compound,
Hyderabad-500 004